ఆంధ్ర సచిత్ర వారపత్రిక
చదువుచున్నారా?
కుటుంబంలో ప్రతి ఒక్కరు
చదువదగిన కథలు,
వ్యాసాలు ఎన్నో ఉన్నాయి!!
విడువకుండా ప్రతివారము చదవండి.

Regd. No. M. 1118

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం 48 సంచిక 228

ఉత్పత్తులకు
పెంటుజ్ మాల్
(కేలో వా లేకుండా)
1. జ్వరమును త్వరగా తగ్గించును.
2. వాడినతర్వాత గుండెలో మంట, పోటువుండదు.
3. క్రమంగా వాడినచో జబ్బు తగ్గిరాదు.
ఆంధ్ర డిస్ట్రిబ్యూటర్లు:
దాదా & కంపెనీ (ఆంధ్ర)
పోస్టు బాక్సు నెం: 181
విజయవాడ - 1.

మంగళవారం 21-11-1961 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

బలప్రయోగంతోనైనా గోవా పైపోర్చుగల్ ఆధిపత్యానికి భరతవాక్యం

నైతికంగాగాని, న్యాయరీత్యాగాని తప్పులేదని సమితిలో మీనన్ వెల్లడి

తమ ప్రజల బానిసత్వాన్ని శాశ్వతంగా భారతదేశం సహించబోదని స్పష్టీకరణ

ఐక్యరాజ్యసమితి, నవంబరు 21:

గోవాలో పోర్చుగీసుపాలన అంత మొందించడంద్వారా భారత భూభాగాలన్నింటి విముక్తి పూర్తిగావించడానికి భారత దేశాన్ని అడ్డుకునే నిబంధనగాని సూత్రంగాని సమితి ప్రణాళికలోను, అంతర్జాతీయ న్యాయశాస్త్రంలోను లేదని భారత ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ కృష్ణమీనన్ నిన్న సమితి సర్వ ప్రతినిధి సభలో చెప్పారు. నైతికంగాకూడా భారతదేశాన్ని నిరోధించే శక్తి ఎవరికీ లేదన్నారు. బలప్రయోగం నిషిద్ధమని భారతదేశం అభిప్రాయంకాదని, సమితి సేవకు కొన్ని సైన్యాలను పంపడం ఇందుకు నిదర్శనమని స్పష్టంచేశారు.

ఈ పెద్దమనిషి అడ్డొచ్చాడుకానీ- లేపోతే ఈపాటికి నేను టిక్కట్లు కమిటీకంటబడకపోయానా- టిక్కట్టు అందకపోయేనా-

బలప్రయోగంద్వారా స్వాతంత్ర్య ప్రజానీకం చేయడంగురించిన సమితి ప్రకటన అమలుపైన పశ్చిమ ఇరియన్‌గురించి సమితి అధ్యక్షునిని అధ్వర్యాన డచ్చి-ఇండోనీషియాలు చర్చలు ప్రారంభించాలన్న తమ తీర్మానం పైన ప్రసంగిస్తూ శ్రీ మీనన్ ఇలా అన్నారు.

"బలప్రయోగంగురించి పోర్చుగల్ సమాచారం ఇవ్వలేదు. ఈ విధంగా సర్వసభ్య అడుగే ఉల్లంఘించింది. పైగా తీవ్రకలహాలు బలపలేలేవని. పోర్చుగల్ అంతర్భాగాలైన కొన్ని ఇతర ప్రాంతాలున్నాయని తెలిపింది. బ్రిటన్ సంగతి వేరు. తీవ్ర కలహాలున్నాయని వాటికి ఏదో ఒకరోజు స్వాతంత్ర్యం ఇస్తామని చెప్పింది. కాని ఆరోజు అన్నది 500 ఏండ్లుకూడా కావిచ్చు. అయినా బ్రిటన్, ఫ్రాన్సులు క్రమంగా తమ మహాసామ్రాజ్యాలను విచ్ఛిన్నం చేసుకుని క్రమంగా బలపలకు స్వేచ్ఛనిస్తూ వచ్చాయి. అటువంటిది భారతదేశంలో కాస్త చెక్కను పోర్చుగల్ ఎన్నాళ్ళు అంటే పెట్టుకోగలదు?"

"ఆపద్భాగాలను, నివారించాలని, క్రొత్తచిక్కులు తెచ్చిపెట్టరాదని, భారతదేశం అంటున్నదంటే దాని అర్థం దమననీతిని, పరాయి పెత్తనాన్ని చిరకాలం భారతప్రజలు సహించగలరని పోర్చుగల్ భావమా? చిరకాలం ఈ పెత్తనం సాగదు. మా ప్రధాని ప్రకటనను పోర్చుగల్ ప్రతినిధి సవాలు చేశారు. బలప్రయోగం నిషిద్ధమేమీ కాదని చెపుతున్నాను. మా ప్రజలలో అనేకులు శాంతివాదులు. వారికి దౌర్జన్యము గిట్టదు. పైగా గాంధీజీభావాలు కూడా హింసకు వ్యతిరేకం. అయినా మాకు శక్తివంతమైన సైన్యం వున్నది. విమానబలం నాకొదిశం వున్నాయి. సమితి ప్రణాళికను ఆమోదించి కొన్ని సైనికదళాలను సమితి సేవకు అప్పగించాం. కనుక దురాక్రమణ కొనసాగుతూ, మా ప్రజలను రక్షించేటలో ముందుతూవుంటే, పారస్వేచ్ఛ మృగ్యమయితే, మా దేశపు శాంతి భద్రతలకు ప్రమాదంకలిగితే, అనగా ఈ ఆక్రమణ కొనసాగితే మా దేశ స్వాతంత్ర్య పోరాటాన్ని పూర్తిగావించేందుకు మమ్మల్ని నిరోధించే శక్తిగాని, సూత్రంగాని నిబంధనగాని అంతర్జాతీయ న్యాయశాస్త్రంలోనూ లేదు. సమితి ప్రణాళికలోనూలేదు. నీతులు, ధర్మాలు, కూడా మాకు అడ్డురావని చెపుతున్నాను.'

'ఆసియాను పౌభాగ్యసంపన్నంచేసే మహత్కార్యంలో మన ఉభయదేశాల ప్రజా చేయిచేయి కలిపి పని చేయాలని విధి నిర్దేశించింది'అని ఆయన అన్నారు.

సుదూర పర్యటనకనే ప్రయాణపు బడిలికలో ఉన్నా తమ గౌరవార్థం ఇంతటి బ్రహ్మాండమైన విందు ఏర్పాటు చేసిన ప్రధాని నెహ్రూకు శ్రీ ఇకెడా ధన్యవాదా లర్పించారు.

శ్రీ ఇకెడాకు ఇంతకుముందు ప్యాగతం ఇస్తూ ప్రధాని నెహ్రూ 'జపాన్ ఈనాడు ఇతర దేశాలకన్నా శాంతినే పవిత్రధ్యేయంగా భావిస్తున్నది. అందువల్ల వర్తక వాణిజ్య రంగాలలోనే గాక అంతర్జాతీయ వ్యవహారాలలోకూడ భారత్ జపానులు అతి సన్నిహితంగా సహకరించే అవకాశాలు వున్నాయి' అని శ్రీ నెహ్రూ అన్నారు.

'ప్రపంచాన్ని అనేక సమస్యలు ఎదుర్కొంటూవుండవచ్చు. కానిఅన్నిటికన్నా ముఖ్యమైందాంతి. యుద్ధమే వస్తే మిగిలినవి లెక్కకేరావు.'

'జపాను గతిలో అటంబాంబు విధ్వంసానికి గురి అయింది. ప్రపంచ వ్యాప్తంగా శాంతిని గట్టి పునాదులపై స్థాపించే తిప్ప అడుగతి ప్రపంచమంతటికీ పడుతుంది' అని ప్రధాని అన్నారు.

ప్రాంతీయ సైనిక దినోత్సవాల సందర్భంలో ఏర్పాటుచేయబడిన ప్రదర్శనాన్ని మద్రాసు గవర్నర్ శ్రీ మేధీ సందర్శిస్తున్నారు.

భారత్ అభివృద్ధికి జపాన్ సహాయం

ఏందు సభలో శ్రీ ఇకెడా హామీ

న్యూఢిల్లీ, నవంబరు 20:

ప్రపంచంలో శాంతి పరిరక్షణార్థం భారత్ జపాన్‌లు పూర్తిగా సహకరించి కృషి చేయగలవనే ఆశాభావాన్ని ప్రధాని నెహ్రూ, జపాన్ ప్రధాని శ్రీ హాయాటో ఇకెడా వెల్లడించారు.

నేడిక్కడికి వచ్చిన శ్రీ ఇకెడా గౌరవార్థం జరిగిన ఒక విందులో స్వాగతమునిస్తూ ప్రధాని నెహ్రూ జపాన్ ప్రముఖ శాంతికాముకనేతనీ, భారత్ కూడ శాంతినే వాంఛిస్తున్నదనీ; ఇతర విషయాలతోపాటు ఈ విషయంలో కూడ ఉభయదేశాలూ సంపూర్ణంగా సహకరించగలవని ఆశిస్తున్నామనీ అన్నారు.

శ్రీ ఇకెడా తమ సమాధానంలో భారత్ జపాన్‌ల సమాన లక్ష్యాలను ప్రస్తావించి 'మనదేశాల విధానాలు ప్రజాస్వామ్య ప్రాతిపదికపై ఆధారపడి ఉన్నాయి. వ్యక్తిస్వేచ్ఛ, గౌరవాల కాదర్శంగా కలిగివున్నాయి. ప్రపంచశాంతి మన వ్యూదయపూర్వకమైన తీవ్ర ఆకాంక్ష. ప్రపంచశాంతి పరిరక్షణకు మన ఉభయదేశాలూ సంపూర్ణంగా సహకరించగలవనిఆశిస్తున్నాను' అని అన్నారు.

ప్రచ్ఛన్నయుద్ధం తీవ్రతరంకావటం వల్ల ప్రపంచ పరిస్థితి జటిలమైందనీ, అయినా శాంతిని అన్నివిధాలా పరిరక్షించాలనీ శ్రీ ఇకెడా అన్నారు.

భారతదేశ ఆర్థికాభివృద్ధిలో పూర్తిగా సహకరించాలని జపాన్ ఆకాంక్షిస్తున్నట్లు ఆయన అన్నారు.

నైతికంగా భారతదేశం అభిప్రాయం కాదు

సమితి ప్రణాళికను ఆమోదించి కొన్ని సైనికదళాలను సమితి సేవకు అప్పగించాం. కనుక దురాక్రమణ కొనసాగుతూ, మా ప్రజలను రక్షించేటలో ముందుతూవుంటే, పారస్వేచ్ఛ మృగ్యమయితే, మా దేశపు శాంతి భద్రతలకు ప్రమాదంకలిగితే, అనగా ఈ ఆక్రమణ కొనసాగితే మా దేశ స్వాతంత్ర్య పోరాటాన్ని పూర్తిగావించేందుకు మమ్మల్ని నిరోధించే శక్తిగాని, సూత్రంగాని నిబంధనగాని అంతర్జాతీయ న్యాయశాస్త్రంలోనూ లేదు. సమితి ప్రణాళికలోనూలేదు. నీతులు, ధర్మాలు, కూడా మాకు అడ్డురావని చెపుతున్నాను.'

పెట్రోల్ సరకుల సప్లైకి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

నూనెకంపెనీలు చేయకపోతే ప్రభుత్వం చేస్తుందని మాలవియా ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 20: విదేశీ ఆయిల్ కంపెనీలు పెట్రోలియం సరకుల (కిరసనాయిల్, హెచ్. ఎస్. డి, ఇంధన నూనెలు) సరఫరాచేసే ఏర్పాటు చేయలేక పోవడంవల్ల, పై సరకుల సరఫరాకు ప్రత్యామ్నాయ కలిగేపక్షంలో ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేస్తుంది. అని నూనె, గనుల మంత్రి శ్రీ కె. డి. మాలవియా నేడు లోక్ సభలో ప్రకటించారు

దామ్లే సంఘంని వేదికనుఅమలుజరిపే విషయంలో బర్మాషెల్, స్టాండర్డ్ వాక్యూమ్ ఆయిల్ కంపెనీల వైఖరిపై చేసిన ప్రకటనలో శ్రీ మాలవియా యిలా చెప్పారు.

"ముఖ్యమైన సరుకులైన పెట్రోలియం సరకుల సరఫరా విషయంలో ఆయిల్ కంపెనీలు అవలంబించిన వైఖరిలోని బెదిరింపును ప్రభుత్వం చాలా ఆందోళనతో గమనించింది. పెట్రోలియం సరకుల సరఫరాకు సంబంధించిన ఏర్పాట్లలో కంపెనీలకు న్యాయమైన యిబ్బందులు ఎదైనావుంటే వాటిని తొలగించడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నది. కంపెనీలు అసంతృప్తిమైన వైఖరిని అవలంభించవని, ప్రభుత్వంతో సహకరిస్తాయని మేము ఆశిస్తున్నాము."

దామ్లే సంఘం సూచించిన ధరల తగ్గింపును తిరిగి పుచ్చుకోవటానికి వీలు లేని అదనపు సుంకాల ద్వారా అమలు పరచటానికి కృతనిశ్చయంతో ఉన్నట్లు కంపెనీలకు తెలియచేయటానికి ప్రభుత్వం నిశ్చయించినట్లు మంత్రి నెల్లడించారు. ఈ నిర్ణయం తీసుకుని ఆయన, దేశంలో నే శుద్ధి అయిన అన్ని పెట్రోలియం వస్తువుల కూ అనుకరిస్తుందని ఆయన అన్నారు.

దామ్లే సంఘం సూచించిన తగ్గింపు కెల్లకు వెంటనే పెట్రోలియం వస్తువులు సరఫరా చేయటానికి నూనెకంపెనీలు ఇబ్బందిపడే అవకాశం గమనించి ప్రభుత్వం ప్రస్తుత అర్ధ-సంవత్సరంలో కంపెనీలు తమ విదేశీ మారక ద్రవ్యపు కేటాయింపులు వినియోగించుకోవటానికి ప్రభుత్వం అభ్యంతర పెట్టదని ఆయన అన్నారు.

ఈ సౌకర్యంవల్ల కంపెనీలు అనుకొన్నంత మేరకు తరుగు వస్తువులు సరఫరా చేయగలవని, ఏదైనా ఒకవస్తువు తరుగుగా ఉంటే ఆ విషయాన్ని కంపెనీలు ప్రభుత్వానికి ముందుగా తెలియచేసి ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయటానికి వీలు కలిగిస్తాయని మంత్రి అన్నారు.

బొంబాయిలోని నూనెశుద్ధి కర్మాగారాలలో శుద్ధి అయ్యే ముడినూనె అధికం చేయాలనే కంపెనీల ప్రతిపాదన విషయం ప్రస్తావించి ఆ ప్రతిపాదనకూ దామ్లేసంఘ సిఫార్సులు అమలుచేయటానికి సంబంధంలేదని అన్నారు. గత కొద్ది సంవత్సరాలలో కంపెనీలు శుద్ధి చేస్తున్న ముడినూనె 44 శాతం ఇప్పటికే వృద్ధి చెందిందని ఆయన అన్నారు. ఎక్కువ ముడినూనెను శుద్ధిచేయ నిన్నాలనే కంపెనీల అభ్యర్థనలలో చాలా చిక్కులు ఉన్నాయనీ, జాగ్రత్తగా పరిశీలించవలసి ఉంటుందనీ మంత్రి అన్నారు.

కంపెనీల అభ్యర్థనలను వాటి వాటి మంచిచెడ్డలనుబట్టి విడివిడిగా ప్రభుత్వం పరిశీలించటానికి సిద్ధంగా ఉందని శ్రీ మాలవీయ వెల్లడించారు.

పెట్రోలియం సరుకుల తరుగువుంటే దాని నెదుర్కొనే మార్గాలు ఆలోచించేటప్పుడు కంపెనీల అభ్యర్థననుకూడా నూనె శుద్ధి కర్మాగారాల శక్తి పెంచటం) ప్రభుత్వం ఆలోచించగలదని ఆయన అన్నారు.

దామ్లే సంఘం సూచించిన తగ్గింపులో ప్రభుత్వం సంతృప్తి పడలేదనీ, అయితే సంఘ సిఫార్సులను న్యాయ సంఘం ఇచ్చిన తీర్పులూ స్వీకరించిందనీ, నూనెకంపెనీల ధరల తగ్గింపు విషయంలో ప్రభుత్వం సరళ విధానాన్ని అవలంబించిందనీ, అయితే నూనెకంపెనీల మాత్రం - ముడినూనె ధరలు తగ్గిన విషయం వాస్తవమైనా, ముడివస్తువులు ప్రపంచంలో విరివిగా దొరుకుతున్నా, రష్యా పోటీ ధరలకు విక్రయిస్తున్నా అన్యాయంగా వ్యవహరిస్తున్నాయని మంత్రి అన్నారు.

మీనన్ - కెనెడీ సంభాషణలు

అధ్యక్షకార్యాలయం ప్రకటన

వాషింగ్టన్, నవంబరు 21: అమెరికా అధ్యక్షుడు శ్రీ కెనెడీ భారత రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్‌తో నేడు- భారత కాలమానం ప్రకారం రాత్రి తొమ్మిదిగంటలకు సంభాషణలు జరుపనున్నట్లు అధ్యక్షుని కార్యాలయం నిన్న ప్రకటించింది.

ఎం. సి. సి. విజయం

హైదరాబాద్, నవంబర్ 20: భారత కమ్యూనిస్టు కంట్రోలుబోర్డు అధ్యక్షునిజట్టు నాయకుడు పట్టాడనాబు కొంతితెలుపు చూపి, కొంతి తొందరపడి రెండవ ఇన్నింగ్సులో ఐదునికెట్లకు 163 పరుగులు గావించి 'డిక్లేర్' చేసినందునను, అనంతరం 130 నిమిషాలలో 184 పరుగులు చేయడమునే అద్భుతకృత్యాన్ని ఎం. సి. సి. రెండవ ఇన్నింగ్సులో నిర్వహించినందువల్లను విదేశీజట్టు నేటి పోటీని తిలవనితిలంపుగా, కొలానికి ఎదురీది గెలుచుకొన్నది.

చైనా దురాక్రమణకు భారత్ తీవ్ర అధిక్షేపణ

సాయుధదళాలను ఉప సంహరించుకోవాలనిహెచ్చరిక

న్యూఢిల్లీ, నవంబరు 20:

భారత భూభాగమైన లడఖ్‌లో చైనా తిరిగి దురాక్రమణకు ఒడిగట్టుకొన్నదని భారత్ ఆరోపించింది. భారత్-టిబెట్ సరిహద్దులో తూర్పు విభాగంలో ఆరుసార్లు, మధ్యప్రాంతంలో మూడు పర్యాయాలు దురాక్రమణ సాగించినట్లుకూడా భారత్ అక్టోబర్ 31 వ తేదీన చైనాకు అందజేసిన అధిక్షేపణ పత్రంలో పేర్కొన్నది.

చైనా పరంపరగా దురాక్రమణలు కొనసాగిస్తున్నదని, ఇంగుకు భిన్నంగా చేస్తున్న వాదనలు, వివరణలు దుర్భేద్యలను కప్పిపుచ్చడానికి ఉద్దేశించబడినట్టి వని భారత్ ఖండితంగా చెప్పింది.

శాంతియుత సహజీవనవాది పంచసూత్రాలతో కట్టుబడివున్న పొరుగు రాజ్యంపట్ల చైనా దుష్ప్రవర్తన నానాటికి హెచ్చుతున్నట్లు భారత్ వ్యాఖ్యానించింది.

నిరసనపత్రం పాఠాన్ని నేడు లోక్ సభకు ప్రధాని నెహ్రూ సమర్పించారు!

న్యాగ్యూలాను, డాంబుగారు లోను,మరోచోట కొత్తగా గస్తీ కేంద్రాలను స్థాపించడంద్వారా చైనా తిరిగి దురాక్రమణలకు ఉపక్రమించిందని శ్రీ నెహ్రూ ప్రకటించి సరికి సభలో పంచలపం కన్పించింది.

లడఖ్‌లో చైనా కొత్తగా సాగించిన దురాక్రమణలపై చర్చకు పోపల్సిన సభ్యుడు శ్రీ బజ్‌రాజ్ సింగ్ విరామ తీర్మానం ప్రతిపాదించినమీద ట శ్రీ నెహ్రూపై ప్రకటనచేశారు.

ఆగస్టు 12 వ తేదీన చైనా చేసిన నిరసనను భారత్ లోపలిపుచ్చింది. భారతదేశంపై ఇక ఎట్టిదురాక్రమణలు కొనసాగించవలదని. ఆక్రమంగా ఆక్రమించుకొన్న ప్రాంతాలనుంచి చైనీస్ దళాలను ఉపసంహరించవలసిందని భారత్ తన నిరసన పత్రంలో గట్టిగా కోరింది.

భారతదిదళాలే రెచ్చగొట్టి సరిహద్దు ప్రాంతంలో ఉద్రిక్తతను కలుగజేసినవనీ చైనా చేసిన ఆరోపణలు కేవలం అభూతకల్పనలని, చైనా దురాక్రమణలకు పూర్వం ఉద్రిక్త పరిస్థితి ఏర్పడినట్లు వాస్తవసంగతులు సువిదితం చేస్తున్నవన్నారు.

గస్తీ దళాలను పంపడం మాని వేళామనీ యథాస్థితి కొనసాగింపునకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నామని చైనా చేస్తున్న వాదనలు కుంద్రాబద్ధమంటూ సరిహద్దులోని తూర్పు, మధ్యప్రాంతాలలో చైనా కొత్తగా సైనిక వినియోగార్థం రోడ్లు నిర్మించడం, భారతప్రాంతంపై అనేక పార్లు దురాక్రమణలు సాగించడం, సరిహద్దులో తీవ్రతరంగా గస్తీ [illegible] 1959 సరిహద్దుకు [illegible] కొత్త సైనికస్థావరాలు నిర్మించడం ఇందుకు నిదర్శనాలన్నది.

తూర్పు, పశ్చిమవిభాగాలలో 11సంవత్సరాలలో చైనా జరిపిన తీవ్రదురాక్రమణలను పోదాహరణంగా భారత్ వివరించింది.

1961 మే ప్రాంతంలో ఖుషుల్ వద్ద తిరిగి మే 22 వ తేదీన ఆ ప్రాంతానికి తూర్పుదిశగాను చైనాదళాలు భారత భూభాగంలోకి అక్రమంగా ప్రవేశించడం, 1961 ఏప్రిల్‌లో కెలపాల్లా ప్రాంతంలో ఖాకీయాని ఫారములు ధరించిన సైనీయులు భారత భూభాగంలోనికి 80 గజాలవరకు త్రోసుకొనిరావడం, తిరిగి 1961 సెప్టెంబర్ 12 వ తేదీన నీలియానిఫారములు [illegible] చైనీయులు కెలపాల్లానుంచి భారతి భూభాగంలోనికి 100 గజాలవరకు చొచ్చుకొనిరావడము 1961 జూలై మొదటివారంలో చైనా గస్తీదళమొకటి చెమోవార్ పోలాకు పశ్చిమంగా ఒక మైలు దూరంలో దురాక్రమణ జరపడంగురించి భారత్ ప్రత్యేకంగా పేర్కొన్నది.

చైనా ఇన్ని దుర్భేద్యలకు ఒడిగట్టుకొంటే భారత్ మచ్చుకైనా దురాక్రమణ సాగించి వుండలేదన్నారు.

1956 లో చైనా లడఖ్‌లో తనదని వాదించిన ప్రాంతంకూడా దాటి కొత్త పాకలను నెలకొల్పి వాటికి కలిసే రోడ్లను కూడా నిర్మించినట్లు గత ఆగస్టు, సెప్టెంబర్ మాసాలలో వార్త లందిన విన్నది.

సభాపతి యిలా అన్నారు:

"చైనా దురాక్రమణగురించి లోక్ సభకు మొదట తెలియపరిచినప్పుడు 12 వేల చదరపుమైళ్ళ విస్తీర్ణంగల భారత భూభాగం చైనావారిచే ఆక్రమించబడినట్లు అంచనా వేశారు. ఇంకా ఒక్క అంగుళమైనా భారతభూమి అన్యాక్రాంతం కానివ్వబోమని అప్పుడు శ్రీ నెహ్రూ, రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ చెప్పివున్నారు. ఇప్పుడు వివరాలు బైటపెట్టడానికి శ్రీ నెహ్రూ సమ్మతించడంలేదు. బైటపెట్టితే చైనావారికి లాభం కాగలదని అంటున్నారు.

"మన భూభాగంపై చైనీయులు మరికొన్ని గస్తీకేంద్రాలను నెలకొల్పినట్లున్నది. ఈ విషయమై విదేశీ వ్యవహారాలపై చర్చ సందర్భంలో సమగ్ర పరిశీలనకు అవకాశమిస్తాను."

విడిగా చర్చకుఅశోక్ అభ్యర్థన

ప్రజాసోషలిస్టు వర్గనాయకుడు శ్రీ అశోక్ మెహతా మాట్లాడుతూ చైనా చర్యపై విడిగా చర్చించాలని కోరారు. భారత భూభాగంపై దురాక్రమణ జరిగినందువల్ల సభ్యులు అమితంగా కలతచెంది వున్నారన్నారు.

ఈ తీవ్ర సమస్యపైమాట్లాడు, నాలుగు రోజుల అనంతరం విడిగా చర్చించేందుకు సభాపతి అంగీకరించారు.

ఘట్టాచార్య విషయంలో ప్రభుత్వ విధానం తప్పులేదు

లోక్ సభలో విమర్శలకు ప్రధానమంత్రి నెహ్రూ సమాధానం

న్యూఢిల్లీ, నవంబర్ 21: పాకిస్తాన్ సైనిక న్యాయస్థానం భారతీయ సైనికాధికారి ఘట్టాచార్యకు శిక్ష విధించటంవలన ఏర్పడిన పరిస్థితిని చర్చించాలని నేడు లోక్ సభలో అనేక విరామ తీర్మానాలు ప్రతిపాదించారు. కాని సభాపతి అనంతశయనం అయ్యంగార్ ప్రభుత్వాన్ని అభినందించే ఈ తీర్మానాలను తాము అనుమదించజాలమనీ అయితే సభవారి అభిప్రాయాలు వ్యక్తం కావటానికి రెండుగంటల చర్చ కేటాయించగలమనీ అన్నారు.

ప్రధాని నెహ్రూ నూట్లాడుతూ ప్రభుత్వం ఈ విషయంలో సహజంగానే ఆందోళన పడుతున్నదని, శ్రీ ఘట్టాచారి విచారణ సక్రమమని భావించటం లేదనీ, విచారించిన న్యాయస్థానం కూడా పరిపూర్ణమైనదని భావించటంలేదనీ, ఆ న్యాయస్థానాన్ని గుర్తించనందున భారతప్రభుత్వం ఇరకాటంలో ఉందనీ ఆయన అన్నారు. శ్రీ ఘట్టాచార్య అపీలు చేస్తున్నారనీ, ఆయనకు సహాయం చేయటానికి ప్రభుత్వం కొన్ని దౌత్యచర్యలు తీసుకుంటున్నదనీ శ్రీ నెహ్రూ అన్నారు

"ప్రధానిప్రకటన సభివారికి సంతృప్తి కలిగించలేదనీ, భారత విధానంలోని బలహీనతే పాక్ ప్రభుత్వచర్యలకు కారణమని పి. ఎస్. పి. సభ్యుడు శ్రీ నాథ్ పాయ్ అన్నారు.

చర్చకు అనుమతించకపోతే ప్రభుత్వం ఈ విషయమై అంతిమ పట్టింపు కోవటంలేదని పాకిస్తాన్ భావించే అవకాశం ఉందని ఆచార్య రంగా అన్నారు.

శ్రీ నెహ్రూ సమాధానం ఇస్తూ కర్నల్ ఘట్టాచార్యను భారతీయ ప్రాంతంలోనుండి ఎత్తుకు పోయారనే వాస్తవంపై ప్రతిపక్షసభ్యులు తమువాదనలు చెశారనీ, ప్రభుత్వంకూడా అలానే భావిస్తున్నదనీ, అయితే పాకిస్తాన్ మాత్రం అందుకు అంగీకరించక శ్రీ ఘట్టాచారిని తమ ప్రాంతంలోనే బేసు చర్యలు జరుపుతుండగా అరెస్ చేసినట్లు చెప్తున్నదనీ వివరించారు. 'పాక్ న్యాయస్థానంకూడా అలానే నిర్ణయించింది.' అని ప్రధాని అన్నారు.

నాథ్ పాయ్: న్యాయస్థానం అని అ సైనిక విచారణస్థానాని పేరుకండి.

నెహ్రూ: అలాగే. సైనిక విచారణ...ఈ విషయంలో భారత ప్రభుత్వం ఏ తిప్ప చేసిందో తెలియటంలేదు. ప్రభుత్వం ఈ విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించింది. పాక్ ప్రభుత్వంతోగల సంబంధాలదృష్ట్యా ఇది ముఖ్యమైంది. కరాచీలోని భారత్ కమీషనరీ ఈ విషయమై పాకిస్తాన్ కామన్వెల్త్ కార్యదర్శితో అనేకపార్లు చర్చించారు. న్యాయవిచారణలో ప్రభుత్వం పాల్గొనదలచలేదు. కేసు నిర్వహించటానికిగాను శ్రీ ఘట్టాచార్య కుటుంబానికి తగు ఆర్థికసహాయం చేస్తున్నాం.

సభాపతి: ఒక భారతీయ అధికారిని భారతప్రాంతంనుండి ఎత్తుకువెళ్ళే దౌత్య చర్యలుతప్ప వేరు చర్యలు లేవా?

నెహ్రూ: యుద్ధం తప్ప అసలు విషయం మేమిటంటే ఘట్టాచార్య తమ ప్రాంతంలో ఉండగా అరెస్ట్ చేశామని పాకిస్తాన్ అంటున్నది.

సైన్యంలో, సాధన సంపత్తిలో పాశ్చాత్యరాజ్యాలదే పైచేయి

సైనిక ప్రవీణులసంఘం కొత్త అంచనా

లండన్, నవంబరు 21:

కమ్యూనిస్టురాజ్యకూటంలోకంటె పాశ్చాత్య రాజ్యాలలోనే ఎక్కువమంది సైనికులు కలరని, రాకెట్లతో సహా ముఖ్య ఆయుధాలు కమ్యూనిస్టులకంటె పాశ్చాత్యరాజ్యాలచేతుల్లో ఏమీ తక్కువలేవని యుద్ధ తంత్ర విషయ పరిశోధన సంస్థ అంచనా వేసింది.

సంస్థ తయారుచేసిన నివేదికను నిన్న నిక్కడ ప్రకటించారు.

పాశ్చాత్యదళాలు ప్రపంచమంతటా వ్యాపించి వున్నవి. కాని వాటికి సైనిక ప్రధాన కార్యాలయం ఒక్కచోట కేంద్రీకృతమైలేదని, కమ్యూనిస్టు రాజ్యాల విషయంలో అలా కాదనీ, ఒక్కచోటే సమస్త సాయుధదళాల కళ్ళెములపట్టి వుంచబడినవని ఆ నివేదిక తెలుపుతున్నది.

సైనిక ప్రవీణులు, రాజకీయవేత్తలు, అంతర్జాతీయ వ్యవహారాలలోనిపుణులు సభ్యులుగాకల ఈ అధికార సంఘము 1962 ఆరంభంలో పాశ్చాత్యరాజ్యాలకు 81,95,258 మంది సైనికులు, కమ్యూనిస్టు వర్గానికి 79.94,300 మంది సైనికులు వుండగలరని అంచనా వేసింది.

వారిలో 60.61,018 మంది ఉత్తర అట్లాంటిక్ రక్షణ సంఘము, 47,90,300 మంది వార్సా ఒడంబడికను చెందినవారై వుండగల రన్నది.

డిసెంబరు 8 వ తేదీనుండి వారానికి ఒకసారి ఆదివారంలో విలాసయాత్రి బస్సు 'మనోరమ' ను హైద్రాబాద్ - నాగార్జునసాగర్ మధ్య నడుపుతారు.

ఆంధ్రసచిత్రవారపత్రిక

24 - 11 - '61

- అమెరికాలో ప్రధానమంత్రి
- నమ్మకస్థుడు (కథ)
- దొంగా మనిషే (కథ)
- సిటీ క్రిమినల్ కోర్టు
- బాపు కార్టూన్‌లు

ఇంకా కథలు, వ్యాసాలు, మామూలుశీర్షికలు వగైరా....

వకా విరోచన చాటెబ్ కడుపులో మెలి పెట్టదు. తియ్యగా వుండును. అన్ని బాటిలలో దొరకును.
ఇండియన్ డ్రగ్‌కంపెనీ, విజయవాడ-2.

శ్రీ ధ్యాంజలి

శ్రీత్యాగరాజమందిరం-శ్రీశ్రీనివాస గానసభ తరపున శ్రద్ధాంజలి

పిన్నలకి - పెద్దలందరికి - ఆత్మబంధువున్న - లలితకళలయందు పుత్తేహసంతతమున్న అయిన శ్రీ రాజారావు వెంకట మహీపతి సూర్యరావు బహద్దరు (పిఠాపురం రాజకుమార్) తిమ్మనగారు 19-11-61 నేదీన దివంగతులగుట తిరుగులేని సత్యము.

ఇదే వారికి పై సంస్థలతరపున శ్రద్ధాంజలి సమర్పిస్తున్నాను. వారి కుటుంబమునకు సానుభూతి హృదయపూర్వకముగా సమర్పిస్తున్నాను. భగవాని శ్రీరామచంద్రమూర్తి వారి ఆత్మకు శాంతి ప్రసాదించుగాక!

పై సంస్థల తరఫున
ఎమ్. రామచంద్ర అప్పారావు

కావలెను

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన "ఫోమ్ బ్రైడ్" జోళ్ల అమ్మకము అభివృద్ధి చేయుటకై చురుకైన, చదువుకున్న ట్రావిలింగ్ సేల్స్‌మెన్ జోళ్ల కంపెనీకి కావలెను. అభ్యర్థి 25-35 సంవత్సరముండవలెను. బాగా కష్టపడి మరియు వినయ విధేయతలతో పనిచేయువారికి మంచి జీతము యింకను ప్రాస్ పెక్‌టస్ గలవు. వ్రాతపూర్వకముగా యీ క్రింద వారికి దరఖాస్తు చేయవలెను.

ది సేల్సు మేనేజరు,
సౌత్ ఇండియా రబ్బర్ వర్క్సు,
పోస్టుబాక్సు 132. అలెప్పీ, కేరళ.

ఎ. ఎం. ఐ. ఇ.

సెక్షన్ ఎ. బి. పరీక్షలు

సెంట్రల్ గవర్నమెంటుచే బి. ఇ. డిగ్రీ పరీక్షకు సమానముగా రికగ్నయిజ్ కాబడిన ఈ పరీక్షలలో ఉత్తీర్ణులైన వారికి బి. ఇ. డ్యాస్ అయిన వారితో సమానముగా ఉద్యోగము లిచ్చుచున్నారు. ఈ పరీక్షలకు 1955 సం॥రం నుండి గొప్ప విద్యార్థులు గల్గి అనుభవజ్ఞులైన ఇరవై మంది ఇంజనీర్లు, ప్రొఫెసర్లచే, ఎ్రపెంటిస్, సర్వే, వర్క్‌షాప్, లేబొరేటరీ ప్రాక్టికల్ ట్రైనింగ్‌తో సహా శ్రేష్ఠమైన శిక్షణ యివ్వబడుచున్నది. కోర్సు 15-11-61 నుండి [redacted]ము. [redacted]లో అన్ని రాష్ట్రా[redacted]డి, [redacted]ండిహాజరుతో కాలేజీలో తర్ఫీదరుచున్నారు. నూటికి 45మంది ప్యాస్ అయినారు. ప్రాస్పెక్టస్ అప్లికేషన్ ఫారంలకు ఒక రూపాయి పంపండి.

ఎన్. బి. జ్ఞానప్రకాశం, ఎం.ఇ.ఎ.ఎం.ఐ.ఇ.
ప్రిన్సిపాల్,
సివిల్ ఇంజనీరింగ్ కాలేజ, నుచిలిపట్టణం.

టిట్ టెండరునోటీసు నెం. 2/61

నెల్లూరు జిల్లా పరిషత్తు ఆఫీసుకై అదనంగా భవంతులు కట్టుటకు నెల్లూరు జిల్లా పరిషత్తు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుచే నెల్లూరు జిల్లా పరిషత్తు రిజిష్టర్డు కాంట్రాక్టర్లనుండి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు జిల్లా పరిషత్తు ఆఫీసు, నెల్లూరు, కు 20-12-61 వ తేదీ బుధవారం మ॥ 3 గంటల వరకు సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి.

2. ఆఫీసు పనిచేయు కాలములో ఉద్దేశింపబడిన పైకంకట్టి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆఫీసు, జిల్లా పరిషత్తు, నెల్లూరునుండి టెండరు డాక్యుమెంట్లు పొందవచ్చును.

పని జాబితా

పని పేరు: నెల్లూరు జిల్లా పరిషత్తు ఆఫీసుకై అదనంగా భవంతి నిర్మాణము.
టెండరు సైజు: ప్రత్యేకముగా కోట్ చేసిన రేట్లు ఆధారము.
ధరావతు సొమ్ము: రు. 2,040.
టెండరు ఖరీదు: రు. 20-40.
పూర్తిచేయవలసిన కాలము: 1 సం॥రం.
డాక్యుమెంట్ల తీసుకొనుటకు ఆఖరు తేది 16-12-61.
3. పైన వివరించిన టెండరుతో ఎక్సైజు సొమ్ము డిపాజిట్లు "నెల్లూరు జిల్లా పరిషత్తు జనరల్ ఫండు" కు చలానా రూపేణా కట్టవలెను.
4. టెండర్లు నెల్లూరుజిల్లా పరిషత్తు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుచే ఆ రోజే అనగా 20-12-61 తేదీ సా॥ 4 గం॥ లకు తెరవబడును.

యస్. బాబూరావు,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు,
జిల్లా పరిషత్తు, నెల్లూరు.

క్రీడారంగం

హైదరాబాద్ క్రికెట్ పోటీ "డ్రా" కాగల సూచనలు

హైదరాబాదు, నవంబరు 20:

అధ్యక్షుని జట్టు కెప్టెన్ సఖాదీనవాబు తమజట్టు రెండవ ఇన్నింగ్సును 5 వికెట్లకు 163 పరుగులు పూర్తిచేసి డిక్లేర్ చేశారు.

ఇప్పుడు ఈ తీరులో నెగ్గాలంటే ఇంగ్లండు టీము 130 నిముషాలలో 184 పరుగులు చేయవలసివుంటుంది.

భారత క్రికెట్ కంట్రోలు బోర్డు అధ్యక్షుని జట్టుకు, ఎమ్. సి. సి. కి మూడు రోజులుగా జరుగుతున్న క్రికెట్ పోటీ "డ్రా" అయ్యే సూచనలు కన్పిస్తున్నవి.

నేడు చివరిరోజు, మధ్యాహ్న భోజన విరామసమయానికి అధ్యక్షుని జట్టు రెండవ ఇన్నింగ్సు నాలుగు వికెట్లకు 123 పరుగులు గావించింది.

ఆట్టే 54 పరుగులుచేసి ఔట్ కాలేదు. శ్రీ జయసింహ 31 పరుగులు చేసి ఔట్ అయినారు.

నిన్న హాయంకాలం ఎం. సి. సి. మొదటిఇన్నింగ్సులో 261 పరుగులకు ఆల్ ఔట్ అయింది.

ఇక మిగిలిన అరగంటఆటలోను అధ్యక్షునిజట్టు (రెండవఇన్నింగ్సులో) ఎట్టి నష్టంలేకుండా 16 పరుగులు చేసింది.

స్కోరు సంగ్రహ స్వరూపమిది:

అధ్యక్షునిజట్టు: మొదటి ఇన్నింగ్సు ఐదువికెట్లకు "డిక్లేర్"చెయ్యగా 281.

ఎమ్. సి. సి: మొదటిఇన్నింగ్సు 261 రిదర్డ్సన్ 25, మిల్మాన్ 17, హార్టిలీ 12, బారింగ్టన్ 6, ఎం. జె. కె. స్మిత్ 89, డెక్స్టర్ 3, బార్బర్ 54, సైట్ 29, లాక్ 4, (బౌన్(బౌలు కాలేదు) 11, నైట్ ఎనిమిది, ఎక్స్‌ట్రాలు మూడు; రాజేంద్రపాల్, జయసింహ, విశ్వనాథ్ తలా రెండువికెట్లు, పర్టి ఒక వికెట్ ప్రసన్న మూడువికెట్లు కైవసపరిచారు.

వికెట్లు నష్టపడిన దశలు: 1-43, 2-43, 3-58, 4-61, 5-72, 6-158, 7-200, 8-230, 9-244, 10-261.

అధ్యక్షునిజట్టు: రెండవ ఇన్నింగ్సు నాలుగు వికెట్లకు 123 పరుగులు.

సికిందరాబాద్‌పై మోహన్‌బగన్ గెలుపు

డ్యూరెండ్ సెమిఫైనల్‌లో

న్యూఢిల్లీ, నవంబరు 19: నేడిక్కడ డ్యూరెండ్ కప్ ఫుట్‌బాల్ టోర్నమెంటు సెమిఫైనలులో సికిందరాబాద్ జట్టు ఇ. ఎమ్. ఇ సెంటర్‌ను కలకత్తా జట్టు మోహన్‌బగన్ 2-0 గోలులతో ఓడించింది.

ఆట రెండవభాగం [illegible] సికిందరాబాద్ జట్టు [illegible] ప్రతిభ చూపినదా కలకత్తా ఫార్వర్డ్ [illegible] నిలదొక్కుకొని ఆధిపత్యం చెలాయించి పోటీపడింది.

విశ్వవిద్యాలయ బాస్కెట్‌బాల్ పోటీ

కేరళపై బొంబాయి గెలుపు

మద్రాసు, నవంబరు 20: దక్షిణమండల విశ్వవిద్యాలయ బాస్కెట్‌బాల్ పోటీలలో నిరుటి విజేతలు బొంబాయి నేడు కేరళను 52-46 పాయింట్లతో ఓడించింది.

బొంబాయి అణామలైలకు సెమిఫైనలు పోటీ జరుగుతుంది.

దక్షిణాది రైతుల జీవిత చరిత్ర

'భారత రైతులు' రెండవ సంపుటం ప్రచురణ

న్యూఢిల్లీ, నవంబర్ 19: "భారత వ్యవసాయ దారులు" అన్న పుస్తకం రెండవ సంపుటంలో దక్షిణాదిరాష్ట్రాలలోని వ్యవసాయ దారుల జీవితాన్ని అభివర్ణించారు. భూములు, వ్యవసాయదారులు అయిన ప్రాంతాల వాతావరణం మొదలైన విషయాలన్నీ పరిశీలించి భూమిలో గ్రామీణుల సాంఘికజీవితంతో సహా వివరించబడినవి.

ఈ పుస్తకాన్ని కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వ శాఖకు చెందిన భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి ప్రచురించింది. ఈ పుస్తకానికి వ్రాసిన పీఠికలలో—"ప్రభుత్వ శాఖలలో పనిచేసే వారిలో ఎక్కువమంది పట్టణ ప్రాంతాలవారు, వ్యవసాయ పరిస్థితులు, రైతుల సమస్యలు బాగా తెలిసినవారు వీరిలో బహు తొద్దిమంది. ఇది దురదృష్టకరము" అని కేంద్ర మంత్రి శ్రీ పాటిల్ పేర్కొన్నారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయం:

ఇంజనీరింగ్, బి. టెక్; బి. ఫార్మ్, బి. ఎస్‌సి. (వ్యవసాయం)

ఫలితాలు

వాల్తేరు, నవంబరు 20: ఈ సంవత్సరం సెప్టెంబరు, అక్టోబరులలో జరిగిన ఈ పరీక్షా ఫలితాలు ఇవి:—

ఇంజనీరింగ్ ప్రథమపరీక్ష

పార్టు 1

పూర్తి పరీక్ష: 1 2 5 70 మరియు 71

గణితం 1

3 4 27 28 36 39 40 41 58 62 67 68 72 87 90 98 116 21 22 23 33 36 మరియు 37.

గణితం 2:- 27 28 29 35 40 54 55 57 58 63 65 72 73 76 81 84 86 93 95 98 110 14 15 16 18 21 22 31 33 36 మరియు 37.

ఫిజిక్స్:-3 4 6 11 16 20 29 35 40 41 45 49 52 54 55 58 62 63 69 72 73 77 78 85 87 91 92 95 96 98 102 03 04 07 10 12 18 21 31 34 35 మరియు 36.

కెమిస్ట్రీ: 23 25 36 37 59 61 64 65 66 68 69 72 73 78 83 85 87 91 95 98 101 04 14 16 19 21 31 35 36 మరియు 37.

అప్లయిడ్ మెకానిక్స్ 1: 3 4 6 24 27 30 31 33 36 40 43 44 54 55 58 68 72 77 80 85 86 87 91 98 106 08 10 15 21 22 23 24 33 35 మరియు 37.

సివిల్ ఇంజనీరింగ్ 1:-4 6 10 11 12 14 19 21 27 29 36 38 40 46 47 48 53 55 56 57 61 62 63 65 67 68 69 72 76 78 83 85 91 95 97 98 99 102 03 04 05 10 11 12 14 17 19 20 23 30 31 32 33 34 36 37.

మెకానికల్ ఇంజనీరింగ్ 1- ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ 1:-12 27 29 32 38 44 50 54 68 73 76 77 83 84 85 87 91 97 99 102 06 09 11 15 18 23 27 28 30 31 33 35 మరియు 36.

ప్రాక్టికల్ జామెట్రీ: 6 9 15 21 22 29 30 36 41 42 46 51 54 61 72 74 76 77 78 82 83 86 88 97 115 16 21 25 26 27 29 34 మరియు 36.

వర్క్‌షాప్ డ్రాయింగ్:-3 4 6 11 12 12 18 26 50 61 62 66 67 69 72 74 76 77 79 81 82 83 86 87 88 89 91 94 96 97 99 100 03 04 10 13 14 15 18 19 23 28 మరియు 35.

మెషీన్ డ్రాయింగ్:-3 4 6 67 68 69 72 మరియు 77.

సర్వేయింగ్:-3 6 12 60 67 68 75 మరియు 83.

వర్క్‌షాప్:-3 4 6 67 68 69 మరియు 72.

పార్టు:—2

ప్రథమ తరగతి: లేరు.
రెండవ తరగతి: 191.
గణితం 3: 140 46 47 54 55 36 69 70 85 94 97 98 99 211 12 14 18 23 25 మరియు 27.
అప్లయిడ్ మెకానిక్స్ 2: 138 40 46 50 51 52 54 56 59 60 62 66 70 72 73 76 77 78 81 82 85 89 93 95 98 201 02 08 12 14 18 19 20 21 22 24 26 మరియు 27.
సివిల్ ఇంజనీరింగ్ 2: 138 39 40 42 44 45 49 52 53 54 55 57 58 62 63 66 67 69 73 75 76 85 87 93 97 98 214 15 మరియు 21.
మెటలర్జీ: 365.
ఇండస్ట్రియల్ ఎకనామిక్స్: 365.
ఎలక్ట్రికల్ డిజైన్, డ్రాయింగ్ 1: 365.
వర్క్‌షాప్స్ 1: 365.
సివిల్ ఇంజనీరింగ్ బ్రాంచి ఫలితాలు తర్వాత ప్రకటిస్తారు.

భాగం-2 సివిల్ ఇంజనీరింగ్

ఫస్టుక్లాస్ ఆనర్సుతో: లేరు.
ప్రథమ తరగతి: లేరు.
రెండవ తరగతి: 230 231 మరియు 243.
మెటీరియల్స్ (పెంక్, స్ట్రక్చర్) తీరి: 229 240 మరియు 241.
హైడ్రాలిక్స్, హైడ్రాలిక్ మెషినరీ: 229 233 235 239 241 245 మరియు 249.
సర్వేయింగ్ 2: 229 మరియు 241.
ఇరిగేషన్: 229 232 236 237 238 241 మరియు 248.
శానిటరీ ఇంజనీరింగ్: 229 240 245 246 మరియు 250.
స్ట్రక్చరల్ ఇంజనీరింగ్: 229 మరియు 241.
స్ట్రక్చరల్ ఇంజనీరింగ్ డిజైన్, డ్రాయింగ్—2: 229 241 247 మరియు 250.
డిజైన్, డ్రాయింగ్ (ఇరిగేషన్, శానిటరీ ఇంజనీరింగ్): 241 మరియు 250.
ప్రాజెక్టు (డ్రాయింగ్, ఎస్టిమేటింగ్, వివా వోచే): 229 మరియు 241.

మెకానికల్ ఇంజనీరింగ్

ఫస్ట్‌క్లాస్ ఆనర్సుతో: లేరు.
ప్రథమ తరగతి: 251.
రెండవ తరగతి: 261.
హైడ్రాలిక్ మెషినరీ: 261.
హీట్ ఇంజన్స్ 2: 256 258 259 మరియు 262.
ఆటోమొబైల్ ఇంజనీరింగ్: లేరు.
ఎలక్ట్రికల్ టెక్నాలజీ 2: లేరు.
వర్క్‌షాపు ప్రాక్టీసు, మెషీన్ టూల్స్: లేరు.
మెకానిక్స్ తీరి 2: 252 256 257 258 259 మరియు 261.
ఇంజనీరింగ్ ఎకనామిక్స్: 261.
ఫ్లయిడ్ ఎలక్ట్రానిక్స్: 260.
డిజైన్, డ్రాయింగు 2: 253 254 మరియు 255.
వర్క్‌షాప్స్ 1: లేరు.

ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్

ఫస్టుక్లాసు ఆనర్సుతో: లేరు.
ప్రథమ తరగతి: లేరు.
రెండవ తరగతి: లేరు.
మెకానికల్ టెక్నాలజీ 2: లేరు.
హైడ్రాలిక్ మెషినరీ: లేరు.
ఎలక్ట్రికల్ మెషినరీ 2: 265.
ఎలక్ట్రికల్ పవర్ 1: లేరు.
ఎలక్ట్రికల్ పవర్ 2: 263 264 266 267 మరియు 268.
వాటర్, పవర్, ఇంజనీరింగ్: 264.
ఎలక్ట్రికల్ మెజర్‌మెంట్స్: 264.
ఇంజనీరింగ్ ఎలక్ట్రానిక్స్ 2: 264.
ఎలక్ట్రికల్ డిజైన్, డ్రాయింగ్ 2: 264 మరియు 269.
వర్క్‌షాపు 2: లేరు.

టెలి కమ్యూనికేషన్ ఇంజనీరింగ్

ఫస్టుక్లాస్ ఆనర్సుతో: లేరు.
ప్రథమ తరగతి: లేరు.
రెండవ తరగతి: 270 మరియు 271.
వైర్ కమ్యూనికేషన్ (టెలిఫోన్): 272 మరియు 27.

(1961 సెప్టెంబరు, అక్టోబరులో గెలుపొందినవారందరూ బి. ఇ. డిగ్రీ డిప్లమాలు 1962 లో జరిగే కాన్వకేషనులో తీసుకోవచ్చు. ఒక సంవత్సరం తర్వాత తీసుకున్నవారు ఫీజు వసూలు చేయరు.)

బి. ఎస్ సి వ్యవసాయం

ప్రథమ పరీక్ష

పూర్తి పరీక్ష: లేరు.
అగ్రనమీ: 1 9 12 23 30 మరియు 40.
అగ్రికల్చరల్ బాటనీ: 1 2 3 9 13 14 30 మరియు 40.
అగ్రికల్చరల్ కెమిస్ట్రీ: 1 6 7 8 9 12 14 15 16 17 19 20 22 23 24 26 28 29 30 31 32 33 34 35 36 38 మరియు 40.
అగ్రికల్చరల్ జాలజీ ఎంటమాలజీ: 1 9 12 23 30 మరియు 40.
అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ (సివిల్): 1 4 6 8 10 11 12 14 18 21 23 25 27 30 మరియు 37.
యానిమల్ హస్‌బెండరీ, హైజీన్: 6, 8 9 మరియు 40.

రెండవ పరీక్ష

పూర్తి పరీక్ష: 41.
అగ్రానమీ: 48 51 60 మరియు 67.
అగ్రికల్చరల్ బాటనీ: లేరు.
మెకానికల్ ఇంజనీరింగ్ 2: 140 54 55 60 66 67 69 79 84 85 90 93 96 97 200 01 04 07 08 14 16 మరియు 24.
ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ 2: 138 40 48 54 60 88 97 98 200 03 08 09 17 22 26 27 మరియు 28.
సర్వేయింగ్: 138 39 40 66 83 84 88 93 97 201 02 06 10 12 మరియు 16.
సివిల్ ఇంజనీరింగ్, డ్రాయింగు: 138 39 40 81 మరియు 86.
మెషీన్ డ్రాయింగ్: 140 54 56 64 65 68 71 74 84 87 88 99 202 08 15 మరియు 26.
ఎస్టిమేటింగ్: 139 54 55 61 66 69 80 84 92 93 201 05 13 14 20 మరియు 24.
వర్క్‌షాప్: 138 39 మరియు 40.

బాచులర్ ఆఫ్ ఇంజనీరింగ్

భాగం-1 మెకానికల్ ఇంజనీరింగ్

పూర్తి పరీక్ష: 327 29 30 31 33 35 36 మరియు 44.
గణితం: 337 39 40 మరియు 42.
మెటీరియల్స్ (స్ట్రెంక్—ఇన్‌స్ట్రుమెంట్స్ తీరి 1: 332 46 మరియు 48.
హైడ్రాలిక్స్: 332.
హీట్ ఇంజన్స్ 1: 332 338 341 మరియు 347.
మెషీన్స్ తీరి 1: 332.
ఫ్లూయిడ్స్, గ్యాస్ స్టీంట్స్, బాయిలర్స్: 332.
ఎలక్ట్రికల్ టెక్నాలజీ 1: 343 మరియు 349.
మెటలర్జీ: 332 మరియు 341.
మెషీన్ డ్రాయింగ్, డిజైన్ 1: 332.
వర్క్‌షాపు 1: 332.
తర్వాత ఫలితం ప్రకటించే నెంబరు: 328.

ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్

పూర్తి పరీక్ష: 350 మరియు 351.
గణితం: 355.
మెటీరియల్స్ (స్ట్రెంక్—ఇన్‌స్ట్రుమెంట్స్ తీయరీ 1: లేరు.
హైడ్రాలిక్స్: లేరు.
మెకానికల్ టెక్నాలజీ: లేరు.
ఇంజనీరింగ్ ఎలక్ట్రానిక్స్ 1: 356 357 359 మరియు 360.
ఎలక్ట్రికల్ మెషినరీ 1: 358 మరియు 359.
మెటలర్జీ: 352 మరియు 355.
ఇండస్ట్రియల్ ఎకనామిక్స్‌లండ్మెంట్రిస్టేషన్: 353 354 మరియు 357.
ఎలక్ట్రికల్ డిజైన్ డ్రాయింగు 1: లేరు.
వర్క్‌షాపు 1: లేరు.

టెలి కమ్యూనికేషన్ ఇంజనీరింగ్

పూర్తి పరీక్ష: 362 363 364 366 మరియు 368.
గణితం: 365.
మెటీరియల్స్ స్ట్రెంక్—ఇన్‌స్ట్రుమెంట్స్ తియరీ 1: 365 మరియు 371.
ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్ 1: 365 మరియు 371.
మెకానికల్ టెక్నాలజీ 1: 365.
ఎలక్ట్రికల్ టెక్నాలజీ 1: 369.
వైర్ కమ్యూనికేషన్ (టెలిగ్రాఫ్): 365
అగ్రికల్చరల్ కెమిస్ట్రీ: 42 47 48 49 56 61 62 63 65 మరియు 66.
అగ్రికల్చరల్ ఎన్‌టోమాలజీ: 42 43 44 45 46 47 48 49 50 52 53 54 55 56 57 58 60 61 64 66 మరియు 67.
అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ (మెకానికల్): 42 47 49 51 56 59 62 65 మరియు 66.
హార్టికల్చర్: 42 51 52 56 60 61 62 63 64 65 66 మరియు 67.
తర్వాత ఫలితం ప్రకటించే నెంబరు: 68.

బి. ఎస్. సి. (వ్యవసాయం) సైనల్ పరీక్షా ఫలితాలు తర్వాత ప్రకటిస్తారు.

బి. టెక్ (కెమికల్ ఇంజనీరింగ్)

భాగం-1 రెండవసంవత్సరం

గణితం 1: 1 మాత్రము.

మూడవ సంవత్సరం

ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్: 2 మాత్రము.

భాగం2 ఎ)నాల్గవసంవత్సరం

కెమికల్ ఇంజనీరింగ్: 3, 4 5 5 ఎ 6 మరియు 7.

బి. ఫార్మా-పార్టు-1

రెండవ సంవత్సరం

ఫిజియాలజీ: 8 మాత్రము.

మూడవ సంవత్సరం

గణితం: 11 12 13 14 మరియు 15.
ఫిజిక్సు: 10 మాత్రము.
మైక్రోబయాలజీ: 9 మరియు 16.
డ్రగ్ స్టోర్సు: 9 మాత్రము.

బి. ఎ. (ఆనర్సు)

భాగం-1

ఇంగ్లీషు: 18 19 22 23 మరియు 32.
జనరల్ ఎడ్యుకేషన్: 17 22 26 27 33 34 మరియు 35.
డ్రాంగ్ ఆఫ్ వాతావరణ పట్టికలు: 17 22 23 30 31 మరియు 36.
చరిత్ర రాజకీయవిభాగాల ఫలితాలు తర్వాత ప్రకటిస్తారు.

బి. ఎస్. సి. ఆనర్స్

భాగం-1

ఇంగ్లీషు: 41 45 46 47 48 66 67 69 70 79 89 103 మరియు 104.
జనరల్ ఎడ్యుకేషన్: 37 38 39 40 44 45 49 66 67 72 80 81 84 88 90 91 మరియు 92.

భాగం-1 (సి) జనుబంధ పరీక్షలు

ఫిజిక్సు: 38 43 73 మరియు 74.
కెమిస్ట్రీ: 49 53 54 57 58 61 62 63 64 65 79 81 82 83 మరియు 87.
జాలజీ: 81. మాత్రము.
గణిత విభాగం ఫలితాలు తర్వాత ప్రకటిస్తారు.

ఎం.ఎస్‌సి; ఎం. ఎస్ సి. (టెక్)

అనువాదం—జర్మన్: 110 111 112 113 116 మరియు 117.

ఎం. ఏ. (ప్రీవియస్)

అనువాదం, రిలేషన్ సబ్జక్టులు: 132 133 135 136 137 138 140 142 144 145 156 147 148 మరియు 149.

బి. కాం. ఆనర్స్-భాగం 1

ఇంగ్లీషు: 118 120 121 122 మరియు 123.
హిందీ: 118 119 122 123 126 127 మరియు 128.
వర్‌స్టెట్స్ సబ్జెక్టు: 119 124 మరియు 127.
జనరల్ ఎడ్యుకేషన్: 118 119 120 121 124 మరియు 125.

ఎం.బి.బి.ఎస్. రెండవ సంవత్సరం ఫలితాలు

వాల్తేరు, నవంబరు 20: ఈ వీడాది అక్టోబరు, నవంబరులో జరిగిన ఈ పరీక్షా ఫలితాలు ఇవి:—

భాగం-1 ఫార్మకాలజీ

403 04 06 07 08 10 11 12 13 15 16 17 18 19 20 21 22 23 24 25 28 29 30 31 32 33 35 38 39 40 41 42 45 46 49 50 51 52 54 55 56 58 59 61 62 63 64 65 67 68 69 70 500 01 02 03 05 06 07 08 10 11 13 14 15 16 17 18 19 20 21 22 23 25 26 28 29 30 31 32 33 34 36 37 39 40 43 47 48 49 50 51 54 55 56 57 58 59 60 62 63 64 65 66 67 68 69 70 71 72 73 74 75 76 78 79 80 81 82 83 84 85 86 87 88 89 90 91 92 94 95 97 98 99 631 సి మరియు 631 డి.

భాగం-2

ప్రథమ తరగతి: లేరు.
రెండవతరగతి: * 471 72 74 75 76 81 82 83 87 598 602 04 05 07 08 10 12 15 31 ఎస్ మరియు 31 ఎల్.
పాథాలజీ: 468 69 73 77 78 86 88 89 90 91 92 93 94 95 597 99 606 09 13 14 16 17 18 19 20 21 మరియు 31 హెచ్.
పాథాలజీ: 470 80 84 85 96 99 611 23 24 25 28 30 మరియు 31 జి.
* భాగం 1. ఫార్మకాలజీలో ఇంకా గెలుపొందాలి.

లోక్‌సభకు ప్రధాని హాజరు: సభ్యుల హర్షం

న్యూఢిల్లీ, నవంబరు 20: ప్రధాని శ్రీ నెహ్రూ నేడు లోక్‌సభలో అనుదు పెట్టగానే సభ్యులు బీర్లు హర్షధ్వానాలు గావించారు.

అడ్వాంటేజ్

[తెలుగులో వార్తలు: ఉ: 6; మ: 1-50; సా: 7; ఆంగ్లంలో వార్తలు: ఉ: 8. మ: 1-30; సా: 6; రా: 9]

బుధవారం, నవంబరు 22:

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6.30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని: పురందరదాసు కీర్తనలు, 6-55 కార్యక్రమ వివరణ, 7-15 సంగీతశిక్షణ, 7-30 బి. పి. వెంకటేశం, 8-15 హిం. వా. 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి రిలే), 8.00 మహిళా సమాజం: స్త్రీల కార్యక్రమము, 1-30 పి. హెచ్. భీమ శంకర రావు: ఖయాల్ దుర్గ, 2-00 బి బలె, 2-10 ఉ. వా. 2-20 బి బలె, 3-30 వాతావరణ సూచన.

సా॥ 5.00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాం. వా. 6-15 కదంబ కార్యక్రమం (ఉర్దూ), 7-15 అ దా 5 ప్రధన్. ఉదాహరణాత్మక ప్రసంగము (హిందీ), 7-30 శ్రోతలు కోరిన పాటలు, 8-00 బుద్ధినుంతుడు: నాటిక, 8-30 కర్ణాటక సంగీతం, 9-15 ఉ. వా. 9-30 (ఢిల్లీ నుండి రిలే), 9-45 మద్రాస్ బలె, 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాదు (బి)

(49.02 మీటర్లు)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ బలె, 8-00 ఎ బలె.

(42.02 మీటర్లు)

మ॥ 12.30 హైదరాబాద్ ఎ బలె, 2.00 బి. పి. వెంకటేశం, 2-30 వాతావరణ సూచన.

(60.12 మీటర్లు)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ బలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 ఎ బలె, 9-15 సంగీత నాటక గీతాలు, 9-30 ఎ బలె, 10-30 ప్రసార సమాప్తి.

విజయవాడ

(257.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 భక్తి రంజని (హైదరాబాద్ నుండి రిలే), 6-55 ప్రసార విశేషాలు, 7-15 సంగీతశిక్షణ, 7-30 హైదరాబాద్ బలె.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 మహిళా సమాజం (హైదరాబాద్ నుండి రిలే) 1-30 డి. సూర్యప్రభ: వీణ.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాం. వా. 6-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 బొమ్మరిల్లు పాటలు, 7-45 లలిత సంగీతం, 8-00 నాటిక (హైదరాబాద్ నుండి రిలే) 8-30 ఎ. ఐ. ఆర్. వాద్యబృందం, 9-15 లలిత సంగీతం, 9-30 ఢిల్లీ నుండి మద్రాస్ రిలే, 9-50 ఎ బలె, 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 సుంకరి గానం 6-50 తుంటి ప్పాడిల్ బలే 7 పయోలిన్, (వయోలా 7-10 కేశి కార్యక్రమ వివరణ) తమిళం 7-15 త. వా. 7-30 పాత్రో ఎ. జి. సుబ్రహ్మణ్యం 8 సమరగీతం.

మ॥ 12-30 మధ్యమిక పాఠశాలలకు (తమిళం) 1 మేనాలుసు (తిరుచ్చినుంచి రిలే) 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 గీతమంజరి 2 తి వా. 2-10 ఉన్నత పాఠశాలలకు 2-40 వాతావరణ సూచన.

సా॥ 5-30 వి. స్వర్ణం: వీణ 6-05 పరణ సూచన.

సా॥ 6-30 పాంతీయ కెయిదినల్ 6-15 గ్రామస్థులకు (తిరుచ్చినుండి రిలే) 7-15 త. వా. 7-30 ఎల్లోరాం బలేఇనం: రూపకం 7-45 పెరుప్పు: కథానిక (తిరుచ్చినుండి రిలే) 8 మన్నార్ నుండి ఎస్. జాగరాజన్ 8-30 విమలాకృష్ణమూర్తి 9 భక్తిగీతాలు 9-30 నృత్యసంగీతం 9-45 హిందూస్థానీ సంగీత సమ్మేళనము నుండి కొన్ని ఘట్టాలు 10-30 ప్రసారసమాప్తి.

మద్రాసు (బి)

(211.3, 41.32 మీటర్లు)

ఉ॥ 6-45 మద్రాసు ఎ బలె 7-15 వాద్యగోష్ఠి 7.30 ఎ బలె.

మ॥ 12.00 కార్మికుల కార్యక్రమం (తమిళం) 12.30 ఎ బలె 1-00 కదంబం 1-40 తి మం జ రి 2-00 మధురగీతం 2-10 ఎ బలె.

(211.3, 60.98 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 5-50 సా॥ ప్రకటనలు (ఆంగ్లం) 6-05 ఎ బలె 6.15 కార్యక్రమ వివరణ (తమిళం) 6-20 కదంబం 7-15 బృందగానం 7-30 సంగీతమాల 7-45 భారతీయ శిల్ప పరిణామం 8.00 బుద్ధిమంతుడు: నాటిక (హైదరాబాద్ నుండి రిలే) 8-30 ఎ బలె 9-25 వాద్య సంగీతం 9-30 ఢిల్లీ నుండి రిలే 9-45 పాశ్చాత్య సంగీతం 10-30 ప్రసార సమాప్తి.

మార్కెట్ వార్తలు

హైదరాబాద్

హైదరాబాద్, నవంబర్ 20: శ్రీ కొత్తూరు కిరణ్యూస్, ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు.

1. వస్త్రబియ్యం	67/85
2. దొడ్డుబియ్యం	47.75/48.50
3. ఆక్కులుబియ్యం	57/63
4. సంబరు బియ్యం	49.25/54
5. గొట్టిబియ్యం	44/45
6. సం. 24 బియ్యం	68/70
7. ఎస్. కె. కె. బియ్యం	67/68
8. కుమువ బియ్యం	61/62
9. కె. 12 బియ్యం	66/67
10. బిల్లీ భోగాలబియ్యం	62/63
11. తల్లి జొన్నలు	37.50/41
12. దాప్తి జొన్నలు	33/35.50
13. పచ్చ జొన్నలు	29/30.25
14. పసుపు	118/123
15. కందులు	45/49
16. ఎర్ర కందులు	38/40
17. పెసలు	40/43
18. మినుములు	55/60.90
19. లంకలు	
20. తవరలు	44/47
21. ఉలవలు	30/50
22. శెట్లము	25/45
23. మిర్చి	50/150
24. చింతపండు	75/130
25. ఉల్లిగడ్డ	18/20
26. గోధుమలు	60/64
27. ఎర్ర గోధుమలు	
28. మక్క గోధుమలు	
29. కుసుమలు	45/47
30. నువ్వుల	95/105
31 ఇలాతి వలుకు: చిన్నవి	73/75
32. ఇలాతి వస్త్ర: పెద్ది	104.105

మైసూరు కాంగ్రెస్ అభ్యర్థుల నిర్ణయం

50 శాతంలోపు నియోజకవర్గాలకే ఏకగ్రీవంగా అభ్యర్థుల సిఫార్సు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

బెంగుళూరు, నవంబరు 19: కేంద్ర ఎన్నికల సంఘానికి సిఫార్సు చేసే నిమిత్తం 26 పార్లమెంటు స్థానాలకు, 207 శాసనసభ స్థానాలకు అభ్యర్థుల ను మైసూరు ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘం నేటి సాయంత్రం గుది సారిగా నిర్ణయించింది. బెల్గాం జిల్లాలోని నిప్పణి శాసనసభ నియోజక వర్గానికి ఎవ్వరినీ యింకా నిర్ణయించలేదు. ఏకగ్రీవంగా అభ్యర్థులు ఎంచుకోబడిన నియోజక వర్గాలు 50 శాతానికి తక్కువే.

ప్రదేశ్ ఎన్నికల సంఘం అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నేటి ఉదయం బొంబాయిమీదుగా ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు.

ఢిల్లీలో అభ్యర్థుల నిర్ణయం మరింత ఏకగ్రీవంగా జరిగేందుకు ముఖ్యమంత్రి శ్రీ కెట్టి, ప్రదేశ్ ఎన్నికల సంఘం అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప కృషి చేస్తారని తెలుస్తున్నది. డిసెంబరు 4, 5 తేదీలలో మైసూరు అభ్యర్థుల జాబితాను కేంద్ర పార్లమెంటరీబోర్డు పునః పరిశీలిస్తుందని తెలుస్తున్నది. 98 శాసనసభ నియోజకవర్గాలకు, 8 పార్లమెంటు నియోజకవర్గాలకు అభ్యర్థులను ఏకగ్రీవంగా నిర్ణయించడం జరిగింది.

"ఎక్కువభాగం నియోజకవర్గాలకు అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని ప్రదేశ్ ఎన్నికల సంఘం ఆశించింది. అయినా అది సాధ్యపడలేదు. అభ్యర్థుల జాబితాలు అవసరమయినవి. ఢిల్లీలో ఎక్కువమంది అభ్యర్థులను ఏకగ్రీవంగా నిర్ణయించడం సాధ్యమవుతుందని నేనింకా ఆశిస్తున్నాను.

శాసనసభ నియోజకవర్గాలకు ఎంచుకోబడినవారిలో ప్రముఖులు వీరు: శ్రీయుతులు నిజలింగప్ప (హుంగుండ్), కెట్టి (హుంగుండ్), రెవిన్యూ మంత్రి మంజప్ప (శృంగేరి), పబ్లిక్ వర్క్స్ మంత్రి వీరన్నగౌడ (మద్దూరి), అటవీశాఖమంత్రి రుద్రప్ప (హూన్నాలి), మద్యనిషేధశాఖ మంత్రి వీరేంద్రపాటిల్ (చించోలి), న్యాయశాఖమంత్రి బలిగ (బెల్తాంగడి), ఆరోగ్యమంత్రి హెడ్డే (కార్కాల), హోంమంత్రి చెన్నబసప్ప (కృష్ణరాజపేటే), ఉపమంత్రి అంగారెడ్డి (నూలూరి) బీదర్ జిల్లాలోని నియోజకవర్గాలకు అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎంచుకున్నారు: కొంగుపూరు జిల్లా (రూరల్) లోని 15 నియోజకవర్గాలకు ఒక్కరుకూడా ఏకగ్రీవంగా ఎంచుకోబడలేదు. దక్షిణ కెనరాలోని 11 స్థానాలకు అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

లోక్ సభ స్థానాలకు ఏకగ్రీవంగా సిఫార్సు చేయబడినవారిలో కేంద్ర మంత్రి శ్రీ కె. సి. రెడ్డి, కేంద్ర వ్యవసాయశాఖ ఉపమంత్రి శ్రీ ఎం. వి. కృష్ణప్ప, మాజీ ముఖ్యమంత్రి శ్రీ కె. హనుమంతయ్యగారు ఉన్నారు. కేంద్ర మంత్రులు శ్రీ డి. పి. కర్మార్కర్, బి. ఎన్. దతార్, రాజ్యసభ ఉపాధ్యక్షుడు శ్రీ కృష్ణమూర్తిరావు, మైసూరు రవాణా శాఖమంత్రి శ్రీ కె. ఎఫ్. పాటిల్ (లోక్ సభికు) గార్లు పేర్లు వారి నియోజకవర్గాలకు తిరుగుగుచేసిన అభ్యర్థుల జాబితాలలో చేర్చబడినవి.

మొత్తం 20 మంది మంత్రులలో ఆర్థికమంత్రి శ్రీ టి. మరియప్ప మాత్రం ఎన్నికల్లో పోటీ చేయడంలేదు. రాష్ట్ర శాసనసభ సభాపతి శ్రీ ఎస్. ఆర్. కాంతి దరఖాస్తునుకూడా ఏకగ్రీవంగా సిఫార్సు చేశారు. శాసనసభ స్థానాలకు సిఫార్సు చేయబడినవారిలో ముగురు శాసనపరిషత్ సభ్యులతోసహా 118 మంది ప్రస్తుత సభ్యులు. సిఫార్సు చేయబడిన వారిలో 30 మంది స్త్రీలు. శాసనసభలో ప్రస్తుతమున్న కాంగ్రెసు సభ్యులు 150 మంది.

డిసెంబరు 4, 5 తేదీలలో మైసూరు అభ్యర్థుల జాబితాను పరిశీలించే కేంద్ర ఎన్నికలసంఘం సమావేశానికి శాసనసభ కాంగ్రెసుపక్ష నాయకునిగా హాజరవుతానని ముఖ్యమంత్రి శ్రీ కెట్టి చెప్పారు.

26 లోక్ సభ స్థానాలకు సిఫార్సు చేయబడిన అభ్యర్థుల వివరాలు:

చిక్కోడి (ఉత్తర) శ్రీ వసంతరావు పాటిల్ (ఎం. ఎల్. ఎ.); బెల్గాం (దక్షిణ) బి. ఎస్. దతార్ (ఎం. పి.), హెచ్. బి. కాజల్గి (ఎం. ఎల్. ఎ.), ఉత్తర కెనరా - ఆర్. బి. నాయక్, పి. ఎస్. కామత్; ధార్వార్ (దక్షిణ)-ఎస్. సి. సింధూరి; పాటిల్ పుట్టప్ప, కె. ఎఫ్. పాటిల్ (ఎం. ఎల్. ఎ.), టి. ఆర్. కెప్పి (ఎం. పి.); ధార్వార్ (ఉత్తర)-ఎం. గోవిందరావు, పరోజినిమహిషి, హెచ్. ఎఫ్. ఎం. రెడ్డి, డి. పి. కర్మార్కర్ (మంత్రి), బిజాపూర్ (దక్షిణ) ఆర్. జి. దేశాయ్, హెచ్. బి. షా షా (ఎం. ఎల్. ఎ.); గుల్బర్గా (ఉత్తర)- ఆర్. బి. బి దారి (ఎం. పి.), హెచ్. బి. షా; గుల్బర్గా - మహాదేవప్ప రామ్ పుర్ (ఎం. పి.), ఆర్. ఎస్. రామ్ పుర్; బీదర్ - రామచంద్ర వీరప్ప (ఎం. ఎల్. ఎ.); రాయచూర్ - జగన్నాథ రావు చంద్రకి, గాఘవేంద్రాచార్ జాగీర్దార్ (ఎం. ఎల్. ఎ.); కొప్పల్ - జి. ఎ. సంగన్న (ఎం. పి.); బళ్లారి-ఎస్. తిప్పన్న, టి. సుబ్రహ్మణ్య (ఎం. పి.); శ్రీరామదుర్గ - ఎస్. వీరభద్రప్ప, ఎం. గోవిందగౌడ్ (ఎం. పి.); షిమోగా - హెచ్. టి. గౌడ్, హెచ్. ఎం. మల్లిఖార్జునప్ప, ఎం. ఎల్. నాగుబేగమూర్తి, కె. బి. వరప్ప (ఎం. ఎల్. ఎ.), ఎస్. యు. కె. మూర్తిరావు (ఎం. పి.); హాస్సన్ - ఎల్. టి. కౌగ్లే, బి. ఎస్. బోరన్న గౌడ (ఎం. ఎల్. ఎ.), ఎ. జి. రామచంద్రరావు; మాండ్య - ఎం. కె. శివనంజప్ప (ఎం. పి.), కె. చిక్కలింగయ్య; టిప్తూరు. ఆర్. ఎస్. ఆరాధ్య, ఎ. సుందర్ రావు; లేక్ బి. ఎ. కె. మేగౌడ, సి. ఆర్. బసప్ప (ఎం. పి.), తుంకూర్ - ఎం. వి. కృష్ణప్ప (కేంద్రమంత్రి); చిక్కబళ్ళాపూర్ - మంత్రి శ్రీ కె. వి. రెడ్డి; కె. జి. ఎఫ్. (రిజర్వు) - దొడ్డ తిమ్మయ్య (ఎం. పి.), టి. వి. రాఘవయ్య; బెంగుళూరు సిటీ - కె. హనుమంతయ్య (ఎం. ఎల్. ఎ.); బెంగుళూరు రూరల్) - హెచ్. సి. దాసప్ప (ఎం. పి.), ఎం. బుద్ధదాస్; మైసూరుజిల్లా - బి. శ్రీకాంతప్ప, హెచ్. సి. దాసప్ప లేక కాశేశ్వరయ్య, కెంకరయ్య (ఎం. పి.); చామరాజనగర్ - సిద్దప్ప (ఎం. పి.); బి. గాగయ్య లేక సి. వెంకటాచార్; మంగుళూరు - ఎ. శంకర్ అల్వా; ఉడిపి - యు. ఎస్. మల్లయ్య (ఎం. పి.)

ఫిబ్రవరి 19, 22, 25 తేదీలలో పోలింగ్

వచ్చే ఫిబ్రవరి 19, 22, 25 తేదీలను మైసూరురాష్ట్రానికి పోలింగ్ రోజులుగా నిర్ణయించినట్లు చీఫ్ ఎలెక్షన్ కమిషనర్ శ్రీ సుందరం నేటి సాయంత్రం యిక్కడ చెప్పారు. ఆఖరునోజున పోలింగ్ ముగిసినవెంటనే వోట్లు లెక్కపెట్టడం జరుగుతుందని, ఫిబ్రవరి ఆఖరు కల్లా ఫలితాలు ప్రకటించబడుతుందని శ్రీ సుందరము పత్రికా విలేకరులకు చెప్పారు. నామినేషన్లకు జనవరి 20 వ తేదీ, పరిశీలనకు జనవరి 22 వ తేదీ. దరఖాస్తుల ఉపసంహరణకు జనవరి 25 వ తేదీ ఆఖరని శ్రీ సుందరం చెప్పారు.



శనివారంనాడు టి. వి. మరియు వి. వి. ఎఫ్. డిపోల్సవాలు జరిగాయి. గవర్నర్ శ్రీ పేథీ ఉత్సవాలకు అధ్యక్షుడు వహించారు. చిత్రంలో శ్రీ పేథీ విమాన విధ్వంసక శకటాన్ని చూస్తున్నారు.

అంధకారంతో పోరాడే అన్యులను కించపరచవద్దు

ప్రపంచ క్రైస్తవమండలి మహాసభలో తూర్పుజర్మనీ ప్రతినిధి నోత్ హెచ్చరిక

న్యూఢిల్లీ, నవంబరు 19: క్రీస్తును ప్రపంచానికి వెలుగుగా నిరూపించే సందర్భంలో ప్రపంచంలోని అంధకారానికి వ్యతిరేకంగా పోరు సాగిస్తున్న వారి సేవలకై వారికే కించపరచరాదని నేడిక్కడ ప్రారంభమైన తృతీయ ప్రపంచ క్రైస్తవ మండలి మహాసభలో తూర్పుజర్మనీ ఇవాంజెలికల్ లూథరన్ చర్చికి చెందిన బిషప్ గాట్ ఫ్రీడ్ నోత్ హెచ్చరించారు.

"క్రీస్తు ప్రపంచానికి వెలుగు అన్న విషయం వాస్తవం. అంతిమాత్రాన ప్రపంచసమస్యలన్నిటికి పరిష్కారం క్రైస్తవుల చేతిలో ఉంది కొనరాదు. ప్రపంచజ్యోతికి ప్రపంచంలోని ఇతర జ్యోతులకూ మధ్య పోటీని మనం ప్రారంభించరాదు." అని ఆయన అన్నారు.

ప్రపంచ క్రైస్తవమండలి ప్రధాన కార్యదర్శి డా॥ విస్సెర్ టిహూఫ్ మహాసభకు సమర్పించిన నివేదికలో క్రైస్తవులలో నూ, క్రైస్తవేతరులలో నూ లేమిలో ఉన్నవారికి సహాయంచేయాలని అభ్యర్థించారు. అణ్వస్త్రాలు, అణ్వస్త్ర పాటవ పరీక్షలను నిరోధించటానికీ, జాతి వివక్షతా విధానాన్ని తొలగించి జాతుల మధ్య సహకారం పెంపొందించటానికీ ప్రయత్నించాలని ఆయన అభ్యర్థించారు.

బాధ్యతాయుత సమాజ స్థాపనకూ, అంతర్జాతీయ న్యాయ స్థాపనకూ, విరాణాత్మక లక్ష్యాల కనుగుణమైన సామాజిక మార్పులను త్వరితగతిన సాధించటానికీ ప్రయత్నాలు చేయాలని ఆయన అన్నారు.

జాతీయులను సమాజంలో ఉంచవలసిన చర్చిలు తమ దైవదత్తమైన బాధ్యతను నిర్వహించటంలో విపరీత వైఖల్యం పొందినందునే సార్వజనిక సౌఖ్యం ఉద్భవించిందని ఆయన అన్నారు.

ఇంతకుముందు అంతర్జాతీయ మిషనరీ సంఘాన్ని ప్రపంచ క్రైస్తవ మండలి తనలో విలీనం చేసుకున్నది. ఆ నేక సంవత్సరాల చర్చి తిరుగుబాటు జరిగిన ఈ విలీనంవల్ల చర్చీలూ మిషనరీలకూ మధ్య ఇకపై ఇరోధికి సహకార సమన్వయాలు సాధ్యం అవుతాయి.

దక్షిణాఫ్రికా ప్రతినిధి శ్రీ కాపాన్ అల్బాయెయిస్ హామిల్టన్ జులూ మాట్లాడుతూ ఈనాడు ప్రపంచంలోని అంధకారం ముఖ్యంగా జాతులమధ్య, దేశాలమధ్యగల సంబంధాల నాశరించి ఉన్నదని అన్నారు.

"ఆఫ్రికాలోని మేము ఇటీవలే జీసస్ క్రీస్తును ప్రపంచానికి వెలుగుగా ఆమోదించాం. అయితే మాలో అనేకమంది క్రీస్తునుండి వెలుగును ఇంకా పొందలేదని చెప్పవలసి ఉంటుంది" అని ఆయన అన్నారు.

విదేశీ మిషనరీల ఉపసంహరణ

దేశంనుండి విదేశీ క్రైస్తవ మిషనరీలను ఉపసంహరించాలని అభ్యర్థి నూ అఖిలభారత జాతీయ క్రైస్తవ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎఫ్. పి. ఘాతే శుక్రవారంనుండి నిరశనదీక్ష పూనారు.

తృతీయ ప్రపంచ క్రైస్తవ మహాసభ జరుగుతున్న భారతీయ విజ్ఞానభవనం ముందు దీక్ష ప్రారంభించగా పోలీసులు ఆయన అక్కడినుండి తొలగించారు.

జాతీయ క్రైస్తవ సంఘంలో 80 వేల సభ్యులున్నట్లు సంఘం తెలియచేసింది.

మోటారుపైర్ల ఉత్పత్తి

మద్రాస్ రబ్బర్ ఫాక్టరీకి ప్రారంభోత్సవం

మద్రాసు, నవంబరు 18: తిరువత్తియూరులో మదరాసు రబ్బరు ఫ్యాక్టరీ వారి టైర్ల ఫ్యాక్టరీ ప్రారంభోత్సవములో మద్రాసురాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధిలో మరొకఘట్టము ప్రారంభమైంది.

నిన్న సాయంత్రము పారిశ్రామిక వేత్తలు, ప్రత్యేక ఆహ్వానితుల సమక్షములో ముఖ్యమంత్రి శ్రీ కామరాజుఒక మీట నొక్కగానే మాన్సన్‌ఫీల్డు సహకారంతో మద్రాసు రబ్బరు ఫ్యాక్టరీ వారు ఏర్పాటు చేసిన కర్మాగారము నుండి తియారైన ట్రక్కు టైరు బయటకు వచ్చింది.

ప్రారంభోత్సవములో మేనేజింగ్ డైరెక్టరు శ్రీ కె. యం. మామెన్‌మాపిళ్లై అతిథులకు స్వాగతము చెప్పి కర్మాగారమును, పని జరిగే తీరును చూపించారు.

మద్రాసు రబ్బరుకంపెనీ అమెరికాలోని మాన్సన్‌ఫీల్డు టైర్ అండ్ రబ్బర్ కంపెనీ కలసి ఈ ఫ్యాక్టరీని ఏర్పాటు చేశారు. రోజుకు వెయ్యి ట్రక్కు, వెయ్యి ట్యూబులు తియారుఅయ్యే కర్మాగారమును 1962 జూన్ నాటికి అమరుస్తారు.

మాన్సన్‌ఫీల్డు టైర్ అండ్ రబ్బర్ కంపెనీ అధ్యక్షులు స్వంతిప్రతినిధి శ్రీ యం. యల్. చేయర్ కర్మాగారమునుపని చేసే విధానమును ముఖ్యమంత్రికి, అతిథులకు వివరము చేశారు. ప్రారంభోత్సవము సందర్భముగా ప్రత్యేకముగా పందిరి వేసి చక్కగా అలంకరించారు. అతిథులకు అల్పాహారవిందుకూడా జరిగింది.

మద్రాసు రబ్బరుఫ్యాక్టరీ, టైర్మాక్ శ్రీ కె. యం. చెరియన్ టైరుఫ్యాక్టరీ చరిత్రను చెప్పి శ్రీ కామరాజు దీక్షి, కృషి ఈ రాష్ట్రంలో క్రమాభివృద్ధికి, మంచి ప్రభుత్వానికి, పరిశ్రమల శీఘ్ర అభివృద్ధికి ప్రధాన కారణమని అన్నారు. మాన్సన్‌ఫీల్డు అధ్యక్షుని తీర్పు శ్రీ యం. యల్. చేయర్ శుభాకాంక్షలు అందజేశారు.

ప్రజల జీవనప్రమాణము పెంపొందుటకు పరిశ్రమలనే వృద్ధిజేయవలసి ఉందని ముఖ్యమంత్రి శ్రీ కామరాజు చెప్పారు. ఇక్కడి టైర్ ఫ్యాక్టరీ ప్రారంభించడము ముదావహమనీ, ఇది ఆర్థికాభివృద్ధికి దోహదము కొగలదని ఆశిస్తున్నామని అన్నారు. శ్రీ మామెన్ మాపిళ్లై వందనసమర్పణ చేశారు.

మద్రాసు రాష్ట్రంలో కాంగ్రెసు అభ్యర్థులు

126 నియోజక వర్గాలకు పేర్లు ఖరారు

మద్రాసు, నవంబరు 19: తమిళనాడు కాంగ్రెసు ఎన్నికలసంఘం నేడు 1962 సాధారణ ఎన్నికలకు శాసనసభ, పార్లమెంటు స్థానాలకు 126 మంది అభ్యర్థుల పేర్లను ఖరారుచేశారు. మిగిలిన స్థానాలకు అభ్యర్థుల నిర్ణయం నవంబరు 30 న జరుగుతుంది.

కేంద్ర ఎన్నికలసంఘం ఆమోదించిన తరువాత పూర్తి జాబితా ప్రకటించబడుతుందని ముఖ్యమంత్రి శ్రీ కె. కామరాజు తెలియచేశారు.

మద్రాసుగా వ్యవస్థంనుండి పార్లమెంటులో 41 మంది ప్రతినిధులలో శాసనసభలో 206 స్థానాలు వున్నాయి.

నేడు జరిగిన ఎన్నికలసంఘ సమావేశానికి ఏడుగురు సభ్యులు శ్రీయుతులు అలగేశన్, శ్రీ కామరాజు, యం. భక్తవత్సలం, సి. సుబ్రహ్మణ్యం, కక్కన్, ఎస్. అరుణాచలం, టి. టి. కృష్ణమాచారి హాజరయ్యారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రతినిధి శ్రీ తాకత్ మల్ జైన్ కూడా సమావేశంలో పాల్గొన్నారు.

శ్రీ కామరాజు కేంద్రఎన్నికలసంఘం సమావేశములో పాల్గొనుటకు గాను 21 వ తేదీన ఢిల్లీ వెడతారు.

100 స్థానాలకు కమ్యూనిస్టుల పోటీ

మధుర, నవంబరు 19: మద్రాసు రాష్ట్రంలో వంద శాసనసభ స్థానాలకు, 20 పార్లమెంటరీ స్థానాలకు పోటీ చేయాలని తమిళనాడు కమ్యూనిస్టు పార్టీ నిశ్చయించింది.

అభ్యర్థుల జాబితాను డిసెంబరు మొదటివారంలో ప్రచురించవలసిందిగా కూడా కార్యవర్గానికి సమితి ఆదేశించింది. ఆలోగా ఎన్నికల నప్పందాలు గూర్చి ఇతర పార్టీలతో రాయబారాలు కూడా పూర్తి అవుతాయి.

కాంగ్రెసును బలహీనము చేయుటకు గాను కమ్యూనిస్టుపార్టీ, స్వతంత్ర పార్టీ, ముస్లింలీగు, జనసంఘములతో తప్ప ద్రవిడ మున్నేట్రకజగములాంటి ఇతర ప్రతిపక్షాలతో ఎన్నికల నప్పందానికి కృషి చేయగలదని బెజవాడ సమావేశానంతరము కమ్యూనిస్టుపార్టీ తమిళనాడు సమితి ప్రకటించింది.

"వచ్చే ఎన్నికల్లో కాంగ్రెసును ఓడించేనిమిత్తము సిద్ధాంతాలలో లేడావున్నప్పటికీ, ద్రవిడ మున్నేట్ర కజగం, కమ్యూనిస్టుపార్టీలు కలిసి పని చేయడం అవసరం" అని ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్ గుప్తా చెప్పారు.

ఈ సభలో నే శ్రీ ఇ. యం. ఎస్. నంబూద్రిపాడ్ కాంగ్రెసును ఓడించడం అవసరం అన్నారు.

అంతకుముందు అయిదు వేలమంది కమ్యూనిస్టులు శ్రీ భూపేష్ గుప్తా, శ్రీ నంబూద్రిపాడ్ల నాయకత్వమున పట్టణంలో ప్రధాన వీధుల్లో ఊరేగారు.

శ్రీశైల జీర్ణోద్ధరణ నిధి

శ్రీశైలం జగద్విఖ్యాతమైన దివ్యక్షేత్రం ఈ పుణ్యక్షేత్రం భక్తకోటికి ఇంకా బాగా అందుబాటులోకి రావాలన్నా, భక్తులు తదితరులు ఏటికి ఏడాదీ దీన్ని సందర్శించేభాగ్యం కావాలన్నా ఈ మహాక్షేత్రంలో అనేక సౌకర్యాలు, వసతులు ఏర్పడవలసిన అవసర. ఎంతైనా వున్నది. కనీసం 12 ఎకరాలూ వాయిలైనా వుంటేనే గాని ఈ పని నేరవేరదని భావించి ప్రభుత్వం ప్రత్యేక సంఘ నియామకం ద్వారా శ్రీశైల మల్లికార్జున స్వామి పునరుద్ధరణ కార్యక్రమాలపానికి ఉద్యమించింది. పరమపవిత్రమైన ఈ మహాక్షేత్ర జీర్ణోద్ధరణకై జరుగుతున్నవిధి సేకరణ కమిటీని వితరణశీలురైన పిన్నలు. పెద్దలు, భక్తులు, సంస్థలు, యథాశక్తి విరాళాలు ఇచ్చి, జయప్రదం చేయవలసిందని "ఆంధ్రపత్రిక" విజ్ఞప్తి చేస్తున్నది.

విరాళాలు పంపేవారు నెం, 7 తంబుచెట్టివీధి అడ్రసుకు పంపాలి

నేటి విరాళాలు

మద్రాసు, నవంబరు 20: శ్రీశైల భ్రమరాంబామల్లికార్జునస్వామి పునరుద్ధరణనిధికి నేడు ఆంధ్రపత్రిక కార్యాలయానికి చేరిన విరాళాలు:

డా॥ సి. మల్లిఖార్జునరావు పట్టాభిపురం-గుంటూరు	5-00
ముద్దశెట్టి కోటయ్య, క్యాంప్ ప్రసాద్ టాకీస్, ఒంగోల్	5-00
బి. కె. వెంకోబరావు, టీచర్ కోలగి	2-00
చేతిగాలసుబ్బరాయప్పశెట్టి జనరల్ మర్చంట్, పులుగర కోట	2-00
నందివెలుగు ఆదిశేషయ్య కల్లభపురం	1-16
గాదంశెట్టి ఆదిలక్ష్మి (దొంతులరావు భార్య), కైకలూరు	1-00
ఎం. వెంకటేశు, ఇ. డి. డి. ఎ. జి. అనంతిపురం	1-00
నేడు మనియార్డర్లద్వారా అందిన మొత్తం.	94—50
(వివరాలు రేపు ప్రకటించబడును)	
నేటి మొత్తం	111-66
పాత మొత్తం	75,731-33
వెరసి	75,842-99

మొన్నటి విరాళాలు

మొన్న 18 వ తేదీ మనియార్డర్ల ద్వారా అందినది 47-74లకు వివరాలు:

కొప్పెల్ల వెంకట వరసింహరాజు, గుంపగడెప	5-00
కె. మోహన్‌రావు, మచిలీపట్నం	5-00
దట్టాడ వెంకటరాజు, పోలవానిపల్లి	5-05
బండా సూర్యనారాయణ, బి. శ్యామలాంబ(కలసి), అట్టపాక	5-00
సూర్యనారాయణ, టీచర్, మాకవాగుపాళెం	2-00
సిన్నమరాజు వెంకటరాజు, గుంపగడెప	1-00
ఏలూరుపాడు పరిషద్ హైస్కూలు 4 వ ఫారం విద్యార్థులు	4-50
5 వ ఫారం విద్యార్థులు	4-00
6 వ ఫారం విద్యార్థులు	4-19
మంతెన జగన్నాథరాజు, జి. నరసింహం(కలసి)	2-00
జి. రంగరాజు	1-00
భమిడిపాటి సీతారామయ్య	1-00
ఎం. భద్రరావు, భీమవరం	2-00
ఎం. శ్రీ రామ్మ, లలితానిలయం, పామిడి	1-00
పాళెం కోటిరెడ్డి, పసర్లపాడు	1-00
దాగిపర్తి చిన్నకోటి లింగంకెట్టి, దడ్డవారపాడు	1-00
నాగండ్ల నాగలింగం ,,	1-00
నాగండ్ల కోటయ్య ,,	1-00
గుడ్లలి రంగనాయకమ్మ ,,	1-00

ఎన్నికలలో తగినన్ని స్థానాలు

అల్పసంఖ్యాకవర్గాల సమాఖ్య అభ్యర్థన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 19: లోక్ సభ శాసనసభల్లో తమకు తగినన్ని స్థానాలు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ అల్పసంఖ్యాకవర్గాల సమాఖ్య మహాసభలో నిన్న పలువురు సభ్యులు కోరారు. సమావేశానికి డా. ఎస్. పి. రాజు అధ్యక్షత వహించారు. శ్రీ సి. హెచ్. కె. సోమయ్య మహాసభను ప్రారంభోత్సవం జరిపారు. సమాఖ్య ఉపాధ్యక్షుడు శ్రీ హెచ్. డి. బాలి వాలా ప్రతినిధులకు స్వాగతం చెబుతూ సమాఖ్య కార్యకలాపాలను సమీక్షించారు. పిదప పలువురు సభ్యులు ప్రసంగించారు.

దేశాభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనే అంశాలాన్ని అల్పసంఖ్యాకవర్గాలకుకూడా కలుగజేయడానికి లోక్ సభ శాసనసభల్లో వారికి తగినన్ని స్థానాలు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు చేశారు. ఈ సందర్భంలో ప్రధాన మంత్రిని కలుసుకొనడానికి శ్రీసోమయ్య నాయకత్వాన ఒక ప్రతినిధివర్గాన్ని నియమించారు.

స్మాల్‌కాసెస్‌కోర్టు, మద్రాసు

దావా నెం. 5496/1961

వాది: ఎం. పెరుమాల్ చెట్టి & కో

ప్రతివాది: సయద్ అబ్దుల్ సలాం, నెల్లూరు.

గు. 246-35 స. పై. వసూలు చేయుటకై రెండవజడ్జి స్మాల్ కాసెస్ కోర్టు మద్రాసువారి ఎదుట 4-12-61 న నేడీన చివరివాయిదా వేయబడియున్నది. ప్రతివాది హాజరుకానిచో ఎక్స్‌పార్టీగా తీర్మానింపబడును.

వి. వెంకటశేషయ్య, వాది వకీలు.

మనోల్లాసము కలిగించే వల్లదస మిచ్చు

బెంగాల్ కెమికల్ గోల్డన్ ఆమ్లా హెయిర్ ఆయిల్

దీనిశ్రేష్టత, సువాసనసాటిలేనివి. ఉత్తమ గాలెంట్రుకలకు పెంచుటకిది ఉత్తమమైనది.

నేటినుండే ప్రారంభించండి. పెద్దపాపు లన్నింటిలో లభించును.

బెంగాల్ కెమికల్

కలకత్తా: బొంబాయి: కాన్పూరు. మద్రాసు రాష్ట్రమునకు డిస్ట్రిబ్యూటర్లు: మెసర్సు: ఆర్. ఎల్. గాంధర్ & కంపెనీ 59, బందరువీధి మద్రాసు.

ఆంధ్రరాష్ట్రానికి డిస్ట్రిబ్యూటర్లు: మెసర్సు సత్యనారాయణ ఫార్మసీ, కుమ్మరివీధి, విజయవాడ. & విజయనగరం.

ది సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లి॥

(స్థాపితము: డిసెంబరు 1911)

ఇండియన్ జాయింట్ స్టాక్ బ్యాంకులలోకెల్ల పెద్దది

హెడ్ ఆఫీసు: మహాత్మాగాంధీ రోడ్, ఫోర్, బొంబాయి-1.

	రు.
అనుమతించిన మూలధనము	6,30,00,000
వసూలైన ధనము	5,77,50,000
చెల్లించిన ధనము	3,15,00,000
రిజర్వునిధి, ఇతర రిజర్వులు	4,15,79,722
31-12-1960 నాటికి డిపాజిట్లు	2,00,07,37,976

డైరెక్టర్లు:

శ్రీ సర్ హోమి మోడి కే. బి. ఇ (ఛేర్మెన్)
శ్రీ కువర్‌జి హార్మస్‌జీ భాభా (వైస్ ఛేర్మెన్)
శ్రీ ధరంపే మూల్‌రాజ్ ఖటావ్
శ్రీ సి. పి. వాడియా, శ్రీ చిమన్‌లాల్ బాపాలాల్ పరేఖ్
సర్ జంషెట్‌జీ జీజీభాయ్ (బారెనెట్)
శ్రీ జయ్‌కృష్ణ హరివల్లభదాస్
శ్రీ షియవాక్స్ సోరాబ్జీ ఖంబట.
శ్రీ నాసీ అర్దేషిర్ వకీల్‌వాలా
శ్రీ నిత్యానంద్ మంగేష్ వాగ్లే

ఆకర్షణీయమైన రేట్లలో ఫిక్సెడ్ డిపాజిట్లు ఒకటి నుండి అయిదు యేండ్ల వరకు అంగీకరింపబడును. వివరములు మా ఆఫీసులో దేనినుండియైన పొందవచ్చును.

ఇండియా, పాకిస్తాన్, బర్మాలలోని ప్రధాన వ్యాపార కేంద్రము లన్నింటిలో బ్రాంచీలు, పే ఆఫీసులు గలవు.

లండన్ బ్రాంచి: 159, ఫెంచర్‌చర్చ్ స్ట్రీట్, లండన్, ఇ. సి. 3.

న్యూయార్కు ఏజెంటు: మర్చంట్స్ గారంటీ ట్రస్టు కంపెనీ, న్యూయార్క్, చేస్ నేషనల్ బ్యాంకు.

ఎస్. కె. కరంజియా, జనరల్ మేనేజరు

SISTAS-CB-14

'నెయి క్షేత్ర నిర్వాహకులకన్నా, బోల్షివిక్ అధికార్లే నయం'

కృశ్చేవ్ వెల్లడి: సోవియట్ రష్యాలో ప్రతిపంట పడిపోయినందుకు ఆగ్రహం

మాస్కో, నవం 19: సోవియట్ సమాఖ్యలోని మధ్యాసియా ప్రాంతాలలో క్రొత్తగా సాగులోకి తేచ్చిన ప్రతిపండే భూములలో పంట బాగా పడిపోయిందని రష్యా ప్రధాని శ్రీ కృశ్చేవ్ గత గురువారంనాడు చెల్లడించారు.

రష్యా వ్యవసాయ సమస్యలు అదుపు పెటు బడిద్వారా పరిష్కృతి మార్గాలనే వాదనలను ఆయన ఖండించారు. కేవలం పెట్టుబడివల్లనే ఏమీ సాధించలేమనీ, ముఖ్యమైన పెట్టుబడి మానవశక్తి అనీ ఆయన అన్నారు.

ప్రతిపంట విపరీతంగా పడిపోవటానికి కారణం వ్యవసాయక్షేత్రాల మేనేజర్లకు క్రొత్తభూమిని సాగులోకి తేవటంలో ముందుగా తగుశిక్షణ లేకపోవటమేనని ఆయన అన్నారు.

బోల్షివిక్కుల కాలంలోని వ్యవసాయక్షేత్రాల అధికారులు (అందులో కృశ్చేవ్ కూడ ఒకరు) ప్రస్తుత వ్యవసాయక్షేత్ర నిర్వాహకులకన్నా చాల మెరుగని ఆయన అన్నారు.

ఆజర్ బెయిజాన్ (1955 నుండీ ఈ సోవియట్ లో ప్రతిపంట పూర్తిగా దెబ్బతింది) పార్టీ నాయకుడు వదిరీ అఖుండోవ్ బోల్షివిక్‌లలోని ఉత్సాహాన్ని గ్రహించి ఉత్తేజితుడైతే నుంచిదని శ్రీ కృశ్చేవ్ అన్నారు.

సోవియట్ సమాఖ్యలోని మధ్యాసియా ప్రాంతంలో ప్రతిపండించే విస్తృతి క్షేత్రాలను అభివృద్ధి చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.

మద్రాస్ మేయర్ ఎన్నిక

మద్రాస్, నవంబరు 19: 1961-62వ మేయర్ను, డిప్యూటీ మేయర్ను ఎన్నుకొనుటకు గాను నగరపాలక సంఘం నవంబరు 28 వ సమావేశమవుతుంది. సాంప్రదాయాన్నిబట్టి ఈ పారి పంతు హరిజన సభ్యులది. కౌన్సిలులో మొత్తము 11 మంది హరిజన సభ్యులు వున్నారు. ఇందులో 7 గురు డి. యం. కె. పార్టీకి చెందినవారు వున్నారు. ఇంతవరకు మేయరు పదవికి పోటీ చేయుటకు మునిసిపల్ జిల్లా ఛేర్ ప్రంటు సభ్యుడు శ్రీ ఎస్. ఎ. డి. పేలుకుఅనుమతి ఇచ్చారు.

50 వేల విలువచేసే బంగారుకడ్డీల స్వాధీనం

మధుర, నవంబరు 19:— నేడు కస్టమ్స్ అధికారులు, యిక్కడి "సౌత్ మీరాట్" విధిమీద

గంటల పంచాంగం

శ్రీ ప్లవనామ సం॥ కార్తీక శు॥ చతుర్థశి 1961 సం॥ నవంబరు 21 మంగళవారం మం॥ చతుర్థశి సా. 4-36; భరణి రా. 9-57; వర్జ్యం ఉ. 8-9 ల 9-41 కు.

శు॥ పూర్ణిమ. నవంబరు 22 బుధవారం బు॥ పూర్ణిమ వ. 8-14; కృత్తిక రా. 9-21; వర్జ్యం రా. 9-39 ల 11-18 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొనరించిన పరవర యప్రియము తన మనంబున కగు దా పొరుటకు నవి సేయకునికి పరాయణము పరమదర్మపథముల శెల్లన్.

(మహాభారతము)

శ్రీ ప్లవనామ సం॥ కార్తీక శు॥ చతుర్థశి మంగళవారం

వరదల నిరోధం

దేశంలో నదులకు వచ్చే వరదలనుంచి నదీతీర ప్రాంతాలను సంరక్షించడానికి, అసలు వరదలను నిరోధించడానికి ఖచ్చితమైన ప్రయత్నం 1954 నుంచి ప్రారంభమైంది. అంతకు ముందు ఈ విషయాన్ని గూర్చి ప్రణాళికాకారచయితలు కూడా అంతగా పట్టించుకోలేదు. అయితే, ఒకటవ ప్రణాళికా కాలంనుంచి రెండవ ప్రణాళికా కాలం అంతటా అమలు జరిగిన వరదనిరోధక కార్యక్రమాలు పెద్దగా చెప్పుకోతగినవిగా వున్నాయా అంటే అది ఏమీ కన్పించదు.

ఈవిషయాన్ని గూర్చి కేంద్ర జల విద్యుత్ మండలి వెనక 3 వ [illegible] సమావేశంలో మాట్లాడుతూ పరాంబకుళం ప్రాజెక్టు చీఫ్ ఇంజినీర్ శ్రీ ఆనందరావు ఏమి చెప్పారో చూస్తే, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే గాక ప్రణాళికా సంఘంకూడా ఎంత ప్రాలుమాలిక వహించి పనిచేస్తున్నారో వ్యక్తం అవుతుంది. శ్రీ ఆనందరావు ఈ సందర్భంలో రెండు విషయాలను తేటతెల్లం చేశారు. (1) ప్రథమ ద్వితీయ ప్రణాళికలలో ఈ వరద నివారణకోసం ఖర్చు పెట్టిన మొత్తం అతి అల్పం. అది ఎందుకూ చాలనివిధంగా ఉంటూ వచ్చింది. (2) దేశంలో పెద్దపెద్ద రిజర్వాయర్లు 250 దాకా వున్నా అవి వరదలను నిరోధించడానికి ఎంతమాత్రము పనికివచ్చేవిగా లేవు. ఇట్లా రెండు విధాలుగాను వరదనిరోధక కార్యక్రమం కుంటుపడినందువల్ల తిరిగి ఆ విషయాన్ని గూర్చి క్రొత్త ఆలోచన చేయవలసినంతపని అవుతున్నది.

కేంద్రమంత్రి శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం కూడా ఈ అవసరం ఏర్పడినట్లు కేంద్ర వరదనిరోధక సంఘం సమావేశంలో ఆమోదించారు. అంటే గాక ప్రస్తుతం అనుసరిస్తున్న విధానం సమర్థంగా లేదనకూడా ఆయన పేర్కొన్నారు. ఈ దోషంలో అధికభాగాన్ని రాష్ట్రాలు తమ నెత్తిన వేసుకోవలసివుంటుంది. ఎందుచేతనంటే, వరద నిరోధక పథకాలను తయారుచేయించి అనుమతి కోసము, సంజూరు కోసము కేంద్రానికి పంపించవలసివుంటుంది. అట్లా చేయకపోవడం వల్ల, తయారుచేసిన పథకాలు సరిగ్గా లేనందువల్ల ఈ కార్యక్రమం దెబ్బతింటున్నది.

ఇక్కడ ఒక్క రాష్ట్రాలను మాత్రమే అని లాభంలేదు. ఆంధ్రప్రదేశ్ సంగతి ఆలోచిస్తే, కేంద్రం వరదలనిరోధానికి ఈ రాష్ట్రానికి మంజూరుఅయిన కార్యక్రమాలకుకూడా సరిగ్గా డబ్బు ఈయని సందర్భాలు వున్నాయి. అంతేగాక వేసిన పథకాలను పరిశీలించడంలో ఆలస్యం, మంజూరు చేయడంలో అంతకన్నా ఆలస్యం జరగడం కూడా వుంది. అనగా, ఈ కార్యక్రమాల విషయంలో రాష్ట్రాలు సరిగ్గా వ్యవహరించడం లేదంటే, కేంద్రంకూడ సరిగా వ్యవహరిస్తున్నదనడానికి ఎక్కడా వీలు కన్పించడంలేదు.

ఇప్పుడు దేశంలో బహు రాష్ట్రాలలో నదులు పొంగి, అపారమైన నష్టాన్ని కల్గించి ఉన్నందువల్ల, కేంద్రం ఈ విషయమై క్రొత్త ఆలోచనలకు దిగుతున్నది. ఈ ఆలోచనల ప్రకారం ప్రాంతీయ సమావేశాలను జరపడం, వాటి సిఫార్సులను అనుసరించి కార్యక్రమాలను నిర్ణయించుకొనడం జరుగుతుందని కేంద్రమంత్రి అంటున్నారు. ఈ పని ఎంత త్వరగా జరిగితే అంత మంచిది. ఇక ఈ లోపల ఈ వరద నిరోధానికి సంబంధించిన చిల్లర కార్యక్రమాలనైనా సుష్ఠుగా అమలు జరిపితే, ప్రభుత్వంలో కొంత శ్రద్ధ ఏర్పడినట్లు అర్థంఅవుతుంది. నదులకు కరకట్టలు పోయడం, ఈకట్టలుకొన్నికొన్ని చోట్ల సరిగ్గా పోయకపోవడం చేత వరద నిరోధింపబడకపోగా అధికం అయిన సందర్భాలుకూడా వున్నాయి నదుల గర్భాలలో పూడిక తీయించడం మొదలైన కార్యక్రమాలను శ్రద్ధ పెట్టి అమలు జరిపించవలసి వుంటుంది.

ఆంగ్ల భాషకు ద్వితీయస్థానం

ఆల్డస్ హక్స్‌లీ సలహా

మద్రాస్, నవంబర్ 19: "ప్రతి దేశానికి రెండవభాష ఒకటి కావాలి. రెండవభాషగా భారతదేశానికు ఇంగ్లీషు అక్కడా ఉపయోగిస్తుంది. ఇంగ్లండులో లాటిన్ నుంచి, ఫ్రెంచినిగాని రెండవ భాషగా నేర్చుకుంటూ వుంటారు" అని శ్రీ ఆల్డస్ హక్స్‌లీ అన్నారు.

శ్రీ హక్స్‌లీ ఇవాళ ఉదయంఫిల్మీ నుండి ఇక్కడికి వచ్చారు. విమానాశ్రయంలో పత్రికాప్రతినిధులతో మాటాడుతూ అమెరికా, ఇండియా, ఆస్ట్రేలియా, స్విట్జర్లాండ్‌లతో సహా వివిధ దేశాలలో అనేకమంది ప్రజలు ఇంగ్లీషు మాట్లాడతారని, అర్థము చేసుకోగలరని అన్నారు.

"వివిధభాషలకు, ఇతర ప్రపంచంతో వుత్తర ప్రత్యుత్తరాలకు ఇంగ్లీషు అనుసంధానభాషగా వుండతేనును. కామన్ వెలు జబాలలోని పాఠశాలల్లో ఇంగ్లీషును వాడవచ్చిని, బయటి ప్రపంచములో అనేకమందికి అర్థము అయ్యే భాషను అవలంబించడము చాలా మంచిది. 'ఎస్పరాంతో'ను ప్రపంచ సమిష్టిభాషగా చేయవచ్చని చెప్పవచ్చును. గాని అందులో ఆచరణలో అనేక చిక్కులు రాగలవు. దానికి సాహిత్యములు లేవు. ఇప్పుడున్న భాషలలో నొకదానిని అవలంబించడము వుత్తమము." అని శ్రీ హక్స్‌లీ అన్నారు.

ఈ తిమ్మగ్రంథాలను పారతీయ భాషలోకి అనువదించడమే పెద్ద సమస్య అనీ, అందుకు సాహిత్య అకాడమీ నాయకశక్తులు కృషి చేస్తున్నదనీ శ్రీ హక్స్‌లీ చెప్పారు. భాషాభేదమానువలన అవసరమైన అవరోధాలు, ఆటంకాలు కలుగుతున్నాయన్నారు.

"గ్రంథరచనలో నవల చాలామంచిది. భావప్రకటనకు ఇందులో అపరిమితమైన అవకాశముంటుంది. పేదాంతమును కథలు, గాథలుగా చెపితే సులభముగా అర్థమవుతుంది. లేకపోతే అంతా అయోమయంగా వుంటుంది. ఉపదేశముగా గాని, శాస్త్రముగాగాని వుంటే నవలను ఎవరూ చదవరు. అని శ్రీ హక్స్‌లీ అన్నారు.

విమానాశ్రయంలో శ్రీ కె. కృష్ణమూర్తి హక్స్‌లీకి స్వాగతముచెప్పి వారిని అడయార్‌లోని తిమగృహం 'వసంతకు' తీసుకొనివెళ్లారు.

మరొక బెల్‌గ్రేడ్ సభ

ప్రసక్తిరాలేదని నెహ్రూ

న్యూఢిల్లీ, నవంబరు 20: మరో బెల్‌గ్రేడ్ సమావేశం జరిపే విషయమై నాసర్, టిటోలతో నిన్న కైరోలో చర్చించారా? అని శ్రీ కె. టి. కె. తంగమణి నేడు లోక్‌సభలో ప్రశ్నించగా, ప్రధాని శ్రీ నెహ్రూ లేదని జవాబిచ్చారు. అసలు ఈ ప్రసక్తే రాలేదన్నారు.

శ్రీ సున్నీలాల్ ప్రశ్నకు లిఖితపూర్వకంగా సమాధానమిస్తూ జులై 15-అక్టోబరు 31 మధ్య కాశ్మీరులో పాక్ విజయంగా అక్రమంగా ప్రవేశించిన సంఘటనలు 27, విధ్వంసకర దర్యలు జరిపిన సందర్భాలు 21, కలవని తెలియజేశారు.

లఘుపరిశ్రమల సమాఖ్య

టి. జి. వి. నాయుడు కన్వీనరుగా రాష్ట్రాలకి సంఘం ఏర్పాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 19: లఘుపరిశ్రమల నిర్వాహకుల ఇబ్బందులను ప్రభుత్వాయి దృష్టికి తెచ్చుటకు, ఇతర విధములుగా వాని అభివృద్ధికి తోడ్పడుటకుగాను నిన్న వాణిజ్య పరిశ్రమలశాఖ కార్యదర్శి శ్రీ ఐ. జి. నాయుడు ఏర్పాటుచేసిన సమావేశములో ఆంధ్రప్రదేశ్ లఘుపరిశ్రమల సంఘాల సమాఖ్యను ఏర్పాటు చేయవలచారు.

సమావేశానికి వరంగల్లు, పటాన్‌చెరు, బిళాఖపట్నం తదితర ప్రాంతాలనుండి లఘుపరిశ్రమల నిర్వాహకులు వచ్చారు.

1952 జనవరి ఆఖరు లోగా సమాఖ్యను ప్రారంభించుటకు అవసరమైన చర్యలు తీసుకొనే నిమిత్తము శ్రీ టి. జి. వి. నాయుడు సమావేశకర్తగా ఒక తాత్కాలిక సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమాఖ్యకు లఘుపరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రారంభోత్సవము జరుపుతారు.

ప్రారంభములో శ్రీ ఐ. జె. నాయుడు సమాఖ్య లక్ష్యాలను, ఉద్దేశ్యాలను వివరించారు.

తిమ్మాపురుల కోదండరామయ్య కు పీఠాలు

మద్రాసు, నవంబరు 20: తిరుపతి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయమునకు అధ్యాపకులుగా పనిచేస్తున్న సందర్భమున ఇటీవల పరిత్యాగరాయ కళాశాల విద్యార్థులు పీఠాలు చెప్పారు. అల్పాహారము అనంతరము ఉడ్‌లాండ్స్ హోటల్లో జరిగిన సభకు శ్రీ జొన్నలగడ్డ నరసింహారావుగారు అధ్యక్షత వహించారు.

సాంకేతిక విద్యతోపాటు విద్యార్థులు సాహిత్యధ్యయనము కూడా చేయడం అవసరమని చెప్పి త్యాగరాయ కళాశాల తెలుగుశాఖ అధిపతి అయిన శ్రీ బిల్లూభావనారాయణ, ఈ పనిని సక్రమపదిని సంతరించిన శ్రీ ఆర్. రాజగోపాల్‌ను అభినందించారు.

సన్మానమునకు కృతజ్ఞతలు తెలుపుతూ క్రమశిక్షణ, విధేయత ఈ వరములకోసమని విద్యార్థులకు హితవు ఒసగారు. శ్రీ భావనారాయణగారు కోదండరామయ్యగారికి పుష్పాలంకరణలు తెలిపారు. శ్రీ సి. ఎస్. మోహన్ రావు వందన సమర్పణ చేశారు.

ఇంటిలో దూరిన చిరుతపులి వధ

తెల్లి కొండ, నవంబరు 20: కొనూరు కు 15 మైళ్ళ దూరంలోని తోటపరంబద్ద బజారు సమీపంలోని ఒక ఇంట్లో మంచంపై పడుకొని విశ్రాంతి తీసుకుంటున్న పెద్ద చిరుతపులిని నిన్న చంపివేశారు.

వుదయం నుండీ ఆ చిరుతపులి ఆ ప్రాంతంలో స్వేచ్ఛగా తిరుగుతూ ఆ ఇంటి గృహిణి తిలకపుతీసి ఇవతలకు గాగానే ఆమెను గాయపరిచింది. ఆమె కేకలు పెట్టగా ఇరుగు పొరుగువారు రావటంతో చిరుతపులి పారిపోయింది. ఆమెను కొనూర్ ఆస్పత్రిలో చేర్పించి గృహయజమాని మధ్యాహ్నానికి ఇంటికి చేరగానే చిరుతపులి గదిలో నుండడమూ విశ్రాంతి తీసుకుంటూ కన్పించింది. కొంతమంది షికారీలు వచ్చి కిటికీ కుండా తుపాకీ పేల్చి చిరుతపులిని చంపివేశారు.

ఆల్బేనియా సమస్య:

రష్యా చైనాల రగడ

సోవియట్ 22-వ కమ్యూనిస్టువార్షికోత్సవ సమావేశంలో శ్రీ క్రుష్చెవ్ ఆల్బేనియా నులను నిశితంగా ఖండించడమూ, శ్రీ చౌ-ఎన్-లై వారి పక్షాన పల్కడంతిద్వారా ఇద్దరుమధ్యా వాగ్యుద్ధం జరగడం పరిశీలకులను ఆశ్చర్యపరిచేయి. ఈ వ్యాసకర్త ఈ పరిణామాన్ని మరింత లోతుగా పరిశీలించి వివరిస్తున్నారిక్కడ. ఆల్బేనియా విషయంలో ప్రతిపక్షాలు రాష్ట్రం ఒక్కటేగాక అంతర్జాతీయంగా ఇరువర్గాలుమధ్య అభిప్రాయ భేదాలున్నాయని గమనించాలి. ఆల్బేనియాను అంగుళం అంగుళం రక్షించే మన్నట్లు మేమే అని అయన ఉద్దేశం. శ్రీ మార్ పార్టోన్ చైనా క్వార్టర్లీ సంబంధపడుతు. ఆ వ్యవహారాలలో చిట్టా.]

ఆల్బేనియా, తన ప్రతినిధివర్గాన్ని మాస్కోకు కాంగ్రెసుకు పంపినా క్రుష్చెవ్ నారిని ఖండించరబ్బుకున్నాడో లేదో, మాస్కో కాంగ్రెసును బాయ్‌కాట్ చేయడంలో ఆయన అందుకు పూనుకున్నాడో చెప్పడం కష్టం. ఏమైనా క్రుష్చెవ్ అల్బేనియానుని ఎదుర్కొన దలుచుకున్నాడు. అందుకనే "స్టాలిన్ రోజుల్లోని విధానాలే నారు యింకా ఉపయోగిస్తున్నారని" ఆయన నిందించాడు. కాని, అటు వక్రంగా చౌ ఎన్‌లై కూడా ఆల్బేనియనుల పట్ల మౌనం కూడదనుకున్నాడు. బహుశా అతను మాత్రం కాస్త రాజకీయ చాతుర్యం ప్రకటించి "ఇరా రష్యకొక్కే పార్టీ శిక్షలను దుయ్యబట్టడం అనుచితం" అంటూ తగాదాకి ఉద్యమించాడు. "ఇరాంటి బహిరంగ రగడలు, పొరొత్యం కెంతో లాభం కూడాను" అన్నాడు. అంతేకాదు, తెరవెనుక మంతనాలకు రాజీకీలు పిలుగా క్రుష్చెవ్‌ను సూటిగా నిందించడం మాని, కేవలం యీ విషయాన్నే వ్యతిరేకించి, పూరుకున్నాడు కూడా. తద్వారా అతను కమ్యూనిస్టుల అనైక్యతను రచ్చపాలు కాకుండా కాపాడేడు.

కాని దడగే

జతేనేం? లాభంతేకపోయింది. క్రుష్చెవ్ అనుయాయులు ఆల్బేనియాను వరుసగా దుయ్యబట్టారు. అందుకు ప్రతిగా ఆల్బేనియా కూడా చైనా అండ చూసుకుని, క్రుష్చెవ్‌ను ఖండించేసింది.

ఇక చౌ ఎన్ లై అత్యవసరంగా అన్నట్లు, ఆకస్మాత్తుగా పెకింగ్ వెళ్లిపోయాడు. రష్యా రేడియో "ఆయన పెకింగ్‌కో చైనా జాతీయ పార్లమెంటు సమావేశానికి వెళ్లా"డని ప్రకటించింది. కాని "కాంగ్రెసు" సమావేశం ఎంతకాలం సాగుతుందో తెల్పిన, పెకింగ్ పార్లమెంటు, తన సమావేశాన్ని వాయిదా వేసుకోలేక పోయిందా? అన్నదే ప్రశ్న.

అందుకనే చౌ ఎన్ లై నిష్క్రమించడం కేవలం నిరసన మాత్రమే అయ్యుండొచ్చును. అదీగాక ఆయన స్టేజ్, పోలిట్ బ్యూరో సభ్యుడు అయిన "పి ఎంగ్ హెచ్" నియమించడంతో సరిపెట్టుకోక్కేనా పత్రికలు పేర్కొన్నారు. వాస్తవానికి యీ యన అవసరం కూడా చైనా పార్లమెంటు సమావేశంలో లేకపోలేదు. (కాని ఆయన వెళ్లలేదు.).

లోలైన అభిప్రాయభేదాలు

ఏదో యిది యింకా ముదరకపోయినా, ఆల్బేనియా రగడ మాత్రం గట్టి అభిప్రాయ భేదాలకు ఒక సూచన అని ఎత్తుకోవాల్సిందే. ఇటీవలి రష్యనుల విధానంపట్ల చైనా లన కుడుములను చూపినా, శాంతంగా అది ఉండగల సూచనలేం లేవు. "బర్లిన్ సంధి" విషయంలో క్రుష్చెవ్ తగ్గడం, విన్‌బజాటు, వాషింగ్టన్‌లో ఎంతటి హర్ష సంతోషాలను యిచ్చేయా? అన్నది వేరేమాట కాని ఆ విషయం మాత్రం చైనా అనుమానాన్ని రేకెత్తించింది.

అందుకనే చౌ ఎన్ లై కమ్యూనిస్టు "కాంగ్రెసు" కు రెండేసి ఎన్ని కొంటె ప్రశ్నలు చెబుతూన్న నమ్మకూడదు అని చెప్పడంలో అత్యుత్సాహపడేసి లేదు.

మరొక గమనించదగ్గ విషయం ఏమంటే చౌ ఎన్‌లైని సంధానకర్తగా పంపినా అతనితో పాటు, అతనికి అందదందలుగా మరి యిద్దరు పోలిట్‌బ్యూరో సభ్యులు కూడా వచ్చారు. యీ యిద్దరూ పోయిన ఏడాది తగాదాలో చైనా ప్రతినిధులు కూడా. అంటే ఆ యిద్దరి "ఓటికి" క్రుష్చెవ్ గనక అమెరికాతో చేతులు (1959 లో మర్చే) కలిపి ప్రయత్నాలను పునరుద్ధరించదలచుకుంటే అందుకు చైనా వ్యతిరేకిస్తుంది సుమా! అని హెచ్చరిక అన్న మాట.

సోవియట్ రష్యా 22 వ కమ్యూనిస్టు పార్టీ కాంగ్రెసు సమావేశం అక్టోబరు 17 వ తారీఖునుంచి చివరకు చైనా—రష్యాల మధ్య సన్నిబంధాలే, ఉన్నట్లు కొంచెం సూచన లుండేవి. కాని శ్రీ క్రుష్చెవ్ ఎదూ-వేశంలో ఆల్బేనియనును "స్టాలినిజం" అవలంభిస్తున్నాడని ఖండించడంతోనూ, దానిని "ఇంటిగుట్టు రచ్చకు అన్నట్లు రష్యా లల్బేనియా వ్యవహారాలను బట్టబయలు చేయడం తగదు"ని శ్రీ చౌ ఎన్ లై శ్రీ క్రుష్చెవ్‌ను ఎదుర్కొనడంతోను కమ్యూనిస్టు ప్రపంచంలోని శక్తివంతమైన రెండు వర్గాల మధ్య అభిప్రాయభేదం స్థిరపడినట్లే అయింది.

అసలు దీని అర్థం చేసుకుంటికి మనం కొంచెం వెనుకటి సంగతులు గమనించాలి. చైనావారు అప్పుడు శ్రీ క్రుష్చెవ్‌ను అమెరికాతో లాత్కాలికమైన రాజీ పడవద్దని అభ్యర్థించారు. క్రుష్చెవ్ అమెరికా వెళ్లడం, కేవలం ఐరాస సమావేశంలో ఐసెన్‌హోవర్‌ను కాస్త నడుపాయాలను కల్పించమని కోరడానికి మంచి చేసుకోవేందుకే నన్నట్లు వారు భావించారు. పైగా అవిధంగా ఆయన చేయటం కమ్యూనిస్టులను ముఖ్యంగా చైనా వారిని అన్యాయం చేయడమే నన్నుకున్నారు కూడా.

ఈ విషయంలో మొదట యిరువర్గాల (చైనా—రష్యా) పత్రికలలోను రగడ సాగింది. అనక మాస్కోలో గత నవంబరులో 81 కమ్యూనిస్టు పార్టీలు సమావేశం అక్టోబరు 17 వ తారీఖునుంచివరకూ చైనా—రష్యాల మధ్య సన్నిబంధాలే, ఉన్నట్లు కొంచెం సూచన లుండేవి. కాని శ్రీ క్రుష్చెవ్ ఎదూ-వేశంలో ఆల్బేనియనును "స్టాలినిజం" అవలంభిస్తున్నాడని ఖండించడంతోనూ, దానిని "ఇంటిగుట్టు రచ్చకు అన్నట్లు రష్యా లల్బేనియా వ్యవహారాలను బట్టబయలు చేయడం తగదు"ని శ్రీ చౌ ఎన్ లై శ్రీ క్రుష్చెవ్‌ను ఎదుర్కొనడంతోను కమ్యూనిస్టు ప్రపంచంలోని శక్తివంతమైన రెండు వర్గాల మధ్య అభిప్రాయభేదం స్థిరపడినట్లే అయింది.

అసలు దీని అర్థం చేసుకుంటికి మనం కొంచెం వెనుకటి సంగతులు గమనించాలి. చైనావారు అప్పుడు శ్రీ క్రుష్చెవ్‌ను అమెరికాతో లాత్కాలికమైన "రాజీ పడవద్దని అభ్యర్థించారు. క్రుష్చెవ్ అమెరికా వెళ్లడం, కేవలం ఐరాస సమావేశంలో ఐసెన్‌హోవర్‌ను కాస్త నడుపాయాలను కల్పించమని కోరడానికి మంచి చేసుకోవేందుకే నన్నట్లు వారు భావించారు. పైగా అవిధంగా ఆయన చేయటం కమ్యూనిస్టులను ముఖ్యంగా చైనా వారిని అన్యాయం చేయడమే నన్నుకున్నారు కూడా.

ఈ విషయంలో మొదట యిరువర్గాల (చైనా—రష్యా) పత్రికలలోను రగడ సాగింది. అనక మాస్కోలో గత నవంబరులో 81 కమ్యూనిస్టు పార్టీ కాంగ్రెసు సమావేశం అక్టోబరు 17 వ తారీఖునుంచివరకూ చైనా—రష్యాల మధ్య సన్నిబంధాలే, ఉన్నట్లు కొంచెం సూచన లుండేవి. కాని శ్రీ క్రుష్చెవ్ ఎదూ-వేశంలో ఆల్బేనియనును "స్టాలినిజం" అవలంభిస్తున్నాడని ఖండించడంతోనూ, దానిని "ఇంటిగుట్టు రచ్చకు అన్నట్లు రష్యా లల్బేనియా వ్యవహారాలను బట్టబయలు చేయడం తగదు"ని శ్రీ చౌ ఎన్ లై శ్రీ క్రుష్చెవ్‌ను ఎదుర్కొనడంతోను కమ్యూనిస్టు ప్రపంచంలోని శక్తివంతమైన రెండు వర్గాల మధ్య అభిప్రాయభేదం స్థిరపడినట్లే అయింది.

అసలు దీని అర్థం చేసుకుంటికి మనం కొంచెం వెనుకటి సంగతులు గమనించాలి. చైనావారు అప్పుడు శ్రీ క్రుష్చెవ్‌ను అమెరికాతో లాత్కాలికమైన "రాజీ పడవద్దని అభ్యర్థించారు. క్రుష్చెవ్ అమెరికా వెళ్లడం, కేవలం ఐరాస సమావేశంలో ఐసెన్‌హోవర్‌ను కాస్త నడుపాయాలను కల్పించమని కోరడానికి మంచి చేసుకోవేందుకే నన్నట్లు వారు భావించారు. పైగా అవిధంగా ఆయన చేయటం కమ్యూనిస్టులను ముఖ్యంగా చైనా వారిని అన్యాయం చేయడమే నన్నుకున్నారు కూడా.

ఈ విషయంలో మొదట యిరువర్గాల (చైనా—రష్యా) పత్రికలలోను రగడ సాగింది. అనక మాస్కోలో గత నవంబరులో 81

శ్రీ మెక్ పోర్ఫోవ్

కమ్యూనిస్టు పార్టీలు సమావేశ మైనప్పుడు సమస్యగా ఉంటుందా మనుకున్నా అది బయటికి పొక్కింది. ఆ సమావేశం రూపొందించిన "మాస్కో ప్రకటన" లో ఎక్కువగా రష్యా దృక్పథమే ఉన్నది. చైనా కది సమ్మతి గాకపోయినా, కేవలం పార్టీ వైఖరి దృష్ట్యా మాత్రం అది సంతకం చేసింది.

అసలు తీర్మానంమీద రెండు. వ్యాఖ్యానాలు అటు రష్యావారు యిటు చైనా వర్గం చేసుకున్నాయి. అది తీర్మానంగా రూపొందనేలేదు. రష్యా అందులో అమెరికాతోని కొత్త పరిపాలనను "రష్యా—అమెరికా సన్నిబంధాలకు సుముఖంగా ఉండందనే" అభావంతో పేర్కొంటే, పెకింగ్‌తో మాత్రం "కెనెడీ, ఐసెన్‌హోవర్‌కేం తేడాలేదు" అనే వ్యాఖ్యానం వచ్చింది.

బాలే, క్రుష్చెవ్, బెర్లిన్‌లో ఉద్రిక్తతను సడలించ గోరాక, అణ్వాయుధ పరీక్షలు జరపం చేశాక, అణ్వాయుధ పరీక్షలు జరపం ఎంచిం తర్వాత కాస్త చైనా పత్రికలు రష్యా విధానంమీద సజావుగా వ్రాయసాగేయి. అదీగాక చైనా—రష్యాల మధ్య అభిప్రాయాలకూ, అవి చక్కబడ్డాయనేందుకు నుదాహరణ.

ఏప్రిలులో గగారిన్ లోపదేయినాడు చేసిన వ్యాఖ్యలు, చౌ ఎన్ లై ప్రభుత్వ ప్రధానగా సంతకం చేసిన అభినందన పత్రం మాత్రం మాస్కోకు చేరింది. కాని అగమ్యగోచరి, యిరు వర్గాల సంబంధాలు కాస్త సడుపున్నందున టిటోవ్ అంతరిక్ష యానం నిమిత్తమైనప్పుడు మాత్రం హాస్పిటలింగ్, పోలీసు కూడా వస్తే హైదాలో శుభసందేశాలను పంపించారు. వార్షిక వ్యాపార సమావేశాలలో మెలికలు యిబ్బందులు రిగి సంవత్సర రారంభంలోనే అవి అణిగిపోతే పరిస్థితుల్లో ఒకే రష్యా అధికారి చైనాకు వెళ్లి సర్దుబాట్లు చేశారు. రాజీకుదుర్చడం, చరుగుడు అయిన చౌ ఎన్ లైని మాస్కో కాంగ్రెసుకు పంపడంలో మాదో సద్దేశం ఉత్తరుత్రా గం భేదాలను పోగొట్టుకోవాలనే అయిందంతే.

రష్యా—చైనాల మధ్య రగడను మెత్తబర్చాలని వెళ్లింది 'చౌ' మాత్రమే. నిజానికి అతనికి ఈ తగాదాలో ఏమీ పాలు లేనే లేదు.

సరే! చైనా అయిందేదో అయిందీ అనుకుందీ, పూరుకుందీ, చైనాను పట్టుబడుకు పలవర్చిన ఆల్బేనియాకు రష్యాతో సన్నిబంధాలు లేకుండా పోతాయిగదా?

అంతర్జాతీయ ఉద్రిక్తత తగ్గడానికి అల్బేనియా సుముఖంకాదు ఎందుకంటే అల్బేనియా నాయకుడు జనరల్ ఎన్వర్ హోక్సాకు రష్యా— యుగోస్లావియా సర్దుబాటుధోరణి సుముఖ మవుతాయేమో, మాస్కో—బెల్‌గ్రేడ్ సహకారం తాను 'బలి' అయిపోతానేమోనన్న భయం. అదీగాక రాజకీయ, ఆర్థిక, శ్రేష్ఠత కారణాల రీత్యా స్టాలిన్ విధానాన్నే అనుసరించి నాయకత్వంలోకి వచ్చిన జనరల్ హోక్సాకు, క్రుష్చెవ్ విధానం నచ్చింది కాదు. ఎందుకంటే హోక్సాకు స్టాలినిజం అవసరం కన్పిస్తుంది మరి!

తన అభిప్రాయాన్ని పోయిన నవంబర్‌లో బహిరంగంగానే జనరల్ హోక్సా వ్యక్తపరచడంతో సన్నిబంధాలు దిగజారిపోయాయి. క్రుష్చెవ్ తన సంబంధాలను పునర్దరించాలనీ, అంటే జనరల్ హోక్సాను పదవీచ్యుతుణ్ణి చేయాలని చేసిన ప్రయత్నం నెరవేరకుండాపోయింది. రష్యా దీంతోపాటు అల్బేనియాలో ఉన్న జలాంతర్గాముల స్థావరాన్నీ వదిలేసింది. తన సాంకేతిక నిపుణులను కూడా వెనక్కు పిలుచుకుపోయింది. అయితే తనను సమ్ముకునివున్న అల్బేనియాను, చైనా అన్యాయము చేయలేదు. తన సాంకేతిక నిపుణులను అక్కడకు పంపింది. అంతేనా, చైనా కన అత్యవసరాలను కాదని ఆహార పదార్థాలను కూడా అల్బేనియాకు పంపింది.

అల్బేనియా, తన ప్రతినిధివర్గాన్ని మాస్కోకు కాంగ్రెసుకు పంపినా క్రుష్చెవ్ నారిని ఖండించరబ్బుకున్నాడో లేదో, వారు మాస్కో కాంగ్రెసును బాయ్‌కాట్ చేయడంలో ఆయన అందుకు పూనుకున్నాడో సభ్యులు అయిన "పి ఎంగ్ హెచ్" నియమించడంతో సరిపెట్టుకోక్కేనా పత్రికలు చెప్పడం కష్టం. ఏమైనా క్రుష్చెవ్ అల్బేనియానుని ఎదుర్కొన దలుచుకున్నాడు. అందుకనే "స్టాలిన్ రోజుల్లోని విధానాలే నారు యింకా ఉపయోగిస్తున్నారని" ఆయన నిందించాడు. కాని, అటు వక్రంగా చౌ ఎన్‌లై కూడా అల్బేనియనుల పట్ల మౌనం కూడదనుకున్నాడు. బహుశా అతను మాత్రం కాస్త రాజకీయ చాతుర్యం ప్రకటించి "ఇరా రష్యకొక్కే పార్టీ శిక్షలను దుయ్యబట్టడం అనుచితం" అంటూ తగాదాకి ఉద్యమించాడు. "ఇరాంటి బహిరంగ రగడలు, పొరొత్యం కెంతో లాభం కూడాను" అన్నాడు. అంతేకాదు, తెరవెనుక మంతనాలకు రాజీకీలు పిలుగా క్రుష్చెవ్‌ను సూటిగా నిందించడం మాని, కేవలం యీ విషయాన్నే వ్యతిరేకించి, పూరుకున్నాడు కూడా. తద్వారా అతను కమ్యూనిస్టుల అనైక్యతను రచ్చపాలు కాకుండా కాపాడేడు.

కాని దడగే

జతేనేం? లాభంతేకపోయింది. క్రుష్చెవ్ అనుయాయులు అల్బేనియాను వరుసగా దుయ్యబట్టారు. అందుకు ప్రతిగా అల్బేనియా కూడా చైనా అండ చూసుకుని, క్రుష్చెవ్‌ను ఖండించేసింది.

ఇక చౌ ఎన్ లై అత్యవసరంగా అన్నట్లు, ఆకస్మాత్తుగా పెకింగ్ వెళ్లిపోయాడు. రష్యా రేడియో "ఆయన పెకింగ్‌కో చైనా జాతీయ పార్లమెంటు సమావేశానికి వెళ్లా"డని ప్రకటించింది. కాని "కాంగ్రెసు" సమావేశం ఎంతకాలం సాగుతుందో తెల్పిన, పెకింగ్ పార్లమెంటు, తన సమావేశాన్ని వాయిదా వేసుకోలేక పోయిందా? అన్నదే ప్రశ్న.

అందుకనే చౌ ఎన్ లై నిష్క్రమించడం కేవలం నిరసన మాత్రమే అయ్యుండొచ్చును. అదీగాక ఆయన స్టేజ్, పోలిట్ బ్యూరో సభ్యుడు అయిన "పి ఎంగ్ హెచ్" నియమించడంతో సరిపెట్టుకోక్కేనా పత్రికలు చెప్పడం కష్టం. ఏమైనా క్రుష్చెవ్ అల్బేనియానుని ఎదుర్కొన దలుచుకున్నాడు. అందుకనే "స్టాలిన్ రోజుల్లోని విధానాలే నారు యింకా ఉపయోగిస్తున్నారని" ఆయన నిందించాడు. కాని, అటు వక్రంగా చౌ ఎన్‌లై కూడా అల్బేనియనుల పట్ల మౌనం కూడదనుకున్నాడు. బహుశా అతను మాత్రం కాస్త రాజకీయ చాతుర్యం ప్రకటించి "ఇరా రష్యకొక్కే పార్టీ శిక్షలను దుయ్యబట్టడం అనుచితం" అంటూ తగాదాకి ఉద్యమించాడు. "ఇరాంటి బహిరంగ రగడలు, పొరొత్యం కెంతో లాభం కూడాను" అన్నాడు. అంతేకాదు, తెరవెనుక మంతనాలకు రాజీకీలు పిలుగా క్రుష్చెవ్‌ను సూటిగా నిందించడం మాని, కేవలం యీ విషయాన్నే వ్యతిరేకించి, పూరుకున్నాడు కూడా. తద్వారా అతను కమ్యూనిస్టుల అనైక్యతను రచ్చపాలు కాకుండా కాపాడేడు.

కాని దడగే

జతేనేం? లాభంతేకపోయింది. క్రుష్చెవ్ అనుయాయులు అల్బేనియాను వరుసగా దుయ్యబట్టారు. అందుకు ప్రతిగా అల్బేనియా కూడా చైనా అండ చూసుకుని, క్రుష్చెవ్‌ను ఖండించేసింది.

ఇక చౌ ఎన్ లై అత్యవసరంగా అన్నట్లు, ఆకస్మాత్తుగా పెకింగ్ వెళ్లిపోయాడు. రష్యా రేడియో "ఆయన పెకింగ్‌కో చైనా జాతీయ పార్లమెంటు సమావేశానికి వెళ్లా"డని ప్రకటించింది. కాని "కాంగ్రెసు" సమావేశం ఎంతకాలం సాగుతుందో తెల్పిన, పెకింగ్ పార్లమెంటు, తన సమావేశాన్ని వాయిదా వేసుకోలేక పోయిందా? అన్నదే ప్రశ్న.

అందుకనే చౌ ఎన్ లై నిష్క్రమించడం కేవలం నిరసన మాత్ర

'మూడు దేశాల ధ్యేయం శాంతి సాధనే'

నాసర్, టిటో, నెహ్రూల ఏకీభావం

కైరో, నవంబరు 20: పార్టీజనీన, పూర్తి నిరాయుధీకరణ అత్యావశ్యకంగా జరగాలని శ్రీ నాసర్, శ్రీ టిటో, శ్రీ నెహ్రూ, అంగీకరించినట్లు, ముగ్గురూ ఇక్కడి జరిపిన సంభాషణల అనంతరం ఒక ప్రకటన వెలువడింది.

తటస్థదేశాలకృషి మాకుపంతృప్తికరంగా వున్నది. అయితే ఈ రాజ్యాలు ఆర్థిక నిరీకరణ వల్ల దబ్బతిన్న రాజ్యాలు, పరస్పరం ఆర్థిక సంబంధాలు పెంపొందించు కోవాలి."

"మా సంభాషణలు స్నేహ, సహృద్భావ వాతావరణంలో జరిగాయి. అంతర్జాతీయ సమస్యలపైన, బెల్ గ్రేడ్ సభ అనంతరం జరిగిన సంఘటనల పైన, ముగ్గురు నాయకులు తమతమ అభిప్రాయాలు తెలుపుకున్నారు;"

"అంతర్జాతీయ ఉద్రిక్తత ఇంకా అలాగే వుందని ముగ్గురూ గుర్తించారు. పైగా ప్రొత్త ప్రాంతాలకు వ్యాపిస్తోందని, అయుధ నిర్మాణ పోటీ హెచ్చుతోందని, అణ్వస్త్ర పరీక్షలు పునః ప్రారంభమయ్యాయని తమ ఆందోళన వెల్లడించారు."

త్వరితగతిని అభివృద్ధి చెందుతున్న శాస్త్రీయ, సాంకేతిక, విజ్ఞానాన్ని శాంతి ప్రయోజనాలకు వినియోగించి మానవాళికి మరింత సౌఖ్యవంతమయిన జీవనాన్ని ప్రసాదించాలా? లేక సర్వనాశనాన్ని కోరుకోవాలా? అన్నది నేటి సమస్యగా మారిందని ముగ్గురూ అంగీకరించారు."

"ముగ్గురూ కూడా తమ విదేశాంగ విధానంలో శాంతి నే లక్ష్యంగా పెట్టుకుని పని చేయాలన్న తమ కోరికను పునశ్చరణ గావించుకున్నారు. సార్వజనీన, పూర్తి, నిరాయుధీకరణ అత్యావశ్యకరంగా జరగాలని నొక్కి చెప్పారు. దీనిపై సర్వందం సత్వరమే కుదుర్చుకోవలసిందిగా ఇందుకు సంబంధించిన వారందరికీ విజ్ఞప్తి చేశారు."

కావలి కాలవకు రైతుల విరాళం

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి హామీ

(స్వకీయ విలేఖరి)

నెల్లూరు, నవంబరు 20: తమ జిల్లాలో జరిగిన పనులన్నింటిలోకి కావలి కాలవ పథకము పెద్దదని కావలిలో బహిరంగ సభకు అధ్యక్షతవహించిన కేంద్ర మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి చెప్పారు.

కావలి కాలవ పథకమునకు శంకుస్థాపన అనంతరం ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, పబ్లిక్ వర్కు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, కేంద్ర మంత్రి శ్రీ గోపాలరెడ్డి, జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ చెంచు రామనాయుడు, జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి, శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, ఆర్. దశరథరామిరెడ్డి, వి. కోదండరామిరెడ్డి, కౌటంరెడ్డి ఆదినారాయణరెడ్డి, ప్రధాన ఇంజినీరు శ్రీ ఎ. ఆర్. వెంకటాచలం, దేవిరెడ్డి కోదండరామిరెడ్డి కావలికి తిరిగి వచ్చారు.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి బహిరంగ సభలో మాట్లాడుతూ రైతులు వాగ్దానము చేసిన డబ్బును 48 గంటలలో వసూలుచేసి ఇస్తామనీ, అయితే ఏ విధముగా వసూలు చేసి ఎల్లా జమకట్టాలో తెలియ జేయాలని చెప్పారు డబ్బు ఇవ్వడానికి రైతులు సిద్ధముగా వున్నారన్నారు.

"అంతకలికి ఏ విధముగా చేస్తే బాగుంటుందో నిర్ణయిస్తామని" ముఖ్య మంత్రి చెప్పారు. శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుకూడా మాట్లాడారు.

మంత్రులు, శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి అంతా బిట్రగుంటకువచ్చి రైలులో హైదరాబాద్‌కు తిరిగి వెళ్లారు.

జోనల్ రిజర్వు పోలీసు

కేరళనుండి రెండు మలబార్ పోలీసు దళాల కేటాయింపు

త్రివేండ్రం, నవంబరు 20: జోనల్ రిజర్వు పోలీసు దళమును ప్రారంభించుటకు అవసరమైన చర్యలను తీసుకుంటున్నట్టు హోం మంత్రి శ్రీ పి. టి. చాకో నేడు శాసనసభకు తెలియజేశారు.

ఇందు నిమిత్తము కేరళనుండి రెండు మలబార్ స్పెషల్ పోలీసు దళాలను ప్రత్యేకించినట్లుకూడా ఆయన తెలియజేశారు.

4 వ గ్రూపు ఉద్యోగాల వయః పరిమితి

21 కి తగ్గించాలనే నిర్ణయానికి చిన్నమార్పు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 17:— 1.7-1954 నుంచి ఎస్. ఎస్. ఎల్. సి. యోగ్యతకు సంబంధించిన వాల్లపక్రూపు ఉద్యోగులకు వయోపరిమితిని 26 ఏళ్ళ నుంచి 21 ఏళ్ళకు తగ్గించాలనే నిర్ణయానికి రాష్ట్రప్రభుత్వం చిన్నమార్పు చేసింది. పోలీసు సబార్డినేట్ సర్వీసులో నిరక్షర్యు పబ్లిక్ సెక్టర్లు ఉద్యోగాలకు వయోపరిమితి 28 ఏళ్ళు వుండాలని నిర్ణయించారు. పట్టభద్రులను కూడా ఆ ఉద్యోగాలకు ఆకర్షింపచేయడానికి ఈ మార్పు చేశారు.

జపాను ప్రధాని రాక: నెహ్రూ స్వాగతం

న్యూఢిల్లీ, నవం 20: జపాన్ ప్రధాని శ్రీ ఇకుడా కరాచీనుంచి నేడిక్కడకు వచ్చారు. పాలం విమానాశ్రయంవద్ద శ్రీ నెహ్రూ స్వాగతమిచ్చారు.

షోంబే సమాచార మంత్రి హత్య

ఎలిజబెత్ విల్లీ, నవంబరు 20:— షోంబే ప్రభుత్వంలో సమాచార మంత్రిగా వున్న లూకాస్ సమాలెంజీని ఇక్కడికి 80 మైళ్ళలో ఎవరో కాల్చి చంపివేశారు.

దొంగలను పట్టి ఇచ్చే రేడియోధార్మికయంత్రం

న్యూఢిల్లీ, నవంబర్ 19: ఖరీదైన వస్తువులు దొంగలబారి పడకుండా రక్షించుకోవటానికి రేడియో ధార్మికశక్తిని ఏవిధంగా వినియోగించుకోవచ్చునో నేడిచట పారిశ్రామిక సంస్థలో ప్రదర్శించబడింది.

ఖరీదైన వస్తువులకు కొద్దిగా ఆ శక్తిని ప్రసరింపజేస్తే దొంగలు వాటిని దాటుకు చేరవేస్తున్నప్పుడు అనుట అనుసరించిన ఒక పరిశోధకయంత్రం గణగణ మ్రోగుతుంది. ఈ వస్తువులను ముట్టుకుంటే ఇంకెటువంటి హాని సంభవించదు.

సంతలోని అణుశక్తి ప్రదర్శన శాలవద్ద పరిశోధకయంత్రం నమూనాను ప్రదర్శిస్తున్నారు.

జీపు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

కావలి, నవంబరు 19: కావలి కాలవ పథకము శంకుస్థాపనకు వెడుతూ వుండగా జీపుబోల్తాపడినందువలనుండి లో వున్న జిల్లా సంక్షేమ ఉద్యోగి శ్రీ జి. సుబ్బరామయ్య, కలెక్టరు కె చేరీ బంబ్రోతు, కొంపు సుబాస్లాం గాయపడ్డారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తము నెల్లూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు.

కార్మిక ఆరోగ్యభీమా పథకం

న్యూఢిల్లీ, నవంబర్ 19: కార్మికుల ఆరోగ్య భీమాపథకాన్ని నవంబర్ 18 అర్ధరాత్రినుండి ఆంధ్రప్రదేశ్ లోని విజయనగరానికి విస్తరించారు. దీనివల్ల మరో 800 మంది ఫ్యాక్టరీ కార్మికులకు లాభం కలుగుతుంది.

ఈ విషయమై నేడొక అధికార ప్రకటన వెలువడింది. విజయనగరం ప్రాంతంలోని భీమా చేసుకున్న వ్యక్తులు వైద్యసంస్థలకు అర్హులైన తేదీకి 13 వారాల తర్వాత వారి కుటుంబాలు వైద్య సంస్థలకు అర్హత పొందుతాయని ప్రకటన తెల్పింది.

పెకింగ్‌లోని భారతదౌత్య ప్రతినిధులపై నిర్బంధాలు

ప్రతీకారచర్యల ఉద్దేశం లేదని లోక్ సభలో నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 20: పెకింగ్‌లోవున్న భారత రాయబార కార్యాలయ సిబ్బందిపైన, చైనాలో ఇతరత్రావున్న భారత ప్రతినిధివర్గాలపైనా, అనేక నిర్బంధాలు విధించినప్పటికీ, ప్రతీకారంగా ఎట్టిచర్యా ప్రస్తుతానికి తీసుకోదలచలేదని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు లోక్ సభలో వెల్లడించారు.

"కాలింపాంగ్ లో విదేశీయుల రాకపోకలపై కొన్ని నిర్బంధాలున్నాయి. ఇతరచోట్లకూడా అవసరమని తోస్తే చర్య తీసుకుంటాం. విదేశీదౌత్యప్రతినిధులందరిపై చైనాప్రభుత్వం కొన్ని నిర్బంధాలు విధించింది అయితే భారత ప్రతినిధివర్గాలపై ప్రత్యేకమైన నిర్బంధాలు విధించినట్లు మాకు తెలియదు' అని వివరించారు.

శ్రీమతి లక్ష్మీ మీనన్ సమాధానమిస్తూ ఇలా అన్నారు:

ఈ అసాధారణ పరిస్థితిగురించి చైనా ప్రభుత్వానికి ఎన్నో హెచ్చరికలు భారత ప్రభుత్వం తెలియజేసింది. అయినా ఫలితం శూన్యం. చైనాలో భారత ప్రతినిధివర్గాల సభ్యులు తీవ్రమయిన ఇబ్బందులకు గురి యవుతున్నారు. మనవాళ్ళు ఇలా ఇక్కడ చేయడం అలవాటు లేకపోయినా, కేవల సరిహద్దు పట్టణమయిన కాలింపాంగ్‌లో దౌత్యహోదాకలిగిన వ్యక్తులుపహా విదేశీయు లందరిపైన, కొన్ని నిర్బంధాలు ప్రవేశపెట్టడం అవసరమయింది. భారత ప్రతినిధి తర్వాలపై విధించిన నిర్బంధాల ఫలితంగా స్థానికప్రజలతో సంబంధాలు పెట్టుకునేవీలు లేకపోయింది. లాసాలో భారత కాన్సుల్ జనరల్ భవనం ఎదుట ఒకభటుని వుంచారు. పేరుకు "కాపలా" కాని నిజానికి ఆయన స్వేచ్ఛను, సహచరులస్వేచ్ఛను, పరిమితం చేసేందుకే అలా చేశారు."

ఈ నిర్బంధాలవల్ల మన ప్రతినిధివర్గాలు పని చేయడం కష్టం గనుక మనవారిని వెనక్కి పిలిపించి వేస్తారా? అని శ్రీ బలరాజ్ మధోక్ ప్రశ్నించగా, సభాపతి "అది చర్యకు ఒక సూచన" అని బదులు చెప్పారు.

చెల్ గ్రేడ్ సమావేశంలో భారత ప్రధానికీ, ఇతర ప్రతినిధులకీ చలసవాదం ఖండించటంగురించి భేదాభిప్రాయాలు వచ్చాయా? చలసవాదం పట్ల మన వైఖరి మెత్తబడుతోందన్న భావం ఇతరులకు కలిగిందా? అని శ్రీ సాధన్‌గుప్త ప్రశ్నించారు.

శ్రీ నెహ్రూ జవాబిస్తూ ఇతరులకు ఏ అభిప్రాయం కలిగిందో చెప్పడం కష్టమని, తమ లక్ష్యంనుంచుకుని యుద్ధము-శాంతిపరిస్థితి గురించి నొక్కి చెప్పడమే మనది, రష్యా అణుపరీక్షల పునఃప్రారంభం వల్ల పరిస్థితి మరింత ప్రమాదకరమైందని చెప్పారు. యుద్ధం-శాంతి గురించి గట్టిగా చెప్పినంతమాత్రాన చలసవాదం గురించి తేలిక గా త్రోసిపారేసినట్లు భావించరాదన్నారు. ప్రపంచం చిరకాలం వుండాలిగాని అణుయుద్ధంతో నాశనం కాకూడదని చెప్పారు.

ఏ బాపతు తటస్థవాదాన్ని శ్రీ నెహ్రూ సమర్థించారు? అని శ్రీ హేం బారువా అడిగారు.

శ్రీ నెహ్రూ బదులుచెప్పుతూ పలుసార్లు కలిసివచ్చిన వాలుసుర కాల అభిప్రాయాలు వెలిబుచ్చడం సంభవమని "డిటో - డిటో" పద్ధతి ఎవరూ అనుసరించలేదని అన్నారు. పైగా ఆదభకు వచ్చిన వారిలో అధిక సంఖ్యాకులు ఆఫ్రికన్ దేశాల వారని, వారికి స్థానిక మయిన సమస్యలున్నవని, ఏమయినప్పటికీ సమావేశం పూర్తయ్యాక వెలువడిన తుది ప్రకటనను అంతా ఆమోదించారని వెల్లడించారు.

ప్రధాన మంత్రికి శైత్య భారం

న్యూఢిల్లీ, నవంబరు 20: నేడు లోక్‌సభలో శ్రీ హేం బారువా బెల్జియం మహాసభను గురించిన ఒక అనుబంధ ప్రశ్న వేసినప్పుడు ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ తనకు బాగా జలుబు చేసిందనీ అందువల్ల గొంతు సత్యాన్ని ప్రశ్న సరిగా వినిపించలేదని అన్నారు.

శ్రీ బారువాను ఇంకోసారి అదే ప్రశ్న వేయమని అడిగారు. ఇంతలో శ్రీ మహావీర్ త్యాగి కల్పించుకొని ప్రధానమంత్రి కంఠం బొంగురు పోయిందనీ అందువల్ల ఆయనను విశ్రాంతి తీసుకోవలసిందిగా సభవారు కోరాలని సూచించారు.

లడక్ లో పాత కొత్త సరిహద్దుల మధ్య చైనా కొత్త రక్షణ స్థావరాలు

లోక్ సభలో నెహ్రూ ప్రకటన: సభ్యుల ఆశ్చర్యం: రెండుమూడు రోజులలో సమగ్రచర్చకు సభాపతి హామీ

న్యూఢిల్లీ, నవంబరు 20:

1956 నాటి సరిహద్దుకు, 1960 నాటి కొత్త సరిహద్దుకు మధ్య లడక్ ప్రాంతంలో చైనా కొత్త రక్షణ కేంద్రాలను ఏర్పాటుచేసిందని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు లోక్‌సభలో ప్రకటించారు.

లడక్ ప్రాంతంలో చైనా కొత్తగా ఆక్రమణ జరిపిన విషయంపై చర్చించ కోరుతూ హామీలను సభ్యుడు శ్రీ బజ్ రాజ్ సింగ్ ప్రతిపాదించినవిరామ తీర్మానంపై శ్రీ నెహ్రూ చేసిన పై ప్రకటన సభలో సంచలనం కల్గించింది.

"1956 నాటి సరిహద్దుకు, భారతి భూభాగాన్ని ఆక్రమించిన తరువాతి 1960 నాటి సరిహద్దుకు మధ్యలో కొత్తగా చైనా కొన్ని గస్తీ కేంద్రాలను నిర్మించిందని భారతి ప్రభుత్వానికి తెలియవచ్చింది. 1956 నాటి చైనా సరిహద్దుకు యిటలవున్న (అనగా భారతి భూభాగంపైపు)గా యీ గస్తీ కేంద్రాలు నిర్మించబడినవి. ఈ విషయం తెలియగానే భారతి ప్రభుత్వం అక్టోబరు 31 చైనా ప్రభుత్వానికి అభిక్షేపణ పత్రాన్ని పంపింది. అంతేగాకుండా దౌత్యసంబంధమైనదర్శ, కొన్ని సైనిక చర్యలుకూడా తీసుకున్నదో అని ప్రధాని శ్రీ నెహ్రూ ప్రకటించారు.

ప్రతిపక్షసభ్యులు ప్రధానిప్రకటనతో తృప్తిపడక, యీవిషయంపై చర్చించే అవకాశంకల్పించాలని పట్టుపట్టి లేచ్చారు. కొంతచర్చ జరిగిన తరవాత, ఇది చాల తీవ్రమయిన విషయమని, ఇకముందు చైనా ఆక్రమణను సాగనివ్వమని సభకు హామీనివ్వాలని, గనుక ఈ విషయంపై చర్చను రెండుమూడుదినాల తర్వాతి అనుమతిస్తానని సభాపతి చెప్పారు.

ఈశాన్య సరిహద్దు ప్రాంతంలో కూడా కొత్తగా ఆక్రమణలు జరిగినట్లు వార్తాపత్రికల ప్రకటనలవల్ల తెలుస్తున్నదని శ్రీ హెమ్‌బరువా చెప్పగా, ఆ వార్తలు నిజంకాదని శ్రీ నెహ్రూ అన్నారు. ఏ దేశముకూడా సైనిక స్థావరాలను బలపరచుకోకూడదని చేసుకున్న ఒప్పందాన్ని చైనా నిరక్షించి, కొత్తగస్తీ కేంద్రాలను ఏర్పాటు చేసి నప్పుడు భారతి ప్రభుత్వం ఏమి చేయగలదు? [illegible] చైనాకు అభిక్షేపణలు పంపడముకాక వాటిని చైనా (అంగీకరించలేదు ఈవిషయంలో ప్రభుత్వం ఏమిచర్యలు తీసుకున్నదలచింది. అని శ్రీ వాజ్ పేయి (జనసంఘ్) కోరారు. ఇప్పుడు చర్యలు తీసుకోవకపోతే చైనా మరికొన్ని గస్తీ కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని శ్రీ ప్రభునారాయణ్ సింగ్ (సోషలిస్టు) అన్నారు.

"ప్రభుత్వానికి తెలిసిన విషయాలను సభకు తెలిపాను. ఈవిషయంలో సాధారణంగా తీసుకునే కొన్ని దౌత్య సంబంధమైన చర్యలు, అసలు ఏమి జరిగింది తెలుసుకునేందుకు కొన్ని సైనిక చర్యలు తీసుకోబడినవి. సరిహద్దు ప్రాంతాలు సువిశాలమైనవి. ప్రతి అంగుళం ప్రదేశాన్ని ఎల్లప్పుడూ కాపలాకాస్తూ వుండడం సాధ్యపడదు. ఎదిరపక్షానికి (చైనాకు) సహాయపడే సమాచారాన్ని నేను వెల్లడించదలచలేను" అని శ్రీ నెహ్రూ అన్నారు.

(శ్రీ ॥ రంగా: ఎదిరిపక్షానికి మన సమాచారం తెలియడమే కాకుండా మన భూభాగం కూడా వాళ్ళ స్వాధీనంలో వున్నది.

ఆకాలీ దళం చీలికలు

రాజీ కుదిర్చేందుకు ఫతేసింగ్ ప్రయత్నం

అమృత్ సర్, నవంబరు 18: అకాలీ దళం ఉపాధ్యక్షుడైన సంత్ ఫతేసింగ్ నేడు రాజస్థానమండి తిరిగివచ్చి, మాస్టర్ తారాసింగ్‌తో గంటన్నరపాటు చర్చలు జరిపారు.

ఆ యిరువురూ, యిటీవల దళంలోని పరిణామాల గురించి చర్చించారని తెలుస్తోంది. అతివాదుల వాయకుడైన సర్దార్ హరిచరణ్ సింగ్ హుధియా రాకు మాస్టర్ తారాసింగ్‌కు మధ్య సమాధానం కుదర్చాలని, శ్రీ ఫతేసింగ్ ప్రయత్నం చేస్తున్నట్లు తోస్తున్నది.

ఉర్దూ భాష అచంచలం

మొఘులే ఆజం నిర్మాత ప్రసంగం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 19: "ఉర్దూ భాష ఈ దేశంలో హిమాలయాలు, ఎల్లోరా, అజంతాలవలె ప్రాచీనమైనది శాశ్వతమైనది. చిన్నచిన్న కుదుపులు ఎన్నివచ్చినా దీనిని నిర్మూలించడము సాధ్యంకాదు" అని 'మొఘలే ఆజం' చిత్రనిర్మాత దర్శకుడు శ్రీ ఆసిఫ్ ఇవాళ ఉస్మానియా ఉర్దూ హాల్లో ఉర్దూ రచయితలు, కవులు, అభిమానుల సభలో [illegible]

సినిమాలద్వారా ఉర్దూ భాషాభివృద్ధికి కృషిచేస్తున్న సినిమా కళాకారులను అభినందించే నిమిత్తము ఆంధ్రప్రదేశ్ అంజుమన్-ఏ-తరక్కీ ఉర్దూ ఈ ఉత్సవాన్ని ఏర్పాటు చేశారు.

శ్రీ ఆసిఫ్‌తోపాటు అభినందనలను అందుకున్నవారిలో లలితాపవార్, నిమ్మీ, కొందవమాల, దర్శకుడు సత్యేన్‌బోస్ ఇంకా ఇతర సినీ టెక్నీషియన్‌లు వున్నారు.

శ్రీ షాహిద్ సిద్దికీ అతిథులను సభవారికి పరిచయం చేశారు. అంజుమన్ కార్యదర్శి శ్రీ హబీబ్ బుర్రహుమాన్ స్వాగతము చెప్పారు.

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 18:— భీమునిపట్నం పురపాలకసంఘం దక్షిణాదిన పురపాలక సంఘాలలోకల్లా ప్రాచీనమైనదని, భారతి దేశములోకల్లా రెండవదని నిన్న ఇక్కడ ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాధ్యక్షుల సమావేశములో వెల్లడి అయింది. ఈ పురపాలక సంఘాన్ని సమిష్టి మద్రాసు రాష్ట్రంలో 1861 లో ఏర్పాటుచేశారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం

ఇంటర్ సెప్టెంబరు పరీక్షా ఫలితాలు

వాల్తేరు, నవంబరు 21: ఈ ఏడాది సెప్టెంబరులో జరిగిన పరీక్షా ఫలితాలు ఇవి:

రెండవతరగతి: 111 283 283 339 675 684 873.

భాగం I: లేరు.

భాగం 2: 310.

భాగం 3: 98 99 101 107 137 291 292 293 297 301 310 325 418 420 423 426 429 480 536 560 565 628 635 641 711 723 730 845 938 979 997 1055 1060.

డొమినికన్ రిపబ్లిక్‌లో అంతర్యుద్ధపరిస్థితి

అధ్యక్షుడు జావొక్విన్ ప్రకటన

గాటిమాలా, నవంబరు 20:

డొమినికన్ రిపబ్లిక్ అధ్యక్షుడైన శ్రీ జావొక్విన్ బాలాగుయెర్, నేడు ట్రంజిల్లో నగరంనుంచి ఒక ప్రకటనచేస్తూ తన దేశంలో అంతర్యుద్ధం రగుల్కొన్నట్లేనని, ఇక విదేశీ సైన్యం జోక్యంచేసుకునే పరిస్థితులు అగుపిస్తున్నాయనీ పేర్కొని "అటువంటి అగత్యం రానివ్వవలదని సైనికదళాలను తనతో సహకరించమనీ ఆయన కోరారు.

జనరల్ రఫెయిల్ ట్రుజిల్లో జూనియర్ రాజీనామా యిచ్చినందున, రాజ్యాంగ విధి ప్రకారం తాను సర్వసైన్యాధిపత్యం వహించానని, సైనిక దళాలన్నీ తన వుత్తర్వులనే పాటించాలని ఆయన ప్రకటించారు.

ప్రజా ప్రదర్శనలు: పోలీసుల జులుం

సాన్ జువాన్ పియర్టోరికో, నవంబరు 19: నేడు ట్రుజిల్లో నగరంలో "డొమినికన్" పోలీసులు, ప్రదర్శనలు చేస్తున్న ప్రజలగుంపులను చెదరగొట్టగా, అందులో చాలామంది మరణించినట్లు యిక్కడికి అందిన వర్తమానం తెలుపుతున్నది. ఈ లోగా అధ్యక్షుడు జోక్విన్ బాలాగుయెర్ ను బలపరుస్తున్న విమాన దళాలు "ఓ జమా" కోట మీద బాంబులు వేశాయని అదే వర్తమానం తెలుపుతున్నది.

కీజస్ట్, (ఫ్లోరిడా), నవంబర్ 19: డొమినికన్ రిపబ్లిక్ అధ్యక్షుడు జాక్విన్ బాలాగుయెర్, వెనుకటి నియంత సోదరులు యిరువురూ, కొన్ని గంటలలో దేశాన్ని వదిలి పోతున్నారని, "కారైబ్" రేడియో ద్వారా ప్రకటించారు.

అత్యవసర పరిస్థితి

సియుడాడ్ ట్రుజిల్లో, నవంబరు 19: డొమినికన్ రిపబ్లిక్ అధ్యక్షుడైన బాలాగుయెర్ రేడియోద్వారా "తన సర్వసైన్యాధిపత్య స్వీకరించానని, జనరల్ రాఫెయిల్ ట్రుజిల్లో జూనియర్ యొక్క సర్వాధికారాలు రద్దు చేశాన"ని ప్రకటించాడు. మాజీ అధ్యక్షుడు హెక్టార్ ట్రుజిల్లో; లెఫ్టినెంట్ జనరల్ అరిస్మెండీ ట్రుజిల్లో, యిరువురు కూడా కొద్ది గంటల్లో దేశం వదిలి పోతారని ఆ రేడియోలోనే ప్రకటించబడింది.

ఇంకా అధ్యక్షుడు రాజ్యమంతటా ప్రస్తుతం "అత్యవసరపరిస్థితులున్నా" ప్రకటించారని, ఒక్కప్రాణాలతో వుండే హక్కు తప్ప ఎవ్వరికీ మరే యితర హక్కులు లేవనీ తెలియజేస్తోంది.

ప్రజలంతా ప్రశాంతంగా యిళ్ళల్లోనే వుండాలని రేడియో హెచ్చరించింది.

అమెరికన్ యుద్ధనౌకల ఆగమనం

సియుడాడ్ ట్రుజిల్లో (డొమినికన్ రిపబ్లిక్) నవంబరు 19: జనరల్ రఫెయిల్ ట్రుజిల్లోజ్యూనియర్ రాజీనామా యిచ్చిన 24 గంటలు [illegible] నేడు [illegible] యుద్ధ నౌకలు ఇక్కడికి వచ్చాయి. నగరమంతా ప్రశాంతంగా వుంది కాని, ఉద్రిక్తత అగుపిస్తోంది. చాలామంది ప్రజలు హార్బరుకు వెళ్ళి అమెరికను యుద్ధ నౌకలను చూశారు.

"ప్రపంచ పరిస్థితి బాగుపడిందని చెప్పలేను"

తమ విదేశాటనపర్యటనపై విలేఖరుల ప్రశ్నలకు ప్రధాని జవాబు

న్యూఢిల్లీ, నవంబరు 20:— నేటి ఉదయం ప్రధాని నెహ్రూ విమానంలో ఇక్కడికి చేరగానే పాలం విమానాశ్రయంలో విలేఖరులు వారిని అనేక ప్రశ్నలు వేశారు.

అమెరికా అధ్యక్షుడు శ్రీ కెనెడీతో ప్రపంచ సమస్యలపై తాను చర్చించానని, తాము పరస్పరం అభిప్రాయాలను వ్యక్తపరచు కొన్నామని అన్నారు. సంభాషణలు ప్రయోజనకరమని వాకుచ్చారు. వాటివల్ల దేశ విదేశ విధానాలలో ఎట్టిమార్పు వుండదని, సమితిలోని భారతి ప్రతినిధివర్గానికి వైఖరి మార్చాలని ఆదేశిమేమో యివ్వలేదని తెలియజేశారు.

[illegible] శ్రీ నెహ్రూ [illegible] మిస్టర్ నిరాయుధీకరణను చిక్కులు తెచ్చే పెద్ద సమస్యగా పరిగణించ నవసరంలేదని, అయితే కృశ్చేవ్, కెనెడీల ఆలోచనలలోని వ్యత్యాసం నుటుకు చిక్కాకు కలిగిస్తున్నదని చెప్పారు. ఒకరిపట్ల మరొకరికి విశ్వాసం లేకపోవడం చాలా చిక్కులు కలిగిస్తున్నదంటూ దానిని అధిగమించేందుకు కృషి జరగాలన్నారు.

నేటి ఉదయం 8.50 గంటలకు ప్రధానమంత్రి బొంబాయినుండి ఇక్కడికి వచ్చారు. విమానాశ్రయంలో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, ఆర్థికమంత్రి మొరార్జీ దేశాయ్, కేరీయాంగమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డి, ప్రణాళికా సంఘ సభ్యులు, ఉన్నతాధికారులూ, దౌత్య ప్రతినిధులు, పార్లమెంటు సభ్యులు, తదితర అనధికారులూ ప్రధానికి స్వాగతం చెప్పారు.

ప్రధానమంత్రి కొద్దిగా అలసినట్లు కనిపించారు. గొంతు బొంగురుపోయింది. ఒకరోజునుండీ తాము అస్వస్థంగా ఉన్నామనీ, లేకుంటే ప్రయాణం చాల ఉల్లాసంగా ఉండేదనీ ప్రధాని అన్నారు.

అధ్యక్షుడు కెనెడీతో ఎలా కడిపారని అడుగగా 'నేను అందరితోనూ బాగానే గడుపుతాను. శ్రీ కెనెడీతో ఎలా గడిపారన్న ప్రశ్న అవసరం. చాల బాగా గడిపాను' అని ప్రధాని సమాధానమిచ్చారు.

శ్రీ నాసర్ శ్రీ టిటోలతో జరిపిన సమావేశం విషయం ప్రశ్నించగా తాను మార్గమధ్యంలో అగానని, అధ్యక్షుడు టిటో రాక అంతవరకూ తెలుసు తెలియనే తెలియదనీ ఆయన నక్కడి మాసి చాల ఆనందించానని ఆయన అన్నారు.

[illegible] సమావేశం విషయం ప్రస్తావించబడ లేదని ప్రధాని అన్నారు.

బెర్లిన్ విషయమై ప్రస్తావించి ప్రధాని తాను బెర్లిన్ సమస్య త్వరలో పరిష్కృతంఅవుతుందనలేదనీ, తానన్నదేమంటే బెర్లిన్ పరిస్థితి గతంకన్నా మెరుగుగా ఉన్నదనిమాత్రమేనని అన్నారు.

అయితే వెనుకటి ప్రాథమిక వైరుధ్యాలు అలాగే ఉన్నాయనీ, అందులో చెప్పుకోవలసిందేమీలేదనీ, అది మరింత పొడవకుండా ఉంటే చాలనీ చెపుతూ ప్రధానమంత్రి బెర్లిన్ సమస్యకుప్రత్యేక ప్రతిపాదనలు అవసరమనీ, ఇదివరకే ప్రతిపాదనలు ఉన్నాయనీ అన్నారు.

ప్రపంచ పరిస్థితి ఏమైనా బాగుపడిందని భావిస్తున్నారా అని అడుగగా బాగుపడిందో లేదో చెప్పలేనన్నారు.

బిటన్‌కు బలసవర్చేవారిని నిరోధించే బిల్లును గురించి అభిప్రాయం అడుగగా 'నేను భారతీయులు ఇంగ్లండు వెళ్లడాన్ని హర్షించను కాని కామన్వెల్త్‌లో మమ్మల్ని వేరుపెట్టి చూడటాన్ని అంగీకరించలేను. అది చేరే సంగతి" అని ప్రధాని అన్నారు.

మెక్సికో పర్యటన విషయం ప్రస్తావించి ప్రధాని తానక్కడికి వెళ్ళటం తొలిసారి అనీ, చాలఆనందదాయకంగా ఉందనీ, అయితే వగరనిడిచి పరిష్కారాలను చూపలేక పోవటంవల్ల భాగపడ్డానని అన్నారు.

శ్రీ కెనెడీ భారత పర్యటననూచనలు ఇప్పటికీ ఉన్నాయా అని అడుగగా "అది సంభవమే కాని ఎప్పుడు రాగలిగేది చెప్పలేను. బహుశః శ్రీమతి కెనెడీ జనవరిలో రావచ్చు' అని ప్రధాని అన్నారు.

విలేఖరులు ప్రధాని ఆరోగ్యాన్ని గురించి గొంతునొప్పినిగురించి అడుగగా తాము మాత్రలు పుచ్చుకుంటున్నామని అంటూ ప్రధాని ఒక మాత్రను విలేఖరికి చూపించారు.

అమెరికా పర్యటనపై తన అభిప్రాయాలను వ్యక్తీకరించమని అడుగగా తానక్కడికి ఖచ్చితమైన సమస్యలను చర్చించటానికి గానీ, సహాయ మర్చించటానికి గానీ పోలేదనీ ఒండొరుల భావాలు దృక్పథాలూ తెలుసుకోవేందుకు తమ పర్యటన ఎంతో తోడ్పడిందనీ, మరోవిధంగా వారి ప్రజలను, పత్రికలను కలుసుకొని మన విధానాలకు వారికి వివరించటానికి దీనివల్ల అవకాశం లభించిందనీ, ప్రపంచ సమస్యలకు సంబంధించి సంతృప్తికరమయిన ఈ పర్యటన ఉపయోగకరంగా ఉందనీ శ్రీ నెహ్రూ అన్నారు.

గోవా విషయంలో భారత తీసుకునే చర్యలపట్ల అమెరికా దృక్పథమేమని అడుగగా నేనలాంటి ప్రశ్నలు అడుగరూ కూర్చోలేదని శ్రీ నెహ్రూ అన్నారు.

గుంటూరు-రేపల్లె రైలుమార్గం ప్రభుత్వానికి అమ్మకూడదు

—జిల్లా పరిషత్తు తీర్మానం

గుంటూరు, నవంబరు 20: గుంటూరు-రేపల్లె రైలుమార్గాన్ని ప్రభుత్వానికి అమ్మాలనే యోచనను విరమిస్తూ గుంటూరుజిల్లా పరిషత్తువారు తీర్మానించారు.

చెయిర్మన్ శ్రీ మేడూరు నాగేశ్వరరావు అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో శ్రీ వి. గంగాధరరావు ఈ విషయంపై ప్రసంగిస్తూ ఈ రైలుమార్గం అమ్మకంవల్ల సాలీనా 20 లక్షల రూపాయల నికరాదాయాన్ని కోల్పోవలసి వస్తుందికనక ఇలా చేయడం సమంజసం కాదన్నారు. తర్వాతి సభ్యులందరూ ఈ మార్గం అమ్మడం తగదనే నిర్ణయానికివచ్చి చివరకు ఈ తీర్మానం చేశారు.

చాలాకాలం నుంచి ఈ రైలుమార్గం జిల్లా బోర్డు స్వాధీనంలో వుంది. జిల్లాపరిషత్తు ఏర్పడిన నాటినుంచి ఇది దాని స్వాధీనంలోకి వచ్చింది.

(స్వ. వి.)

ఆల్జీరియా ఖైదీల నిరశనదీక్ష సమాప్తి

పారిస్, నవంబరు 20: ఆల్జీరియా విప్లవవాయకులు, మరి 4000 మంది ముస్లిం ఖైదీలుకూడా నేటినుంచి తమ 19 రోజుల నిరాహారదీక్షను విరమించుకొంటున్నారు.

ఈ ప్ర

నూనె ధరల వ్యవహారం

దాల్మే కమిటీ సిఫార్సులు

న్యూఢిల్లీ, నవంబరు 18 : కుడిచేయని చమురు, పెట్రోలియం పరుకుల, దిగుమతుల డిస్కౌంట్లకు సంబంధించి పంతొమ్మిదవ దాల్మేసంఘ సిఫార్సుల గురించి గత కొద్దివారాలుగా వాగ్వివాదాలు జరుగుతున్నాయి. అసలు సిఫార్సులు నిన్నటివరకు బయటికి తెలియనే లేదు. ప్రధానమైనవి క్రింద పొందుపరుస్తున్నాం.

కోస్తాప్రాంతంలో వున్న మూడు శుద్ధికర్మాగారాలు విదేశీ సప్లయిదారులనుంచి శుద్ధిచేయని చమురును తెప్పించుకుంటాయి. వారయినా స్వయంగా ఉత్పత్తి చేసేవారూగాదు, సప్లయి చేసేవారూగాదు. అసలు సప్లయిదారులపేర్లు కంపెనీలు చెప్పలేదు. వారితో నేరుగా కంపెనీలు ఎందుకు సంబంధాలు పెట్టుకోవో మాకు తెలియడంలేదు. ఇరాన్‌లో ఈ సప్లయిదారుల కూటమివున్నది. వారితో సరాసరి ఏర్పాట్లుచేసుకుంటే కిక్కి వీరికి వుండితీరాలి."

"నిజానికు జూన్ 1 నుంచి క్రూడ్ ఆయిల్ ధరల్లో బర్మాషెల్‌కు 8 శాతం తగ్గింపు లభించింది. జూలై నుంచి స్టాండర్డు వాక్యూంకూడా అదేమోతాదుగా లభించింది. ఆగస్టునుంచి కాల్టెక్స్ సంస్థకూడా ఈ సౌకర్యాన్ని పొందగలిగింది. ఇండోనీషియానుంచి సరఫరా అయ్యే మినాస్ క్రూడ్ ఆయిల్ ధరల్లో తగ్గింపు కాల్టెక్స్‌కు లభ్యం కాలేదు. అందుకు కాల్టెక్సు తనసప్లయిదారులను వత్తిడిచేయాలి. లేదా దాన్ని కూడేని పర్షియన్ సింధుశాఖనుంచి తెప్పించుకోవాలి. అయితే ఇందుకు ముందుగా ప్రభుత్వానికి వద్దకెళ్లి అనుమతి పొందాలి."

"నూతన పరిస్థితులు ఏర్పడినట్లు కంపెనీలు గుర్తించాలి. క్రూడ్ ఆయిల్ తెప్పించుకోవటంలో కేవలం తమ ఇష్టానిష్టాలే తగవు. ఇతర మార్గాలద్వారా కూడా తెప్పించుకుని, తగ్గింపు ధరల సౌకర్యాన్ని పొందాలి. ఎందుకంటే శుద్ధికర్మాగార వ్యవస్థ దాదాపు దీర్ఘకాలికమైనది. డిస్కౌంట్ల కొనసాగింపుకోసం, మార్కెట్ ధోరణుల కనుగుణంగా సప్లయి మొత్తాన్నికూడా పెంచమని ఈ కంపెనీలు తమ సప్లయిదారులను కోరాలి.

"క్రూడ్ ఆయిల్ పై ఇస్తున్నతగ్గింపు, తిరుగుబడిన పరుకుల ధరలో కన్పించాలి. ఇటీవల ఈ పరుకులలో ధర తగ్గుదల ఏమీ కనుపించలేదు. ఆ లభించిన సౌకర్యం తాలూకు లాభమంతా కంపెనీలే వాడుకున్నాయి."

"ఇదివరకు ద్రవ్యం కొటాయింపుకంటే క్రూడ్ ఆయిల్ పై తగ్గింపులను దృష్టిలో వుంచుకోవాలి. మోటరేతర పరుకులను సప్లయిచేసేవారు తమ నేరలకు ఎవిధమయిన రుసుము తీసుకోవడం లేదని ఈ కంపెనీలు ప్రకటించడం కష్టమ్మదగినదిగా లేదు. ఎందుకంటే, పెట్టుబడులను కూడా ఈ సప్లయిదారులే సమకూర్చి పెడుతున్న సంఘటన లున్నాయి. క్రూడ్ ఆయిల్ ధరల్లో తగ్గింపు కన్పిస్తోంది గనుక తయారుచేసిన పరుకుల ధరకూడా తగాలి."

"రెండు కంపెనీలు తాము తగ్గింపు ధరలకు పరుకులు తెప్పించుతున్నామని అంగీకరించాయి. అయితే వాటిపై డిస్కౌంటు రేటు రకరకాలుగావుంది. ఇది వారి బేరసారాల మీద ఆధారపడి వున్నట్లు తెలుస్తూనే వున్నది."

"మూడు పెద్ద కంపెనీలు హెడ్, యస్. డి. రేట్లను వుపయోగించాయి, సప్లయిలవిషయంలో. ఇరవై రుపాయ ఇవ్వజూపిన రేట్ల కంటె తక్కువే. మరి డిస్కౌంటు లభించనిదే ఈ తగ్గింపు ధరలెలా సాధ్యం? ఈ క్రింది డిస్కౌంటు రేట్లు దృష్టిలో వుంచుకొని ప్యారిటీ ధరలు నిర్ణయించడ మయింది. లోటు పరుకుల దిగుమతికి విదేశీ ద్రవ్యం కేటాయింపు సందర్భంలో లెక్కలు వేసేందుకు కూడా ఈ క్రింది రేట్లనే దృష్టిలో పెట్టుకోవాలి."

"కిరసిన్—10 శాతం (యస్. ఒ. టి. పై.) అలియేషన్ టర్బయిన్ ఫ్యూయల్ — 10 శాతం, హైస్పీడ్ డీజిల్ ఆయిల్—10 శాతం; మోటారు స్పిరిట్—5 శాతం; బ్లాట్ డీజిల్ ఆయిల్ — 9.3 శాతం; ఫర్నేస్ ఆయిల్ — 8 శాతం.

ప్రెస్‌క్లబ్ విందుసందర్భంలో శ్రీమతి ఇందిరాగాంధీ, శ్రీమతి దీన్‌రస్క్ (ఎడమప్రక్క), క్లబ్ అధ్యక్షురాలు శ్రీమతి బోసీ ఏంగెలో (కుడిప్రక్క)లతో ముచ్చటిస్తున్న దృశ్యం.

వచ్చే ఎన్నికలకు సంబంధించిన రిటర్నింగ్ ఆఫీసర్ల సమావేశం మొన్న 14 వ తేదీన హైదరాబాద్ సచివాలయంలో జరిగింది.

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం

బీ. కాం (మూడేళ్ళు) రెండవ భాగం పరీక్షా ఫలితాలు

తిరుపతి, నవంబరు 20 : ఈ ఏడాది సెప్టెంబరులో జరిగిన పరీక్షా ఫలితాలివి :

డిస్టింక్షన్, ప్రథమతరగతి, రెండవ తరగతులలో ఎవ్వరూ లేరు.

మూడవ తరగతి : 1188 మాత్రమే.

రెండవ భాగం — గ్రూపు — ఎ 1142 1146.

రెండవ భాగం—గ్రూపు—బి 1150.

ప్రభుత్వాన్ని వంచించి

రూ. 1,400 అపహరణం

నేరారోపణ బుజువుకానందున

ముద్దాయి విడుదల: హైకోర్టు తీర్పు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 19:— కోజేరు వాస్తవ్యుడు యగ్రంపెట్టి బుల్లెయ్య హైవేసు డిపార్టుమెంటును వంచించి రు. 1400 లు వాండాడనే అభియోగంపయి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ జస్టిస్ అహమ్మద్ నేడు తీర్పు చెప్పారు. కొవ్వూరు అదనపుజిల్లా మున్సిఫ్ మేజస్ట్రేటు ఈ కేసును విచారించి ముద్దాయిని విడుదల చేయాలని యిచ్చిన తీర్పు పయి ప్రభుత్వం హైకోర్టులో అప్పీలు చేసింది. ముద్దాయి నేరం చేసినట్లు ప్రాసిక్యూషన్ బుజువు చేయలేకపోయిందని హైకోర్టులో తీర్పు చెప్పారు.

ప్రాసిక్యూషన్‌వారి కథనంప్రకారం బోటువద్ద టోలు వసూలు చేసే మాక్కును పొందేందుకు వేలంపాట పాడే సందర్భంలో, సదరు ముద్దాయి బుల్లెయ్య టెండరు ప్రకటించి, డిపాజిట్ రు 1400 లు 'రెవన్యూ డిపాజిట్లు' పేరుక్రింద జమ చేయడానికిబదులు 'హైవేస్ రెమిటెన్సెస్' పేరుక్రింద జమ చేశాడు. అతని టెండరును ఆమోదించినందువలన, 'రెవెన్యూ డిపాజిట్' పేరుక్రింద జమచేసిన సొమ్మును తిరిగి ఇప్పించవలసిందిగా దరఖాస్తు పెట్టుకొని 1955, ఏప్రిల్ లో సొమ్మును తీసుకున్నాడు. అయితే అతడు జమ చేసినది 'హైవేస్ రెమిటెన్సెస్' క్రింద అవడంవల్ల, తాను అంతకుముందే సొమ్మును గ్రహించిన విషయాన్ని తెలుపకుండా కప్పిపుచ్చి, 1955 డిశెంబరులో ముద్దాయి తిరిగి దరఖాస్తు పెట్టి, రు 1400 లు తనకు ట్రెజరీనుంచి తీసుకున్నాడు. ముద్దాయి ప్రభుత్వాన్ని మోసగించి తనకు రావలసిన సొమ్ము కన్నా ఎక్కువ పొందాడని ప్రాసిక్యూషన్ అభియోగం.

కొవ్వూరు అదనపు జిల్లా మున్సిఫ్ మేజస్ట్రేటు ఈ కేసును విచారించి, సాక్ష్యాన్ని పరిశీలించి ముద్దాయిపయి ఆరోపించబడిన వంచన నేరం బుజువు కాలేదని, అందువల్ల అతణ్ణివిడుదలచేస్తున్నామని తీర్పుయిచ్చారు.

ప్రభుత్వం అప్పీలును విచారించి తీర్పు చెబుతూ డిపాజిట్ చేసిన సొమ్మును తిరిగి యిప్పించవలసిందిగా మళ్ళీ దరఖాస్తు పెట్టుకొన్నవ్యక్తి ముద్దాయేనని ప్రాసిక్యూషన్ సాక్ష్యం నిరూపించలేకపోయిందని హైకోర్టు న్యాయమూర్తి అన్నారు. ట్రెజరీలో చెక్కును యిచ్చి డబ్బును తీసుకున్న వ్యక్తిని తాము గుర్తు పట్టలేమని పోలీసు దర్యాప్తు సందర్భంలో ట్రెజరీ అధికారులు చెప్పారు. ఈ పరిస్థితులలో ముద్దాయి మీద నేరాన్ని ఆరోపించలేమని, జిల్లా మేజస్ట్రేటు యిచ్చినతీర్పు సరయినదే నని న్యాయమూర్తి వెల్లడించారు.

ప్రభుత్వంతరఫున పబ్లిక్ ప్రాసిక్యూటరీ, ముద్దాయితరఫున శ్రీయుతులు అడివి రామారావు, ఎ. ఎస్. ఆర్. పంతులు వ్యాయవాదులుగా వ్యవహరించారు.

గోవా విముక్తి

తూర్పుఆఫ్రికా గోవన్ల లీగ్ తోడ్పాటు

నైరోబీ, నవంబరు 19: తూర్పుఆఫ్రికాలోని జాతీయవాదులైన గోవనులు, భారతిదేశంలోని వలసవిధానాన్ని నిశ్శేషంగా చేయడానికీ, గోవావిముక్తికి తీసుకోబడే ఎట్టి చర్యలకైనా తమతోడ్పాటును యిచ్చి బలపరుస్తారని, శ్రీ పింటో (తూర్పుఆఫ్రికా గోవాలీగ్ అధికారి) నేడు ప్రకటించారు.

కెన్యాలో కొత్తగా నియమింపబడ్డ భారత్ హైకమిషనర్ శ్రీ ఖిలావా గౌరవార్థం యిచ్చిన విందులో మాట్లాడుతూ శ్రీ పింటో "ఆఫ్రికా జాతీయవాదుల స్వేచ్ఛాపోరాటాన్ని తాము తమ దానిగానే భావిస్తాము"మన్నారు.

"స్వయంపాలనాధికారానికై జరుగుతున్న సుదీర్ఘ పోరాటంయొక్క పరువు దక్కి, ఘనత నిలబడడానికి, గోవా విముక్తి అవసరం" అని పేర్కొన్నారాయన.

పరోక్షంలో

తీర్పునకు నిర్ణయం

లిస్బన్, నవంబరు 19 : ఈ సంవత్సరారంభంలో కరబియన్‌లో పోర్చుగీస్ నౌకలాంటా మారియాను స్వాధీనం చేసుకొన్న కెప్టెన్ హెన్రికోను, ఆయనవారి వారిని వారి పరోక్షంలోనే విచారించడానికి నిర్ణయంజరిగింది.

పోర్చుగీస్ న్యాయస్థానం విచారణ సాగిస్తుంది. లిస్బన్‌లో విచారణ జరుగుతుందో, లేక దాడి పిమ్మట లాంటా మారియా అగిన ఫున్‌బాల్‌లో విచారణ జరుగుతుందో యింకా నిర్ణయంకాలేదు.

ఈ మాసారంభంలో ఒక పోర్చుగీస్ నౌకను అటకాయించడానికి ప్రయత్నించిన నేరానికి శ్రీ గల్వావోను మొరాకో బహిష్కరించి, పెనెగాల్ రాజధాని డాకార్‌కు విమానంలో పంపివేసినట్లు కొసా బ్లాంకానుంచి వార్త వచ్చింది.

గల్వావో, ఆయన అనుచరులు విదుగురు డాకార్ చేరారు. డబ్బు, టిక్కెట్లు లేనందున పోలీసు రక్షణలో ఉంచబడినారు.

దొంగరవాణా అయ్యే రైలు పట్టాలు

మీంజూరులో అరెస్టులు

మదరాసు, నవంబరు 18 : 38 రైలు కమ్మీల తుంటలను మీంజూరు రైల్వే స్టేషనుకు దగ్గర లారీకి ఎత్తుతుండగా పోలీసులు, రైల్వేఅధికారులు నిన్న తెల్లవారుఝామున దాడి జరిపి స్వాధీనం చేసుకున్నారు. లారీ డ్రైవరును, క్లీనరును, కమ్మీలను ఎత్తుతున్నమరికొందరిని పోలీసులు అరెస్టుచేశారు.

ఫిన్నిష్ అధ్యక్షుని మాస్కో యాత్ర

హెల్సింకి, నవంబర్ 19 : ఫిన్లాండు అధ్యక్షుడు శ్రీఉర్హో కెక్కోనెన్ సోవియట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్‌ను కలుసుకోడానికై త్వరలో మాస్కో వెడుతున్నట్లు అధికార ప్రకటన వెలువడింది.

పరస్పర రక్షణపై రష్యా చేసిన ప్రతిపాదనలు గురించి శ్రీ కృశ్చేవ్‌తో శ్రీ కెక్కోనెన్ చర్చిస్తారు.

ఫిన్నిష్ మంత్రివర్గం అధ్యక్షునిపై ఆయన మాస్కోయాత్రి తిలపెట్టారు.

శ్రీ మహావిష్ణు యజ్ఞం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 19: శ్రీ మహావిష్ణు యజ్ఞ సమితి ఆధ్వర్యాన నవంబరు 23 నుండి 30 వరకు బాలాపూర్, హైదరాబాద్‌లో అష్టగ్రహకూటమి దోష నివారణకై విశ్వశాంతి శ్రీ మహావిష్ణు యజ్ఞము జరుపబడును.

ఆంధ్రప్రదేశ్‌లో నెహ్రూ 72 వ జన్మదినోత్సవం

—బాలల దినోత్సవాలు

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, నవంబరు 15 : బాలలదినోత్సవ సందర్భంగా గతరాత్రి గాంధీ పార్కులో పిల్లల గ్రంథాలయానికి కలెక్టరు శ్రీ ఎస్. నారాయణస్వామి, వ్యాయామశాలకు పోలీసు సూపరింటెండెంటు శ్రీ టి. పాన్నయ్య ప్రారంభోత్సవం చేశారు. ప్రారంభోత్సవ సభకు జిల్లాజడ్జి శ్రీ ఎ. డి. వి. రెడ్డి అధ్యక్షత వహించారు. మునిసిపల్ స్పెషల్ ఆఫీసరు శ్రీ బి. సూర్యనారాయణరావు ఆంధ్రప్రభుత్వ ఆస్థానకవి శ్రీ కాళీ కృష్ణాచార్యులకు స్వాగతం చెప్పారు. కరుణశ్రీ, శ్రీ అమరేంద్రగార్లు ఉపన్యసించారు.

శ్రీ కె. రామకృష్ణమూర్తి అధ్యక్షతన లయన్స్‌క్లబ్ కూడా బాలల దినోత్సవం జరిపింది. దళితులైన పేదప్రజలకు సేవ చేయవలసిందిగా కలెక్టరు శ్రీ నారాయణస్వామి క్లబ్ సభ్యులకు విజ్ఞప్తి చేశారు. శ్రీమతి నారాయణస్వామి భారతిసేవక్ సమాజ్ మహిళావిభాగంచే పడుపబడుచున్న 'బధిరాంధుల' పాఠశాల బాలబాలికలకు చాపలు, గుప్పట్లు పంచారు శ్రీమతి కె. చంద్రమౌళి బహుమతి పంచుకున్నారు. శ్రీ కె. ముత్తుస్వామి వందనసమర్పణ చేశారు. రోటరీ క్లబ్‌వారు కుష్ఠరోగుల, ప్రభుత్వ ఆస్పత్రిలోను, కాన్వెంటు ఆస్పత్రిలోను పిల్లలకు మిఠాయిలు పంచారు.

పొద్దుటూరు

పండిత జవహర్ లాల్ నెహ్రూగారి జన్మదిన సందర్భంగా బాలలదినోత్సవం, వన్యసృంగ సంరక్షణ వారోత్సవం జరిగినవి. ఉదయం పురపాలక సంఘం ఉపాధ్యక్షులు శ్రీ మార్కాపురం పెద సుబ్బన్న చే పతాకవందనము జరుపబడినది. శ్రీ జాటూరు వేమయ్య ఉపన్యాసానంతరం శ్రీ పి. వీరారెడ్డిగారి చేతి మిఠాయి పంపక కార్యక్రమం జరుపబడినది. సాయంత్రం జరిగిన సభలో శ్రీ కె.ఎస్. సుబ్బారావు ప్రసంగించారు. శ్రీ రాజన్న సంగీతం వినిపించారు. వ్యాసరచనాది పోటీలలో గెలుపొందినవారికి మునిసిపల్ చేర్మన్ శ్రీ పోమిశెట్టి సుబ్బారాయుడు బహుమతులు పంచారు. జాతీయ గీతాలాపనతో సభ ముగిసింది.

జూనియర్ చేంబర్ స్కూలులో కౌన్సిలర్ శ్రీ పల్లా సుబ్బరాయుడు గారిచే పతాక వందనము జరుపబడినది. సాయంత్రం మునిసిపల్ ఇంజనీరు పి. ఎస్. కృష్ణ అధ్యక్షతన జరిగినసభలో వ్యాపారి ఐ. సుబ్బారెడ్డి, ఎ. శివరామ [illegible] సంఘము. అటుల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంచారు.

ప్రభుత్వ బాలికోన్నతి పాఠశాలలో జిల్లాజడ్జి శ్రీ పి. పక్కిరిరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో శ్రీ ఎస్. జగన్నాథరావు ఉపన్యసించారు. ప్రభుత్వ బేసిక్ ట్రయినింగ్ స్కూలు ప్రధానోపాధ్యాయిని శ్రీమతి ఎం. ఎల్. పద్మావతి దేవి పోటీలలో గెలుపొందిన బాలికలకు బహుమతులు పంచారు. వినోద కార్యక్రమానంతరం సహాయ ప్రధానోపాధ్యాయిని వందనసమర్పణ చేశారు. సదస్యులకు మిఠాయి పంచారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీమతి ఎన్. లక్ష్మీకాంతమ్మను ఉపన్యాసకులు అభినందించారు. జాతీయ గీతంతో సభ ముగిసింది.

రాజమండ్రి

ఆర్యాపురంలో సేవా సమాజం (రాజమండ్రి శాఖ) ఏర్పాటు చేసిన 'బాల విహార్' క్రీడారంగాలకు సానిక సబ్ కలెక్టర్ శ్రీ కె. ఎం. అహమ్మద్ ప్రారంభోత్సవం చేశారు. సేవా సమాజ్ ఉపాధ్యక్షులు శ్రీ దాసెర్ల వెంకటరావు యీ సందర్భంగా జరిగిన సభకు అధ్యక్షత వహించారు. శ్రీ అహమ్మద్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. జాతీయ బాలీసుందరి వాద్యబృందం జాతీయగీతాన్నాలపించారు.

సేవా సమాజ కార్యదర్శిని శ్రీమతి ఉండవల్లి లక్ష్మీసుబ్బారావు స్వాగతం చెప్పారు. వర్య శ్రీ దామ్మా వెంకటరావు, డా॥ ఎ. బి. నాగేశ్వర రావు, నిడుమర్రి వెంకట నరసింహం గారు, శ్రీమతి లక్ష్మీ సుబ్బారావు కృషిని ప్రశంసించారు. బాలబాలికలకు మిఠాయి, పేదలకు పాలు పంచారు.

పట్టణ — యువజన — మండల కాంగ్రెసు సంఘాల ఆధ్వర్యాన శ్రీ తిరుపతిరాయ కాంగ్రెసు భవనంలో శ్రీ గుద్రరాజు రామలింగరాజు (ఎం. ఎల్. సి.) పతాకారోహణోత్సవం జరిపారు. శ్రీ పలుమూరి పోతరాజు అధ్యక్షత వహించారు. ప్రియతమ ప్రధాని శ్రీ నెహ్రూ చిరాయురారోగ్యంతో మన జాతి పురోగమనానికి, ప్రపంచ శాంతి సుస్థిరతికూ కృషి చేయాలని ఆకాంక్షిస్తూ పలువురు ప్రసంగించారు. బాలబాలికలకు మిఠాయిలు పంచారు. స్థానిక రెడ్ క్రాస్ శాఖవారు బాలబాలికలకు మిఠాయిలు పంచారు. (స్వ. వి.)

ఒంగోలు

స్థానిక శిశు సంక్షేమ కేంద్రంలో శ్రీ నెహ్రూ జన్మదినోత్సవం, బాలల దినోత్సవం జరిపారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి అధికారి డా॥ సుభాష్, సంక్షేమ కేంద్రం అధికారులు బాలలకు మిఠాయిలు పంచారు. బేసిక్ ట్రయినింగుస్కూలులో చి॥ జి. వి. నరసింహారావు (8) పతాకాన్ని ఎగురవేశారు. శ్రీ వి. కృష్ణానందం ఉపన్యసించారు. హెడ్‌మాస్టరు శ్రీ ఎస్. డి. హుస్సేన్ వందన సమర్పణచేశారు.

(స్వ. వి.)

అనకాపల్లి

శ్రీ నెహ్రూ జన్మదినోత్సవ సందర్భంగా స్థానిక కాంగ్రెసు వారు లు గాంధీపార్కులో సమావేశమైనారు. శ్రీ బుద్ధ అప్పారావు జండా ప్రతిష్ఠాపన చేశారు. శ్రీయుతులు మిస్సుల సూర్యనారాయణ, ఉప్పల శ్రీరాము మూర్తి, కర్రి పరదేశి నాయుడుగార్లు జండా ప్రతిష్ఠాపనోత్సవంలో పాల్గొన్నారు.

పురపాలక సంఘ సమావేశాలు

అధికారభవనంలోనే

జరపాలని బందరులో దావా

బందరు, నవంబరు 6 : ప్రస్తుతం పురపాలక సంఘ సమావేశాలు కార్యాలయ భవనంలో కాక ఇతర భవనంలో జరపటం చట్టవ్యతిరేకమని. పురపాలక సంఘసభ్యులు శ్రీ తుర్లపాటి వెంకటేశ్వరరావు కోరుతూ తెచ్చిన దావా విషయంలో, సంఘ వకీలు తోపాటు ప్రభుత్వ ప్లీడరును కూడా నియమించి వాదింప చేసేందుకు పురపాలక సంఘం తీర్మానించింది. ఈ సమావేశానికి సంఘాధ్యక్షులు శ్రీ సన్నాల వేణుగోపాలరావు అధ్యక్షత వహించారు.

ఈ మధ్య పురపాలక సంఘ కార్యాలయం అద్దె భవనంలోకి మార్చి ఒక్క సమావేశం మాత్రమే అప్పటజరిపి, తిరిగి పాతభవనంలో సమావేశాలు జరుపుతున్నారు.

పురపాలక సంఘం క్రింద పనిచేసే తిక్కన తిరగటి సిబ్బందికి గృహనిర్మాణానిమిత్తం హిందూ కళాశాల వెనుక వున్న స్థలాలను నిర్ణయించారు. ఇందుకు ప్రభుత్వం 67 వేలు అప్పుగా ఇచ్చారు.

ప్రస్తుత వార్డులు విభజనకు గాను 9 నుంది సభ్యులతో ఉపసంఘం నియమించారు. పట్టణంలో ముఖ్య కేంద్రాలలో 4 మరుగు దొడ్లు నిర్మాణానికి రు 8 వేలు, మంచినీటి పరఫరా విస్తరణకు గాను 60 వేలు, గోడ్ల నిర్మాణం, మరమ్మతులకు రు 25 వేలు అందజాలు మంజూరు చేసారు.

ఎక్కడ లైఫ్‌బాయ్ వున్నదో,

అక్కడ ఆరోగ్యము వున్నది!

లైఫ్‌బాయ్ నీటితో స్నానంచేసి, ఆనంద పరవశులై పోండి! అది మీకు ఆరోగ్యవంతమైన హాయి గొలుపుగుంది! ప్రపంచంలో మరికి అంటకుండా మనము తప్పించుకోలేము ... లైఫ్‌బాయ్‌యొక్క నిమ్మదియిన పరిమళ సుగంధ మరికిలోనున్న క్రిములను తరిగిపోనీస్తుంది. కుటుంబములో అందరూ లైఫ్‌బాయ్ వాడుటవల్ల ఆరోగ్యవంతంగా వుంటారు!

L-23-X12 TL

కూండుపాన్ లీవర్ తయారీ



మెయిలుకు అందేలాగు

మీ ఉత్తరాలు పెందరాళే పోస్టు చేయండి

సరిగ్గా తపాలు కట్టేవేళకు అసంఖ్యాకంగా ఉత్తరాలు, పార్సెళ్ళు వచ్చిపడితే పోస్టాఫీసువారికి చాలా యిబ్బందిగా వుంటుంది. అందువలన కొన్ని ఆ రోజు తపాలా వెళ్ళలేకపోవచ్చునేమో కూడా.

పెందరాళే పోస్టు చేస్తే మీ ఉత్తరాలు ఆ రోజే బయలుదేరడానికీ, అతిక్రమం లేకుండా గమ్యస్థానం చేరడానికీ వీలు కలుగుతుంది.

వ్రాసినవి ఉత్తరాలు ఎప్పటికప్పుడే పోస్టుచేసి, చివరి క్షణంలో తొందరపడకుండా సహాయం చేయండి.

మీ సౌకర్యం కోసం మాతో సహకరించండి

తంతి, తపాలా శాఖ

DA 60/606

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor: S Sambhu Prasad. Phone: Madras: 22244 & 21747 Hyderabad: 5703.